



మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 295 | బుధవారం 22 -10 -2025 | పేజీలు : 12 | వెల-3




# శాంతిభద్రతలపై రాజీలేదు

-మిగతా 2లో

రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగండి

పోలీసులకు ముఖ్యమంత్రి పిలుపు.. అసాంఘిక శక్తులను ఏరి పారేయండి

'సోషల్' సైకోలపై ఉక్కుపాదం!.. రాజకీయ ముసుగులో చిచ్చురేపేవారిని వదలొద్దు

వారు క్రిమినల్స్ కన్నా ప్రమాదకరం.. వ్యక్తిగత గొడవలకు కులం రంగు

ఆర్థిక నేరాలకు మతం రంగు.. ఫేక్ ప్రచారాలతో అలజడులకు కుట్ర

అటువంటి వారిని జైల్లో పడేయాలి.. మీకు పూర్తి అధికారాలు ఇస్తున్నా

పోలీసుల త్యాగాలతోనే ప్రశాంతత.. ప్రజల భద్రత మీది.. మీ సంక్షేమం ప్రభుత్వానిది

పోలీసు అమరవీరుల సంస్మరణలో సీఎం చంద్రబాబు

'శాంతిభద్రతలపై రాజీ పడొద్దు.. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగండి.. అసాంఘిక శక్తులను ఏరి పారేయండి.. మీకు పూర్తి అధికారాలు ఇస్తున్నా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పండగలు, పబ్బాల్లో కుటుంబాలను వదిలి సమాజ శ్రేయస్సు కోసం రాత్రింబవళ్లు పనిచేస్తూ ప్రాణాలు సైతం అర్పిస్తున్న పోలీసుల త్యాగాలు, బలిదానాల వల్లే సమాజం ప్రశాంతంగా ఉంటోందన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (ప్రతి ఏటా అక్టోబరు 21న) సందర్భంగా పోలీసు శాఖ మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీసు దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. హోం మంత్రి అనిత, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తాతో కలిసి పోలీసు అమరులకు నివాళులర్పించారు. అనంతరం ప్రసంగించారు. కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలపై నమ్మకంతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సైబర్ నేరాల కట్టడిలో టెక్నాలజీ అందిపుచ్చుకుని పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని చెప్పారు. పోలీసుల పనితీరు, త్యాగాల వల్ల ఫ్యాక్షనిజం, నక్సలిజంపై విజయం సాధించామని.. ఇప్పుడు శేషాచలంలో ఎర్రచందనం, విశాఖ మన్యంలో గంజాయి స్మగ్లింగ్‌ను నిరోధించడంలోనూ వారి తీరు ప్రశంసనీయమని తెలిపారు. 'వ్యక్తిత్వ హననం నుంచి సమాజంలో చిచ్చు పెట్టేవరకూ సోషల్ మీడియాను ఉపయోగించి.. రాజకీయ ముసుగులో విధ్వంసం సృష్టించే కుట్రలకు పాల్పడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలి. వ్యక్తిగత గొడవలకు కులం రంగు పులుముతారు.. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన నేరాలకు మతం రంగు పూస్తారు.. ఫేక్ ప్రచారాలతో అలజడులకు కుట్ర చేస్తున్నారు.. అటువంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకుండా జైల్లో పడేయాలి' అని చెప్పారు. గత ప్రభుత్వం పోలీసుల్ని పూర్తిగా విస్మరించిందన్నారు. ఇప్పుడు తాము సరెండర్ లీవ్‌లు ఇస్తున్నామని.. ప్రమాద బీమా కల్పిస్తున్నామని.. పోలీసుల పిల్లలకు స్కాలర్‌షిప్పులు ఇస్తున్నామని తెలిపారు. వైద్య సేవలకు రూ.33 కోట్లు విడుదల చేశామని.. మరణించిన 171 మంది పోలీసులకు బీమా కింద రూ.23 కోట్లు అందించామని చెప్పారు. ఇటీవలే 6,100 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశామని గుర్తుచేశారు. పదోన్నతులు ఇస్తున్నామని..



## భీమవరం డీఎస్పీపై పవన్ సీరియస్

పేకాట, జూదాలకు జయసూర్య ప్రోత్సాహం

పశ్చిమ ఎస్పీతో ఫోన్లో మాట్లాడిన డిప్యూటీ సీఎం

తర్వాత డీజీపీతోనూ.. నివేదిక ఇవ్వాలని సూచన

తనకు అందిన ఫిర్యాదులు హోం మంత్రికి

విచారణకు ప్రభుత్వ ఆదేశాలు?

నివేదిక రాగానే జయసూర్యపై చర్యలు!

2లో

## జపాన్ కొత్త ప్రధానికి మోదీ శుభాకాంక్షలు

జపాన్ నూతన ప్రధానిగా సనే

తకాయిచి ఎన్నిక

తకాయిచికి శుభాకాంక్షలు తెలిపిన

ప్రధాని నరేంద్ర మోదీ

భారత్-జపాన్ బంధాన్ని మరింత

బలోపేతం చేద్దామని పిలుపు

2లో



## ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం



ప్రపంచవ్యాప్త నెట్ వర్కింగ్‌కు సహకరించండి

ఆధునిక పరిజ్ఞానాన్ని అందించండి.. ఆస్ట్రేలియా

'సీఫుడ్' ప్రతినిధులకు లోకేశ్ వినతి

వివిధ కంపెనీలతో వరుస భేటీలు.. విశాఖ

పెట్టుబడిదారుల సదస్సుకు ఆహ్వానం

సత్వర అనుమతులు, ప్రోత్సాహకాలు..

హెచ్‌ఎస్‌బీసీ సీఈవో బృందంతో భేటీలో లోకేశ్

న్యూసౌత్‌వేల్స్, వెస్టన్ సిడ్నీ వర్సిటీల సందర్శన..

స్మార్ట్ ఫార్మింగ్, నైపుణ్యాభివృద్ధికి

సహకరించాలని వినతి.. పారమట్టా మేయర్,

న్యూసౌత్‌వేల్స్ ప్రీమియర్‌తో భేటీ

2లో

# వివాదాస్పదులపై వేటు

2లో

విశాఖ డీఆర్వో, ఆర్డీవోపై చర్యలు

జీఏడీకి అటాచ్ చేస్తూ దీపావళి రోజు ఉత్తర్వులు

ఆర్డీవో శ్రీలేఖ కొంపముంచిన ఒంటెద్దు పోకడలు

సర్వీస్ ఫైల్ తొక్కిపెట్టారని డీఆర్వోపై వ్యతిరేకత

కలెక్టర్, జేసీ కాల్స్, మెసేజీలకు స్పందించని వైనం

ప్రతి సోమవారం జరిగే ప్రజా స్పందనకూ గైర్హాజరు

పత్రికల్లో కథనాలతో తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం



## నేడు దుబాయ్‌కి చంద్రబాబు



మూడు రోజుల యూఏఈ

పర్యటనకు సీఎం బృందం

విశాఖ సదస్సుకు

పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం

దుబాయ్, అబుధాబిల్లో 25

సమావేశాలు.

దుబాయ్‌లో రోడ్‌షోలో

పాల్గొననున్న చంద్రబాబు

చివరిరోజు తెలుగు ప్రవాసీలతో

సమావేశం

2లో

## భూమనకు తిరుపతి పోలీసుల నోటీసులు

తిరుపతి గోశాలలో గోవుల మృతి

ఆరోపణలపై విచారణ

వెంటనే హాజరు కావాలని వర్సిటీ

పోలీసుల ఆదేశం

అధికారుల నిర్లక్ష్యం వల్లే మరణాలని

గతంలో భూమన విమర్శ

2లో



## ఏ సమస్య ఉన్నా నేరుగా నాకే చెప్పాలి

కొండా దంపతులకు సీఎం రేవంత్ సూచన

దీపావళి రోజున ముఖ్యమంత్రితో వారి భేటీ

సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం

భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్

తమ కూతురు సుస్మిత వ్యాఖ్యల పట్ల విచారం వ్యక్తం

చేసిన కొండా దంపతులు

సున్నితమైన అంశాలపై మాట్లాడేటప్పుడు

సంయమనం పాటించాలి: మహేశ్‌గౌడ్

2లో



## శ్రీవారి దర్శనాల పేరిట వసూళ్ల దందా

దళారీ ఖాతాలో

ఏడాదిలో రూ.కోటి

లావాదేవీలు.. అరెస్టు

2లో



# ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం

ఏపీ 'ఆక్వా' పరిశ్రమతో ఆస్ట్రేలియా బంధం బలపడాలని మంత్రి నారా లోకేశ్ ఆకాంక్షించారు. ఏపీలో సముద్ర ఆహార పరిశ్రమల నెట్ వర్కింగ్‌కు సహకరించాలని సీ ఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా (ఎస్ఐఏ) ప్రతినిధులను కోరారు. 'బ్రాండ్ ఏపీ'కి ప్రాచుర్యం కల్పించేందుకు ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న లోకేశ్... సోమవారం, మంగళవారం బిజిబిజీగా గడిపారు. విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరు కావాలని ఆయా సంస్థల ప్రతినిధులను ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను వివరిస్తూ... సంబంధిత రంగాల్లో ఏపీతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవాలని కోరారు. మంగళవారం పారమట్టాలో ఎస్ఐఏ సీఈవో వెరోనికా పాపకోస్టా, ఎంగేజ్‌మెంట్ మేనేజర్ జాస్మిన్ కెల్లేల, ఇతర ప్రతినిధులతో అయ్యారు. రాష్ట్రంలో ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపుదలకు తమతో కలిసి పని చేయాలని విజ్ఞప్తి చేశారు. "సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో భారత్‌లో ఏపీ అగ్రగామిగా ఉంది. ఆస్ట్రేలియాతో సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కొనుగోలుదారులతో ఏపీ ఆక్వాను అనుసంధానించేందుకు ట్రేడ్ మిషన్లు, నెట్ వర్కింగ్ కార్యక్రమాలను చేపట్టండి. ఆక్వా ఉత్పత్తుల నాణ్యత, నిల్వ కాలం పెంచేందుకు ప్రాసెసింగ్, కోల్డ్‌చైన్ మేనేజ్‌మెంట్, ప్యాకేజింగ్ రంగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలను పరిచయం చేయండి. ఏపీ సీ ఫుడ్ వంటకాలను ప్రోత్సహించి, కలినరీ టూరిజంను ఆకర్షించేందుకు సంయుక్త కార్యక్రమాలు చేపట్టండి" అని కోరారు. చంద్రబాబు నేతృత్వంలో పారిశ్రామిక పెట్టుబడులకు సానుకూల విధానాలు అమలు చేస్తున్నామని లోకేశ్ వెల్లడించారు. పెట్టుబడిదారుల కోసం స్నేహపూర్వక విధానాన్ని అవలంబిస్తున్నామని చెప్పారు. హెచ్ఎస్‌బీసీ సీఈవో ఆంటోనీ షా నేతృత్వంలోని బృందంతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నామని, 16 నెలల్లోనే రూ. 10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని వివరించారు. రాష్ట్రంలో 1,051 కిలో మీటర్ల సువిశాల సముద్ర తీరం పోర్టు ఆధారిత రంగానికి పెద్ద ఊతమని చెప్పారు. ఈ భేటీలో అమెజాన్ పబ్లిక్ పాలసీ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఆగ్నేయాసియా డైరెక్టర్ మైఖెల్ కూలే, సిస్కో వైస్ ప్రెసిడెంట్, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ ఆస్ట్రేలియా-న్యూజిలాండ్ జెట్టి మురళి, రిచర్డ్ వాట్సన్ పాల్గొన్నారు.

**నగరాల అభివృద్ధికి సహకరించండి** రాష్ట్రంలో ప్రధాన నగరాల అభివృద్ధికి సహకారం అందించాలని గ్రేటర్ సిడ్నీలో కీలక నగరం పారమట్టా లార్డ్ మేయర్ మార్టిన్ జైటర్‌ను లోకేశ్ కోరారు. తర్వాత హారీస్ పార్కులో లిటిల్ ఇండియా పేరిట ఏర్పాటు చేసిన రివర్‌ఫుడ్ కోర్టును ఆయన పరిశీలించారు. న్యూ సౌత్ వేల్స్ ప్రీమియర్ క్రిస్ మీన్స్‌తో లోకేశ్ మంగళవారం సమావేశమయ్యారు. అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ స్టార్టప్‌లు, గ్రీన్ టెక్నాలజీల్లో సహకారాన్ని ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్-న్యూసౌత్‌వేల్స్ ఇన్నోవేషన్ అండ్ ఇండస్ట్రీ భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. రాబోయే ఇన్నోవేషన్ హబ్ అండ్ స్టార్టప్‌లతో విశాఖ, అనంతపురంలను అనుసంధానించే ఎక్స్ఛేంజీ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అభ్యర్థించారు. రెన్యువబుల్ ఎనర్జీ, మెడ్‌టెక్, అగ్రిటెక్, లాజిస్టిక్ రంగాల్లో పనిచేస్తున్న న్యూసౌత్‌వేల్స్ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలన్నారు. క్లీన్ టెక్, ఏఐ, ఇన్‌ఫ్రా రంగంలో పరిశోధనాభివృద్ధి కోసం న్యూసౌత్‌వేల్స్, ఆంధ్రప్రదేశ్ వర్సిటీల మధ్య అవగాహనతో సాంకేతికత, అనుభవాలను పంచుకోవాలని కోరారు.

**రంగా వర్సిటీతో కలసి పనిచేయండి** వెస్ట్రన్ సిడ్నీ వర్సిటీని లోకేశ్ మంగళవారం సందర్శించి ఆ వర్సిటీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, అగ్రికల్చర్ టెక్నాలజీ పరిశోధకులతో చర్చలు జరిపారు. రాష్ట్రంలో వ్యవసాయ ఆధునికీకరణకు వెస్ట్రన్ సిడ్నీ వర్సిటీ వాతావరణ సానుకూల పంటలు, ప్రెసిషన్ ఫార్మింగ్ నైపుణ్యాలను ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలసి ఆలోచనలను పంచుకోవాలని కోరారు. రైతులు, పుణులకు స్మార్ట్ ఫార్మింగ్ టెక్నిక్, అగ్రిటెక్ ఇన్నోవేషన్‌లో శిక్షణ ఇచ్చేందుకు సంయుక్త కార్యక్రమాలు నిర్వహించాలని.. స్మార్ట్ నీటిపారుదల వ్యవస్థలు, ఏఐ ఆధారిత పరిష్కారాలను అభివృద్ధి చేసే ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. **నైపుణ్యాభివృద్ధిలో సహకరించండి** స్టెమ్, ఏఐ, రెన్యువబుల్ ఎనర్జీలో నైపుణ్యాభివృద్ధికి సహకారం అందించాలని యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ (యూఎన్ఎసడబ్ల్యూ) అధ్యాపక బృందాన్ని మంత్రి లోకేశ్ కోరారు. రాష్ట్ర వర్సిటీలతో కలసి సంయుక్త డిగ్రీ ప్రోగ్రామ్‌ను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆ యూనివర్సిటీని సందర్శించిన లోకేశ్.. అధునాతన బోధనా పద్ధతులపై అక్కడి సీనియర్ అధ్యాపక బృందంతో చర్చించారు. ఐటీ, తయారీ రంగాల్లో భాగస్వామ్యం వహించాలని కోరారు. సంయుక్త పరిశోధన, అభివృద్ధి సాంకేతిక నైపుణ్యాల పరిశోధనల్లో భాగస్వామ్యం కావాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపరిచేందుకు టెలీ మెడిసిన్‌కు సహకరించాలని కోరారు. డేటా ఆధారిత పాలన, ప్రజా విధానాలపై సౌత్ వేల్స్ వర్సిటీతో కలసి చేయడానికి సిద్ధమన్నారు.

# వివాదాస్పదులపై వేటు

వివాదాస్పద వ్యవహార శైలి, పరస్పర ఆరోపణలతో రచ్చకెక్కిన ఇద్దరు అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. విశాఖపట్నం జిల్లాలో కీలకమైన ఇద్దరు రెవెన్యూ అధికారులపై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉంటూ ఇష్టానుసారం వ్యవహరిస్తే ఉపేక్షించబోమని సంకేతాలు పంపింది. ఆర్డీవో శ్రీలేఖ, డీఆర్వో భవానీ శంకర్‌లను పక్కకు తప్పిస్తూ... దీపావళి సెలవు రోజునే ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేసింది. వీరికి ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ఇద్దరినీ అమరావతిలో జీఏడీకి సరండర్ చేశారు. విశాఖ జిల్లా రెవెన్యూ అధికారిగా జేసీ మయూర్ అశోక్‌కు, విశాఖ ఆర్డీవో బాధ్యతలను హెచ్‌పీసీఎల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సనపల సుధాసాగర్‌కు తాత్కాలికంగా అప్పగించారు. వీరిద్దరూ మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు.

**ఆది నుంచీ వివాదాలే** డీఆర్వో భవానీశంకర్, ఆర్డీవో శ్రీలేఖ గతేడాది అక్టోబరులో ఇక్కడ బాధ్యతలు తీసుకున్నారు. కొన్నాళ్లు బాగానే ఉన్నా ఆ తరువాత వారి మధ్య విభేదాలు మొదలయ్యాయి. ప్రభుత్వ పెద్దల దన్ను ఉందని ఆర్డీవో ఒంటెద్దు పోకడలతో వ్యవహరించడం ప్రారంభించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం ధిక్కరించేవారు. గత సాధారణ ఎన్నికల సమయంలో ఆమె ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంలో విధులు నిర్వహించారు. అప్పట్లో నిబంధనల ప్రకారం నడుచుకోవడం లేదంటూ ఆమెను జిల్లా కలెక్టర్ సరండర్ చేశారు. మూడు నెలల పాటు ఆమెకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. గత అక్టోబరులో విశాఖ ఆర్డీవోగా వచ్చారు. తన సర్వీస్ రెగ్యులర్ చేసే ఫైల్‌ను పైకి పంపకుండా డీఆర్వో భవానీశంకర్ తొక్కిపెట్టారని అనుమానంతో ఆయన పట్ల వ్యతిరేకతను ప్రదర్శించడం ప్రారంభించారు. కలెక్టర్ ఫోన్ చేసినా స్పందించేవారు కాదు. ఆమెకు ఏదైనా పని చెప్పాలంటే ఉన్నతాధికారులు భయపడే పరిస్థితి ఏర్పడింది. కొన్నాళ్లు వేచిచూసిన కలెక్టర్ ఆమె ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లారు.

**డీఆర్వోపై ఫిర్యాదు...** పెందుర్తి మండలం ఏకలవ్య నగర్‌లో అంబేడ్కర్ విగ్రహం తొలగింపు వ్యవహారం శ్రీలేఖ నిర?యం వివాదాస్పదంగా మారింది. చాలాకాలం నుంచి అక్కడ విగ్రహం ఉండగా, స్థల యజమాని ఫిర్యాదుపై రాత్రికి రాత్రి దానిని తొలగించాలని ఆదేశించారు. స్థానిక సంఘాలు కలెక్టరేట్‌కు వెళ్లి ఆధారాలు చూపించడంతో కలెక్టర్ విచారణకు ఆదేశించారు. ఈ విషయమై శ్రీలేఖకు షోకాజ్ నోటీసు ఇవ్వడం, ఆ విషయం పత్రికల్లో రావడంతో ఆమె డీఆర్వో భవానీ శంకర్‌పై ఎదురు దాడికి దిగారు. ఆయన తహశీల్దార్ కార్యాలయాల నుంచి ప్రతినెలా సరకులు తెప్పించుకుంటున్నారంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ లేఖను పత్రికలకు లీక్ చేశారు.

దాంతో వారిమధ్య విభేదాలు రోడ్డున పడ్డాయి. రెవెన్యూ అసోసియేషన్ నాయకులు కలెక్టర్‌ను కలిసి ఆర్డీవో ఆరోపణలు అవాస్తవమని వివరించారు. అయితే అప్పటికే ఈ విషయాలన్నీ ప్రభుత్వం దృష్టికి వెళ్లడం, ఆమెను సమర్థిస్తున్న నాయకులు కూడా ఆమె కారణంగా తమకు చెడ్డపేరు వస్తుందని భావించడంతో తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. ఈ వ్యవహారాలపై పత్రికల్లో వచ్చిన కథనాలపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. కలెక్టర్, నిఘా వర్గాలతో పాటు, నగరానికి చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యేల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని వివాదానికి కారణమైన ఆర్డీవో, డీఆర్వోలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఏ సమస్య ఉన్నా నేరుగా నాకే చెప్పాలి

కాంగ్రెస్ పార్టీలో దీపావళికి ముందు చిటపటలాడిన మంత్రి కొండా సురేఖ వివాదం.. దీపావళి రోజున చల్లారింది. సీఎం రేవంత్‌రెడ్డితో కొండా దంపతుల భేటీతో ఈ వివాదం సమసిపోయింది. కొండా సురేఖ మాజీ ఓఎస్డీని అరెస్టు చేసేందుకు ఆమె నివాసానికి పోలీసులు వెళ్లడం, ఆ సందరరేగా సీఎం రేవంత్‌రెడ్డి, సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డిలపై సురేఖ కుమార్తె సుస్మిత వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం.. చివరికి ఆ పంచాయితీ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ కోర్టుకు చేరుకోవడం తెలిసిందే. మీనాక్షీ నటరాజన్‌తో భేటీ అనంతరం.. పార్టీ పెద్దలు తీసుకునే నిర?యానికి కట్టుబడి ఉంటానని కొండా సురేఖ ప్రకటించారు కూడా. మీనాక్షీ, మహేశ్‌గౌడ్‌లతో భేటీకి ముందు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కతోనూ సురేఖ భేటీ అయ్యారు. అయితే ఈ అంశంపైన సీఎం రేవంత్‌రెడ్డితో మీనాక్షీ, మహేశ్‌గౌడ్‌ల చర్చల అనంతరం సమస్య కొలిక్కి వచ్చింది. దీపావళి(సోమవారం) రోజున సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లిన కొండా సురేఖ, కొండా మురళి ఆయనతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో భట్టివిక్రమార్క, మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు. తమను కావాలని కొందరు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచి మీతో కలిసి నడిచామని కొండా దంపతులు సీఎం రేవంత్ రెడ్డితో చెప్పినట్లు తెలిసింది. మిమ్మిల్ని నమ్ముకుని ఉన్నా తమపై కొందరు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలు కుట్ర చేస్తున్నారని విరించినట్లు సమాచారం. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సురేఖక్క తనకు తోబుట్టువు లాంటిదని, ఏ ఇబ్బంది ఉన్నా.. సమస్య ఉన్నా నేరుగా తనతోనే చెప్పుకోవాలని సూచించినట్లుగా తెలిసింది. ఈ భేటీపై మహేశ్‌గౌడ్ స్పందిస్తూ.. కొండా సురేఖ వివాదం ముగిసిపోయిందని చెప్పారు. సురేఖ తన ఇబ్బందులను సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారని, తమ కూతురు సుస్మిత పొరపాటున మాట్లాడిందంటూ కొండా దంపతులు వివరణ ఇవ్వడంతో పాటు.. వాళ్లు కూడా విచారం వ్యక్తం చేశారని తెలిపారు. ఇక మీదట ఏ సమస్య ఉన్నా తనకే నేరుగా చెప్పాలని సురేఖకు సీఎం చెప్పారని వెల్లడించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని మహేశ్‌గౌడ్ స్పష్టం చేశారు. సున్నితమైన అంశాలపై స్పందించేటప్పుడు సంయమనం పాటించాలని, సీఎం రేవంత్‌కు మంత్రులందరూ సమానమేనని చెప్పారు. కాంగ్రెసలో సమస్యలను పెద్ద మనసుతో పరిష్కారం చేసుకుంటామన్నారు. కాగా.. కరీంనగర్‌లో మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆయన తమ పార్టీ సీనియర్ నేత అని, ఆయన చేస్తున్న ఆరోపణలను పరిశీలిస్తామన్నారు. ఆయనకు ఏమైనా సమస్యలుంటే స్థానిక మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పరిష్కరిస్తారని మహేశ్‌గౌడ్ చెప్పారు.



## శ్రీవారి దర్శనాల పేరిట వసూళ్ల దందా

శ్రీవారి దర్శనం, ఆర్జితసేవలు, వసతి పేరుతో భక్తులను మోసగిస్తూ తప్పించుకు తిరుగుతున్న అశోక్‌కుమార్ రెడ్డి అనే దళారీని తిరుమల పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. గడిచిన ఏడాది కాలంలో అతని బ్యాంకు ఖాతాల్లో రూ.కోటికిపైగా లావాదేవీలు జరిగినట్టు విచారణలో వెల్లడైంది. తిరుపతి జిల్లా చంద్రగిరి పాతపేటకు చెందిన బురిగాల అశోక్ అలియాస్ అశోక్‌కుమార్ రెడ్డి రాక్‌స్టార్ ఈవెంట్స్ ఆర్గనైజర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన అమన్ గోయల్, గౌతమ్ గుప్తాకు వీఐపీ బ్రేక్ దర్శనం, కల్యాణోత్సవం, అభిషేకం, గదులు ఇప్పిస్తానని నమ్మించి రూ.4,16,500 నగదును విడతల వారీగా ఆన్‌లైన్ ద్వారా తన బ్యాంకు ఖాతాలో వేయించుకున్నాడు. తీరా ఆ భక్తులు తిరుమల చేరుకోగా అశోక్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేయడంతో విజిలెన్స్ అధికారులను ఆశ్రయించి జరిగిన మోసాన్ని వివరించారు. విజిలెన్స్ నివేదిక ఆధారంగా 16వ తేదీన తిరుమల టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. అలాగే గోపాల్ నత్మల్ అగర్వాల్, రాధిక అనే భక్తులూ 17వ తేదీన నేరుగా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో అశోక్‌పై ఫిర్యాదు చేశారు. ఈక్రమంలో వన్, టూటౌన్ పోలీసులు ప్రత్యేక నిఘాతో అశోక్‌ను మంగళవారం అరెస్ట్ చేశారు. అతని నుంచి ఓ సెల్‌ఫోన్, బైక్, నాలుగు బ్యాంక్ పాస్‌పుస్తకాలను స్వాధీనం చేశారు. రెండు పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు చేసి మంగళవారం తిరుపతి రెండో కోర్టుకు తరలించారు.

**విచారణలో వెలుగుచూసిన అక్రమాలు** పోలీసుల విచారణలో అశోక్ అక్రమాలు వెలుగుచూశాయి. గడిచిన ఏడాదిలో రూ.కోటికిపైగానే బ్యాంకు లావాదేవీలు జరిగినట్టు గుర్తించారు. రాజకీయ నాయకుల పేర్లు చెప్పడంతో పాటు టీటీడీలో తనకు మంచి పరిచయాలున్నట్టు భక్తులను నమ్మించి మోసగిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. కొన్నేళ్లుగా భక్తులను మోగిస్తూ లక్షల్లో వసూలు చేసినట్టు తేలింది. ఈ డీఎస్పీ విజయ్‌శేఖర్ మంగళవారం తిరుమల టూటౌన్ పోలీస్‌స్టేషన్ అలిపిరి పాదాలు అవుట్‌పోస్టులో మీడియాతో మాట్లాడారు. స్వామి దర్శనాలు, గదులు, సేవల పేరుతో అశోక్ భక్తులను మోగిస్తున్నాడని, భక్తుల నుంచి నగదు వసూలు చేసిన తర్వాత ఫోన్ ఆఫ్ చేసి పారిపోతున్నాడని వివరించారు. భక్తులు ఇలాంటి వ్యక్తులను నమ్మకూడదని, టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ద్వారానే దర్శనం, వసతి, సేవలు పొందాలని సూచించారు.

## టీచర్లకూ టెట్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) విషయంలో పాఠశాల విద్యాశాఖ కీలక ప్రతిపాదన చేసింది. ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించాలనుకునేవారితో పాటు టెట్ అర్హత లేని ఇన్ సర్వీస్ టీచర్లు కూడా ఈ పరీక్ష రాయాల్సి ఉంటుంది. నిరుద్యోగులు, టీచర్లు ఇద్దరూ టెట్ రాసేందుకు వీలుగా త్వరలో నోటిఫికేషన్ జారీ చేయడానికి కసరత్తు చేస్తోంది. టీచర్లంతా తప్పనిసరిగా టెట్ ఉత్తీర?త సాధించాల్సిందేనని కొద్ది నెలల కిందట సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఈ మేరకు చర్యలు చేపట్టింది. అయితే దీనిపై తుది నిర?యం ప్రభుత్వం తీసుకోనుంది. 2011లో టెట్ అమల్లోకి వచ్చింది. అంతకుముందు టీచర్ ఉద్యోగాలు పొందిన వారంతా తప్పనిసరిగా టెట్ ఉత్తీర?త సాధించాలని ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఐదేళ్ల కంటే ఎక్కువ సర్వీసు ఉన్నవారు రెండేళ్లలో టెట్ సర్టిఫికెట్ పొందాలని ఆదేశించింది. ఐదేళ్లలోపు సర్వీసు ఉన్న టీచర్లకు మినహాయింపు ఇచ్చినప్పటికీ పదోన్నతి పొందాలంటే మాత్రం టెట్ ఉండాలని పేర్కొంది. దీంతో టెట్‌తో సంబంధం లేకుండా ఉద్యోగాలు పొంది ప్రస్తుతం సర్వీసులో ఉన్నవారంతా ఇప్పుడు అందులో ఉత్తీర?త సాధించాల్సిన అవసరం ఏర్పడింది.

## శాంతిభద్రతలపై రాజీలేదు

హోం గార్డులకు ఆరోగ్య బీమా కల్పిస్తామని చెప్పారు. ప్రజల కోసం పనిచేయండి.. 'కుమార్తెను రోజూ స్కూలుకు దించే వికలాంగురాలి స్కూటర్‌ను దొంగిలిస్తే.. దానిని రికవరీ చేసి ఆమె కళ్లల్లో ఆనందబాష్పాలు రప్పించిన ఏలూరు పోలీసులకు.. నిరుపేద పిల్లలకు చెప్పులు లేకుండా స్కూలుకు వెళ్తుంటే సొంత డబ్బుతో అందరికీ చెప్పులు కొనిచ్చిన పెనమలూరు హెడ్ కానిస్టేబుల్ వెంకటరత్నాన్ని చూస్తే.. పోలీసుల ఒంటిపై ఉన్నది ఖాకీ అయినా వారి హృదయంలో కారుణ్యం కనిపించింది.. మీరు ప్రజల కోసం పని చేయండి.. ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుంది.. మీ సంక్షేమం ప్రభుత్వ బాధ్యత.. నేరగాళ్లను కట్టడి చేసి ప్రజలకు భరోసా కల్పించాల్సింది మీరే.. ఏపీ పోలీసు అంటే ఓ బ్రాండ్. దానికి మరింత వన్నె తెచ్చేలా పనిచేయాలి' అని సీఎం కోరారు. శాంతిభద్రతల విషయంలో తానెప్పుడూ రాజీపడలేదని, కఠినంగా ఉన్నందుకే తనపై నక్సల్స్ క్లెమోర్‌మైన్ పేల్చారని గుర్తుచేశారు. నేరాల కట్టడిలో టెక్నాలజీకి ప్రాధ్యాం ఇస్తున్నామని, సీసీ కెమెరాలు, డ్రోన్లు, కృత్రిమ మేధ (ఏఐ)తో పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నామన్నారు. 'సీసీ కెమెరాల ద్వారా పాస్టర్ ప్రవీణ్ ప్రమాద కేసు వెలికి తీశాం. జీడీ నెల్లూరులో అంబేడ్కర్ విగ్రహానికి నిప్పుపెట్టి చిచ్చు రేపే ప్రయత్నం చేశారు. నకిలీ మద్యం కట్టడి చేస్తున్నా ఫేక్ ప్రచారాలతో ప్రజల్లో భయాన్ని సృష్టిస్తున్నారు' అని విమర్శించారు.

**పోలీసుల త్యాగాలు సమాజం కోసమే: అనిత** ప్రతి పౌరుడూ నిశ్చింతగా నిద్రపోవడానికి.. ప్రతి కుటుంబం ప్రశాంతంగా జీవించడానికి.. పోలీసులు ఉన్నారనే భరోసానే కారణమని హోం మంత్రి అన్నారు. మహిళలకు 'శక్తి' ఒక రక్షణ కవచంలా ఉంటే.. సమాజాన్ని మత్తులో ముంచే ముఠాలపై 'ఈగల్' ఉక్కుపాదం మోపుతోందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది త్యాగాలు, నిబద్ధతతో కూడిన విధులు వెలకట్టలేనివని డీజీపీ వ్యాఖ్యానించారు. 'ఈ రోజు యూనిఫామ్ పోలీసులు తలవంచి నివాళులర్పించేది దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీసులకు.. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారంటే పోలీసుల త్యాగాల వల్లే.. పోలీసు ఉద్యోగం ఒక వృత్తి కాదు.. బాధ్యతతో కూడిన సమాజ సేవ.. యూనిఫాం గౌరవ సూచిక మాత్రమే కాదు.. కర్తవ్యానికి ప్రతీక' అని గుర్తుచేశారు.

## భీమవరం డీఎస్పీపై పవన్ సీరియస్

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో పేకాట నిర్వహణకు పోలీసులు సహకరిస్తున్నారన్న ఫిర్యాదులపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. స్థానిక డీఎస్పీ జయసూర్య ఒక వర్గానికి కొమ్ము కాస్తూ చట్టవిరుద్ధమైన పేకాట, జూదం నిర్వాహకులకు వంత పాడుతున్నారని వరుస ఫిర్యాదులు అందడంతో జిల్లా ఎస్పీ నయీంతో ఆయన మంగళవారం ఫోన్లో మాట్లాడారు. పేకాట విషయంలో ఎందుకు గట్టిగా వ్యవహరించలేకపోతున్నారని ఆరా తీశారు. అనంతరం డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తాతో కూడా డిప్యూటీ సీఎం ఫోన్లో మాట్లాడారు. పేకాట, డీఎస్పీ జయసూర్య పాత్ర, వ్యవహారశైలిపై నివేదిక కోరారు. అసాంఘిక, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు డీఎస్పీ స్థాయి అధికారి అండగా ఉండడాన్ని తీవ్రంగా పరిగణించాలని.. పోలీసులు ఇటువంటి వ్యవహారాలతోపాటు సివిల్ వివాదాల్లో తల దూర్చకుండా చూడాలని సూచించారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తే ఎవ్వరినీ ఉపేక్షించబోమనే సంకేతాన్ని పంపాలని స్పష్టం చేశారు. పేకాట నిర్వాహకులపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయాలని, నెలవారీ మామూళ్లు తీసుకుంటున్నారనే ఫిర్యాదులపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. డీఎస్పీ జయసూర్యపై తనకు వచ్చిన ఆరోపణలు, ఫిర్యాదులను హోం మంత్రికి, డీజీపీకి తన కార్యాలయం నుంచి పవన్ పంపినట్లు తెలిసింది. దీంతో ఈ వ్యవహారంపై పోలీసు ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో సమాచారం సేకరిస్తున్నారు. విచారణకు ఆదేశాలు జారీచేసినట్లు తెలిసింది. ఆరోపణల్లో వాస్తవాలున్నట్లు తేలితే జయసూర్యపై సస్పెన్షన్ వేటు తప్పదనే ప్రచారం పోలీసు వర్గాల్లో నడుస్తోంది. పూర్తి స్థాయి నివేదిక అందాక తదుపరి చర్యలు చేపడతామని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

## నేడు దుబాయ్‌కి చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు మూడు రోజుల పర్యటన నిమిత్తం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు(యూఏఈ) వెళుతున్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ విమానాశ్రయం నుంచి సీఎం బృందం దుబాయ్ బయలుదేరి వెళుతుంది. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాల్సిందిగా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు ఈ పర్యటన చేపట్టారు. ఈ సందరరేగా 25 సమావేశాల్లో సీఎం పాల్గొంటారు. వీటిలో మూడు సమావేశాలు ప్రభుత్వ ప్రతినిధులతో ఉండగా, పారిశ్రామికవేత్తలతో 14 సమావేశాలు ఉన్నాయి. రెండు రౌండ్ టేబుల్ సమావేశాలు, రెండు సైట్ విజిట్స్, రెండు మీడియా ఇంటర్వ్యూలు, ఒక రోడ్‌షో, తెలుగు ప్రవాసీలతో(డయాస్పోరా) ఒక సమావేశం ఉంటాయి. చివరిరోజు... అబుధాబిలోని యాస్ ఐల్యాండ్‌లో ఫెరారీ వరల్డ్, యాస్ వాటర్ వరల్డ్, వార్నర్ బ్రదర్స్ వరల్డ్ అబుధాబి, సీ వరల్డ్ వంటి ప్రదేశాలను సీఎం చంద్రబాబు సందర్శిస్తారు. అనంతరం ఎమిరేట్స్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో, ఏపీ ఎన్‌ఆర్‌టీ ఆధ్వర్యంలో నిర్వహించే తెలుగు ప్రవాసీల సమావేశంలో పాల్గొంటారు. పారిశ్రామికవేత్తలతోపాటు యూఏఈకు చెందిన ప్రభుత్వ ప్రతినిధులతోనూ సీఎం భేటీ అవుతారు. పర్యటనలో ఆయన వెంట మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డి, సీఎంవో అధికారి కార్తికేయ మిశ్రా, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవో ధాత్రి రెడ్డి తదితరులు పాల్గొంటున్నారు.

## భూమనకు తిరుపతి పోలీసుల నోటీసులు

తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర గో సంరక్షణశాలలో గోవుల మృతిపై తీవ్ర ఆరోపణలు చేసిన వైసీపీ సీనియర్ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు సంబంధించి విచారణ నిమిత్తం తమ ఎదుట హాజరు కావాలని ఆ నోటీసులో స్పష్టం చేశారు. గోవుల మృతి ఘటనపై భూమన చేసిన ఆరోపణల నేపథ్యంలో, పూర్తి వివరాలు తెలుసుకునేందుకు విచారణకు సహకరించాలని తిరుపతి వర్సిటీ పోలీస్ స్టేషన్ అధికారులు మంగళవారం ఆయనకు నోటీసులు అందజేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతిలోని గోశాలపై సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. గోశాలలోని అధికారుల నిర్లక్ష్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే పదుల సంఖ్యలో గోవులు అకాల మరణం చెందాయని ఆయన విమర్శించారు. వాటికి సరైన సంరక్షణ, వైద్యం అందించడంలో సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. భూమన చేసిన ఆరోపణలు స్థానికంగా రాజకీయ దుమారం రేపడంతో, పోలీసులు ఈ వ్యవహారంపై దృష్టి సారించారు.

## జపాన్ కొత్త ప్రధానికి మోదీ శుభాకాంక్షలు

జపాన్ దేశ చరిత్రలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా సనే తకాయిచి ఎన్నికై చరిత్ర సృష్టించారు. ఈ చారిత్రక ఘట్టంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సనే తకాయిచితో కలిసి పనిచేసేందుకు తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ మంగళవారం తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రత్యేక పోస్ట్ చేశారు. భారత్, జపాన్ మధ్య ఉన్న ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో, అలాగే ప్రపంచవ్యాప్తంగా శాంతి, సుస్థిరత, శ్రేయస్సును నెలకొల్పడంలో ఇరు దేశాల బంధం అత్యంత కీలకమని ఆయన తన పోస్టులో అభిప్రాయపడ్డారు. "జపాన్‌కు నూతన ప్రధానిగా ఎన్నికైన మీకు హృదయపూర్వక అభినందనలు సనే తకాయిచి. భారత్-జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం కోసం మీతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నా. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అదేవిధంగా ఈ ప్రాంతానికి వెలుపల శాంతి, స్థిరత్వం, శ్రేయస్సుల నెలకొనడంలో ఇరుదేశాల బంధం కీలకపాత్ర పోషిస్తుంది" అని ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

## బాణసంచా వివాదంలో.. భార్యను పొడిచేశాడు

భార్యభర్తల మధ్య స్వల్ప వివాదం చినికి చినికి.. గాలివానగా మారింది. మద్యం మత్తులో భర్త.. చాకుతో భార్య ఎడమవైపు నుదిటి మీద బలంగా పొడవగా అది నోట్లోకి వచ్చింది. ఈ ఘటన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం ఉడిమూడి గ్రామంలో సోమవారం రాత్రి జరగ్గా బాధితురాలికి కాకినాడ జీజీహెచ్‌లో వైద్యులు మంగళవారం శస్త్రచికిత్స నిర్వహించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం ఉడిమూడి గ్రామానికి చెందిన నేలపూడి గంగరాజు అదే గ్రామానికి చెందిన పల్లాలమ్మ(పల్లవి)(36)ని 20ఏళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గంగరాజు మద్యానికి బానిసై తరచూ భార్యను శారీరకంగా, మానసికంగా హింసిస్తుండడంతో కొంతకాలంగా ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈక్రమంలో సోమవారం దీపావళి సందరరేగా బాణసంచా కోసం కొంత నగదు గంగరాజు భార్యకు ఇచ్చాడు. ఈ విషయమై సాయంత్రం వారిద్దరి మధ్య స్వల్ప వివాదం జరిగింది. అనంతరం రాత్రి 11 గంటల సమయంలో గంగరాజు మద్యం తాగి వచ్చి భార్యపై గొడవకు దిగాడు.

# అమెరికా సామ్రాజ్య విధానాలను వ్యతిరేకించండి.





## భారత్ పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వేస్తున్న పన్నులను ఎత్తివేయాలి.

## ఎపి రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నిరసన.

**బేతంచెర్ల అక్టోబర్ 21 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణం పాత బస్ స్టాండ్ సెంటర్ లో,సోమవారం అమెరికా అధ్యక్షుడు డ్రోనాల్డ్ ట్రంప్ భారత్ పై విధించిన సుంకాలను వ్యతిరేకిస్తూ,నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎపి. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై. ఎల్లయ్య నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాల( పన్ను) వల్ల, వ్యవసాయ రంగం సంక్షోభాన్ని ఎదుర్కనే పరిస్థితులు దాపు రించాయన్నారు.ముఖ్యంగా పత్తి, పత్తిపై ఆధారిత పరిశ్రమలు నష్టాల ఊబిలోకి నెట్ట బడ తాయన్నారు.దేశంలో వ్యవసాయ రంగంపై ఆధార పడ్డ,వ్యవసాయ కూలీల జీవన విధానం సంక్షోభానికి గురి కావలసి వస్తుందన్నారు. దేశ వ్యాపితంగా కార్మికులు ఉపాది కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇవే గాక అమెరికాలో చదువుకొనే విద్యార్థులకు చదువు భారమవుతుంది. అమెరికాలో ఉద్యోగం చేస్తున్న భారతీయులను బలవంతంగా పంపే ప్రయత్నం జరుగుతున్నది. మన దేశ వస్తువుల ఎగుమతి సుంకాలను విపరీతంగా పెంచడం ఒక వంతైతే, అమెరికా వస్తువులకు దిగుమతులకు పన్నులు లేకుండా దిగుమతి చేసు కోవాలన్న ట్రంప్ విధానాలను ప్రజలందరూ వ్యతిరేకించాలన్నారు.ఈ అమెరికా సామ్రాజ్య విధానాలను వ్యతిరేకించ లేక, మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ చతికల పడ్డారన్నారు. కనుక మన దేశ ప్రయోజనాల పరిరక్షణకు, స్వయం పోషణకు, అమెరికా దేశ ఆంక్షలను ఏదిరించే దేశాలతో కలిసి పని చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు సిహెచ్. మద్దిలేటీస్వామి, సిఐటీయు మండల నాయకులు బి. రామాంజనేయులు, సీనియర్ నాయకులు ఎస్. సాధిక్ హుసేన్, రాజ బాబు,జాకీర్ హుసేన్, జె. శ్రీనివాసులు, రైతులు గోరంట్ల, ధనుంజయుడు,టి. రాముడు, వెంకట్రామిరెడ్డి, రామ చంద్రుడు, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను కిడ్నాప్ చేశామంటూ పోలీసుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్‌తో జాగ్రత్త: సజ్జనార్

**మీ పిల్లల పేర్లు చెప్పి, వారు ఏడుస్తున్న శబ్ధాన్ని మీకు వినిపించే అవకాశం ఉందన్న సజ్జనార్**

**మానసిక ఆందోళనకు గురై భయపడవద్దని విజ్ఞప్తి**

**అత్యాశ, భయం... ఈ రెండే సైబర్ నేరగాళ్లకు వరంలా మారుతున్నాయని వ్యాఖ్య**



**నంద్యాల రూరల్, అక్టోబర్ 21 (నంది పత్రిక):** మీ పిల్లలను కిడ్నాప్ చేశామంటూ పోలీసుల పేరుతో వచ్చే నకిలీ ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా హెచ్చరిక జారీ చేశారు. మీ పిల్లల పేర్లను చెప్పి, వారు ఏడుస్తున్న శబ్దాన్ని మీకు వినిపిస్తే మానసికంగా ఆందోళనకు గురై భయపడవద్దని విజ్ఞప్తి చేశారు. అత్యాశ, భయం.. ఈ రెండే సైబర్ నేరగాళ్లకు వరంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేరాలకు అడ్డుకట్ట వేయాలంటే అవగాహనతో కూడిన అప్రమత్తత అవసరమని ఆయన అన్నారు. మీ పిల్లలు, బంధువుల వ్యక్తిగత విషయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సామాజిక మాధ్యమాల్లో పంచుకోవద్దని సూచించారు. బెదిరింపు కాల్స్ వస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సజ్జనార్ సూచన చేశారు. ఈ మేరకు హెల్ప్ లైన్ నెంబర్‌ను పంచుకున్నారు. హెల్ప్ లైన్ నెంబర్ 1930కు కాల్ చేయాలని, లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

# ఏం సార్ చూసి రండి.. నా సైకిల్ కింద పడింది

## సీఐ అని తెలియక బుడ్డోడు క్లాస్



**ఆదోని ప్రతినిధి, అక్టోబర్ 21, నంది న్యూస్:** ఏం సార్ కొంచెం చూసి రండి నాకేమన్నా అయితే ఎవరు బాధ్యులు అంటూ ఓ బుడ్డోడు హల్చల్ చేశాడు. వివరాల్లోకి వెళితే సోమవారం మిట్ట మధ్యాహ్నం 2గంటల సమయంలో టూ టౌన్ ప్రధాన రహదారి నుండి అటుగా ఓ బుడ్డోడు సైకిల్ తో రోడ్డు దాటే ప్రయత్నం చేశాడు. అంతలోనే అక్కడి నుండి ఒక తెల్ల కార్ రావడన్ని గమనించని బుడ్డోడు ఒక్కసారిగా సైకిల్ ని కిందకి పడేశాడు. వెంటనే కారులో ఉన్న వ్యక్తి చాకచక్యంగా బ్రేక్ వేయడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. కారులో ఉన్నది ఎవరో అని తెలియక బుడ్డోడు ఏం సార్ చూసి రండి సైకిల్ కింద పడితే అలాగే వస్తారా! కొంచెం నిదానంగా రండి అని కింద పడ్డ సైకిల్ ను తీస్తూ ఆ సార్ వైపు చూడసాగాడు వెంటనే ఆ కారులో ఉన్న వ్యక్తి ఎవరో కాదు ఆదోని టూ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి వెంటనే ఆ బుడ్డోడితో చిన్న చూడలేదు నిదానంగా వెళ్ళు అని చెప్పడంతో అక్కడున్న వారంతా ముక్కున వేలేసుకున్నారు. ఒక సర్కిల్ ఇన్స్పెక్టర్ అయి ఉండి కూడా ఎలాంటి అహంభావం లేకుండా చిన్నపిల్లోడైనా కూడా కారు ఆపి అద్దాలు దింపి మరీ సమాధానం చెప్పి పంపించడం తో అక్కడున్న జర్నలిస్టులను కూడా ఆశ్చర్యానికి గురి చేసిందని చెప్పవచ్చు. ఈ చిత్రాన్ని అటుగా వెళుతున్న నంది పత్రిక ప్రతినిధి ఫోటోలో క్లిక్ మనిపించాడు. ఈ విషయంపై టూటౌన్ సీఐ కోసం ఫోన్ లైన్ లో ప్రయత్నించగా ఫోన్ అందుబాటులోకి (తగలలేదు) రాలేదు.



# బాణాసంచాలతో ముగిసిన జిఎస్టి సమావేశాలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 21:** వస్తు సేవల పన్ను ( జి ఎస్ టి) ల విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణలను ప్రజలకు చేరవేయడమే ప్రధాన లక్ష్యంగా సాధారణ కుటుంబాలు చిన్న వ్యాపారులకు అందే ఫలాలు నేరుగా వారికి తెలియజేయాలని ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ నాయకులు మండలంలో 20 రోజుల పాటు ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భారతీయ జనతా పార్టీ జనసేన పార్టీకి చెందిన నాయకులందరూ సంయుక్తంగా గ్రామాలలో ర్యాలీలను నిర్వహించారు. వస్తు సేవల పన్ను ఆధారంగా ప్రజలకు వనగూరే ప్రయోజనాలను గురించి సమావేశాలలో ప్రజలకు వివరించారు. అక్టోబర్ నెల ఒకటవ తేదీ నుండి బండి ఆత్మకూరు మండలంలోని చిన్నదేవలాపురం, నారాయణపురం, సంత జుటూరు, పెద్దదేవలాపురం, భోజనం, పరమటూరు, పార్నపల్లి, కాకనూరు, ఎర్రగుంట్ల,ఏ కోడూరు,బి కోడూరు, కడమల కాలువ, వెంగళరెడ్డిపేట, సింగవరం, సోమయాజులపల్లి, జి లింగాపురం, రామాపురం, గాలి చెన్నయ్యపాలెం, గ్రామాలలో సభలను నిర్వహించారు. జీఎస్టీ సంస్కరణల కారణంగా అటువైద్య విభాగంలో కూడా అనేక విధాలు గా ప్రయోజనాలు చేకూరుతా యని ప్రజలకు వివరించారు. బండి ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉమ్మడి నాగ క ృషా?రెడ్డి సారథ్యంలో గ్రామాలలోని తెలుగుదేశం పార్టీ క్లస్టర్లు బూత్ కన్వీనర్లు పార్టీలకు చెందిన నాయకులు దిగ్విజయంగా సమావేశాలను నిర్వహించారు. కర్నూలు కడప కాలువ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి సైతం బండి ఆత్మకూరు మండలంలో జీఎస్టీ సంస్కరణల సమావేశాలలో పాల్గొన్నారు. పేద ప్రజల సంక్షేమానికి అభివ ృద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో పాటు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి క ృషి చేస్తున్నారని ప్రజలకు చాటిచెప్పారు. కార్యక్రమం ముగింపు రోజు బండి ఆత్మకూరులో బాణసంచాలను పేల్చి వస్తు సేవల పన్ను సంస్కరణ సంబరాలను నిర్వహించి పార్టీ పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. సమావేశాలలో మహిళలు సైతం పెద్ద ఎత్తున పాల్గొనడం పెద్ద విశేషం కాగా, సమావేశాలలో పాల్గొన్న కూటమి నాయకులందరికీ పార్టీ మండల అధ్యక్షుడు ముమ్మడి నాగక ృషా?రెడ్డి క ృతజ్ఞతలను తెలియజేశారు.

# సమాజ సంరక్షకులు పోలీసులు



**నంద్యాల రూరల్, అక్టోబర్ 21 (నంది పత్రిక):** ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని ఉండే ఒకే ఒక్కడు.. పోలీస్. ప్రపంచమంతా నిద్రలో ఉంటే వీరు శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించిన పోలీసు అమరవీరులు ఎందరో... ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపిం చడం మనందరి బాధ్యత.

**పోలీసులుగా బాధ్యత** నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల దినం. గతంలో ప్రపంచాన్ని అంతా అతలాకుతలం చేసిన కరోనా గత్తర కాలంలో పోలీసుల సేవలు మరువలేం. మన కాళ్లు బయటకు రాకుండా.. నిత్యం శ్రమిస్తూ అనేక మంది ఆ మహమ్మారి కరోనా కాటుకు బలైనారు. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం. అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుం టారు. ప్రతి ఒక్కరూ ప్రతీ అవసరానికీ సాయం కోరేది పోలీసులనే. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. నిద్రాహారాలు మాని డ్యూటీలు చేసే పోలీసులంటే అటు అధికారులకు, ఇటు సమాజానికి చిన్నచూపే. సమయపాలన లేని విధులు, పై అధికారులతో తిట్లు, జనంతో ఛీత్కారాలు.. ఇలా ఎన్నోసమస్యలను ఎదుర్కొంటున్నారు. అనేక సమస్యలు, ఒత్తిడులు ఎన్ని ఎదురైనా సమాజమనే కుటుంబాన్ని రక్షించడానికి నిరంతరం సూర్యునిలా క ృషి చేస్తున్న పోలీసులకు క ృతజ్ఞతలు. వారిని గౌరవించడం మనందరి బాధ్యత

# సంబరాలతో దీపావళి వేడుకలు

**-గ్రామ గ్రామ టాపాసులు మోతలతో దీపావళి**

**-బాణాసంచ పేలుస్తూ సంబరాలు చేసుకున్న యువతి, యువకులు, చిన్నారులు**



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం ప్రజలు సంబరాలతో దీపావళి వేడుకలను జరుపుకున్నారు. మహిళలు, యువతులు ఉదయాన్నే అభ్యంగ స్నానమాచరించి గ్రామాలలోని ఆలయాల్లో దేవతామూర్తులకు కాయ కర్పూరం, దూప దీపాలు వేసి, నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. సాయంత్రం సమయంలో చిన్నారులు. యువతి, యువకులు గ్రామ గ్రామాన టాపాసులు పేలుస్తూ దీపావళి సంబరాలు చేసుకున్నారు. బాణాసంచ పేలుస్తూంటే వాటినుంచి మిరుమిట్లు గొలిపే కాంతులతో గ్రామాల్లో దీపావళిని ప్రజలు జరుపుకొన్నారు.



# సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్న వారు ఎందరో

## రూ. 5లక్షలు ఆన్‌లైన్లో పంపాలంటూ డిమాండ్ చేసిన నేరగాళ్లు....ఒక తండ్రి చాక చక్యం గా .... వాళ్లకే బురిడీ కొట్టిన వైనం



**నంద్యాల రూరల్, అక్టోబర్ 21 (నంది పత్రిక)** సైబర్ కేటుగాళ్లకే షాక్ ఇచ్చాడు. ఏకంగా వారినే బోల్తా కొట్టించాడు. అసలు ఏం జరిగిందంటే? సైబర్ నేరగాళ్లు ఒక వ్యక్తికి ఫోన్? చేసి మీ అమ్మాయి పోలీసు స్టేషన్?లో ఉందని చెప్పారు. ఆమె మీద ఏ విధమైనా కేసులు లేకుండా చేయాలంటే మాకు ఆన్?లైన్?లో డబ్బులు పంపించాలని చెప్పారు


**సైబర్ నేరగాళ్లు ఆమె వివరాలు సేకరించారు.** ఆ అమ్మాయి తండ్రి అయిన శ్రీనివాస్?కు ఫోన్ చేశారు. మేము బెంగళూరు పోలీసు స్టేషన్? నుంచి కాల్ చేస్తున్నామని చెప్పారు. మీ కుమార్తె స్టేషన్లో మా అదుపులోనే ఉందని నమ్మించాలనుకున్నారు. ఆమె పై కేసులు లేకుండా చేయాలంటే వెంటనే రూ.5 లక్షలు ఆన్?లైన్లో పంపాలంటూ శ్రీనివాసరావును డిమాండ్ చేశారు. ఇటీవల దీపావళి సెలవులకు వచ్చిన కుమార్తె ఇంట్లోనే ఉంది. దాంతో ఫేక్ కాల్ అని గ్రహించాడు శ్రీనివాస్. సైబర్ నేరగాళ్ల పై కేసు పెడతాను అనగానే కాలర్ వెంటనే మరో క్షణం ఆలోచించకుండా ఫోన్ కట్ చేశాడు. కుమార్తె బెంగళూరులో ఉండి ఇలా ఫోన్ వస్తే గనక ఆ తల్లిదండ్రుల ఆవేదన మరోలా ఉండేది. కుమార్తె కళ్ల ముందే ఉండటంతో కుటుంబ సభ్యులు అంతా ఊపిరి పీల్చుకున్నారు.

**ఈ ఘటన పై విషయమై ఎస్పై భార్గవ్ మాట్లాడుతూ** అయితే నేరం జరిగిన తొలి గంటలోపు గనక బాధితులు ఫిర్యాదు చేస్తే, పోలీసులు వెంటనే నిందితుల ఖాతాలు ఉన్న బ్యాంకుల్ని సంప్రదించి బాధితుల అకౌంట్ నుంచి డబ్బు ట్రాన్స్‌ఫర్ కాకుండా చేస్తారు. అప్పటికే డబ్బు నిందితుడి ఖాతాకు వెళ్తే తదుపరి లావాదేవీలు జరగకుండా ఆ అకౌంట్?ను బ్లాక్ చేస్తారు.

# అంధులకు చూపు...
# అద్భుతం సృష్టిస్తున్న కొత్త టెక్నాలజీ!

**శాశ్వత అంధులకు చూపు తెప్పిస్తున్న 'ప్రిమా' అనే వైర్‌లెస్ ఇంప్లాంట్**
**వృద్ధాప్య అంధత్వంతో బాధపడుతున్న వారిపై విజయవంతమైన ప్రయోగాలు**
**క్లినికల్ ట్రయల్స్‌లో 80 శాతానికి పైగా సానుకూల ఫలితాలు**
**పరికరం సాయంతో అక్షరాలు, పుస్తకాలు చదువుతున్న బాధితులు**
**వైద్య చరిత్రలో ఇదొక అదుతేమైన విజయమన్న పరిశోధకులు**
**ప్రత్యేక కళ్లద్దాలు, కంటిలోని చిప్ ద్వారా పనిచేసే టెక్నాలజీ**

**నంద్యాల రూరల్, అక్టోబర్ 21 (నంది పత్రిక):** శాశ్వత అంధత్వంతో బాధపడుతున్న లక్షలాది మందికి వైద్య శాస్త్రం సరికొత్త ఆశను చూపిస్తోంది. వయసు పెరగడం వల్ల వచ్చే తీవ్రమైన కంటి సమస్య (ఏజ్-రిలేటెడ్ మాక్యులార్ డీజెనరేషన్ - %ూవీణ%) కారణంగా పూర్తిగా చూపు కోల్పోయిన వారికి సైతం మళ్లీ దృష్టిని ప్రసాదించే ఒక వైర్‌లెస్ రెటీనా ఇంప్లాంట్ అదుతేమైన ఫలితాలను ఇస్తోంది. 'ప్రిమా' (%ూ=×పీూ%) అనే ఈ పరికరం సాయంతో అంధులు సైతం ఇప్పుడు అక్షరాలను, పదాలను చదవగలుగుతున్నారు. సోమవారం వెలువడిన క్లినికల్ ట్రయల్స్ ఫలితాలు ఈ విషయాన్ని స్పష్టం చేశాయి. ప్రపంచవ్యాప్తంగా 50 లక్షల మందికి పైగా వృద్ధులు ఏఎండీ కారణంగా శాశ్వత అంధత్వంతో బాధపడుతున్నారు. ఇలాంటి వారికి చికిత్స అందించేందుకు యూనివర్సిటీ కాలేజ్ లండన్, పిట్స్‌బర్గ్ యూనివర్సిటీ, స్టాన్‌ఫోర్డ్ మెడిసిన్ పరిశోధకులు సంయుక్తంగా ఈ 'ప్రిమా' పరికరాన్ని అభివృద్ధి చేశారు. దీనిపై నిర్వహించిన క్లినికల్ ట్రయల్స్‌లో భాగంగా, 32 మంది రోగులకు ఈ పరికరాన్ని అమర్చారు. ఏడాది తర్వాత పరిశీలించగా, వారిలో 27 మంది అక్షరాలను స్పష్టంగా చదవగలిగినట్లు తేలింది. ఈ పరికరం పనితీరు చాలా ప్రత్యేకంగా ఉంటుంది. రోగికి ప్రత్యేకమైన కళ్లద్దాలు ఇస్తారు. వాటికి ఒక చిన్న కెమెరా అమర్చి ఉంటుంది. కంటిలోని రెటీనాలో 2%ఇ%2 మిల్లీమీటర్ల వైర్‌లెస్ చిప్‌ను (ఇంప్లాంట్) అమర్చుతారు. కళ్లద్దాల కెమెరా బయటి దృశ్యాలను చిత్రీకరించి, ఆ సమాచారాన్ని ఇన్‌ఫ్రారెడ్ కాంతి రూపంలో కంటిలోని చిప్‌పైకి పంపుతుంది. ఆ చిప్ కాంతిని విద్యుత్ సంకేతాలుగా మార్చి, రెటీనాలోని మిగిలిన కణాలను ఉత్తేజపరిచి, ఆ సమాచారాన్ని మెదడుకు చేరవేస్తుంది. తద్వారా రోగి దృశ్యాలను చూడగలుగుతారు. ఈ పరిశోధన ఫలితాలపై పిట్స్‌బర్గ్ యూనివర్సిటీ ఆప్తమాలజీ విభాగం ఛైర్మన్ జోస్-



అలైన్ సాహెల్ మాట్లాడుతూ, "చూపును తిరిగి తెప్పించే ప్రయత్నంలో ఇంత పెద్ద సంఖ్యలో రోగులపై ఇలాంటి సానుకూల ఫలితాలు రావడం ఇదే మొదటిసారి. 80 శాతానికి పైగా రోగులు అక్షరాలు, పదాలు చదవగలుగుతున్నారు. వారిలో కొందరు పుస్తకంలోని పేజీలను కూడా చదువుతున్నారు" అని హర్షం వ్యక్తం చేశారు. ఈ అధ్యయన వివరాలను ప్రఖ్యాత 'న్యూ ఇంగ్లండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్' ప్రచురించింది. ప్రయోగాల్లో పాల్గొన్న వారిలో 84 శాతం మంది తమ రోజువారీ పనులకు ఈ కృత్రిమ దృష్టిని వాడుతున్నట్లు తెలిపారు. ఒక రోగి ఏకంగా 12 లైన్ల వరకు చదవగలిగేలా దృష్టిని మెరుగుపరచుకోవడం విశేషం.

# ఇరువురు మహిళల అదృశ్యం
## కేసులు నమోదు చేసిన పోలీసులు





**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 21:** ఇంట్లో కుటుంబ సభ్యులకు ఎవరికి చెప్పాపెట్టకుండా మహిళలు ఇల్లువిడిచి వెళ్ళిపోతూ ఉండటం తో కుటుంబ సభ్యులందరూ ఆందోళన చెంది విషయంగా మారుతుంది. ఎక్కడికి వెళ్లారో ఏమయ్యారో అంటూ కుటుంబ సభ్యులు, బంధువులు కలత చెందే పరిస్థితులు నెలకొంటూ ఉన్నాయి. బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో సోమవారం ఇరువురు మహిళలు అదృశ్యమైనట్లుగా కేసులు నమోదు చేసినట్లు ఎస్సై జగన్మోహన్ పేర్కొన్నారు. లింగాపురం గ్రామానికి చెందిన మెట్ల సుంకన్న భార్య మెట్ల సింధు (29) అనే వివాహిత మహిళ ఈనెల 17వ తేదీ న ఎవరికి చెప్పకుండా ఇల్లు విడిచి వెళ్లిపోయింది. తిరిగి ఆమె ఇంటికి రాలేదు. బంధువుల ఇల్లు చుట్టుపక్కల గ్రామాలలో వెతికినప్పటికీ ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో సింధు భర్త సుంకన్న బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మేరకు కేసు నమోదు చేశారు. పరమటూరు గ్రామానికి చెందిన తిమ్మన్నగారి లక్ష్మీదేవి కుమార్తె మధుమతి (20) అనే అవివాహిత మహిళ ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆమె ఆచూకీ తెలియకపోవడంతో తల్లి లక్ష్మీదేవి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. పరమటూరు గ్రామానికి చెందిన చాకలి వెంకటేశ్వర్లు అనే యువకుడితో వెళ్లిపోయినట్లుగా అనుమానం ఉందని పోలీస్ స్టేషన్లో లక్ష్మీదేవి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మహిళ అదృశ్యమైనట్లుగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 8వ తేదీన గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి చెందిన నీలి వినోదిని (21) అనే మహిళ ఇంటి నుండి వెళ్లిపోయింది. కాకనూరు గ్రామానికి చెందిన సంధ్య(18) అనే అవివాహిత మహిళ కూడా అదుతేమైనట్లుగా బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది.

# బాలల హక్కు పై అవగాహన: ఐసీడీస్



**కొత్తపల్లి - నంది పత్రిక** మండలంలోని దుద్యాల హై స్కూల్, గోకవరం హై స్కూల్ నందు ఐసీడీస్ ఆధ్వర్యంలో బాలికలకు మీటింగ్ జరపడమైనది, ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ బాలల హక్కుల పర్యవేక్షణ, లింగ సమానత్వం, సైబర్ నేరాలు, క్యూబెర్ భద్రత, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిగత పరిశుభ్రత పైన అవగాహన కల్పిస్తూ బాలికలకు, ఎస్ ఏ కాంపిటీషన్ ఎగ్జామ్ నిర్వహించడమైనది. మరియు ప్రథమ ద్వితీయ బహుమతులు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమానికి దుద్యాల హెడ్మాస్టర్ ఏ సుబ్బారెడ్డి, స్కూల్ టీచర్ లు కృష?మోహన్, రాఘవేంద్ర, గోకవరం హెడ్మాస్టర్, సుబ్బరాయుడు, స్కూల్ టీచర్లు విజయలక్ష్మి, వెంకటస్వామి , మరియు అంగన్వాడి కార్యకర్తలు రాజమ్మ, లక్ష్మీదేవి,పద్మావతి, లైసెమ్మ, శ్రావణి, లక్ష్మీదేవి ,తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండండి.





**ఎక్కడా నీరు నిలవకుండా చర్యలు చేపడుతున్నాం.**
**సాయం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 0877 222356776, 9000822909.**
**అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి.**
**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 21నంది పత్రిక** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్ప పీడనంతో నగరంలో కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు. నగరంలో వర్షాలు కురుస్తుండడంతో నగరంలోని పలు ప్రాంతాలను మంగళవారం ఉదయం కమిషనర్ పరిశీలించారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించి, ఎక్కడా వర్షపు నీరు నిలవకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అల్ప పీడనంతో నగరంలో కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. నగరంలో కేశవాయన గుంట, పూర్ హోమ్ వద్ద వర్షపు నీరు రోడ్లపై వచ్చినట్లు తెలియడంతో పరిశీలించి పరిష్కరించామని తెలిపారు. డ్రైనేజి కాలువల ద్వారా నీరు వస్తున్న ప్రాంతాలను తమ సిబ్బంది పరిశీలించి పరిష్కరిస్తున్నారని తెలిపారు. మ్యాన్ హోల్స్ ఓపెన్ చేసి నీరు సజావుగా వెళ్లేలా చేస్తున్నామని, ప్రజలు ఇటువంటి ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాతబడిన భవనాల్లో ఎవ్వరూ ఉండకుండా, పునరావాస కేంద్రాలకు, లేదా బంధువుల ఇండ్లకు వెళ్లాలని తెలిపారు. చెట్లు పడిపోయే అవకాశం ఉన్నా, డ్రైనేజీ కాలువలు పొంగినా, ఇతర సాయం కొరకు కంట్రోల్ సెంటర్ ను సంప్రదించాలని తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్లు 0877 222356776, 9000822909 లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, స్మార్ట్ సిటీ ఈ ఈ రవి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు రమణ, ప్రసాద్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, ఉన్నారు.



# పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం..ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు నంది పత్రిక.....** పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటామని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు నగరంలో గల స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెరేడ్ మైదానంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో రాష్ట్ర మంత్రి టీ.జి భరత్ తో కలిసి ఆయన పాల్గొన్నారు...ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళ్లు అర్పించారు... అనంతరం మంత్రితో కలిసి అమరవీరుల కుటుంబాల వారిని శాలువాలతో సన్మానించి సత్కరించారు...ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమన్నారు... మనకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలు కోల్పోయిన పోలీసుల ధైర్యసాహసాలు, త్యాగాలను గుర్తించుకోవడంతో పాటు గౌరవించుకోవడం అందరి బాధ్యత అన్నారు...ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కాబర్ధి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ,జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్, పోలీసు అధికారులతో పాటు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య ఎన్నిక పట్ల సిపిఐ నంద్యాల జిల్లా సమితి హర్షం

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 21. (నంది పత్రిక ):** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య ఎన్నిక పట్ల సిపిఐ నంద్యాల జిల్లా సమితి అస్సం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య ఎన్నిక పట్ల సిపిఐ నంద్యాల జిల్లా సమితి హర్సం వ్యక్తమ్ చేసినట్టు సిపిఐ జిల్లా కార్యదర్శి యన్. రంగ నాయుడు.జిల్లా సహాయ కార్యదర్శి. యస్. బాబా ఫకృద్దీన్ తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ.సిపిఐ రాష్ట్ర సమితి సమావేశాలు 21-10-2025 తేదీన విజయవాడలోని దాసరి నాగభూషణం భవన్ నందు జరిగాయని ఈ సమితి సమావేశాలకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రెడ్డినందు జరిగాయని ఈ సమితి సమావేశాలకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రెడ్.డి. రాజా . సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష? పాండా సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష? హాజరు కావడం జరిగిందని ఈ సమావేశంలో నూతన సమితి రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్యను ఏకగ్రీవం ఎంపిక చేయడం హర్షనీయమని రాబోయే కాలంలో రాష్ట్రంలో రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య నాయకత్వంలో పార్టీ బలోపేతం చేసేందుకు ముందుకు పోయేందుకు సన్నద్ధం అవుతామని పై నాయకులు తెలిపారు.




# రైతులు ఈ పంట నమోదు గడువును సద్వినియోగం చేసుకొండి
## -ఏ వో ఆమీరున్నిసా బేగం

**కొత్తపల్లి - నంది పత్రిక :** ప్రభుత్వం ఈ పంట నమోదు గడువుని ఈనెల 30 వరకు పొడిగించినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. కొత్తపల్లి మండలం నందికుంట, కొత్తపల్లి, గువ్వలకుంట్ల గ్రామంలోని వరి పంటను పరిశీలించారు. రైతులందరూ తప్పనిసరిగా తమ పంటల వివరాలను రైతు సేవ కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. వరి పంటలో ఆకు ఎండు తెగులును గమనించడం జరిగింది. ఈ తెగులు మరింతగా వ్యాప్తి చెందకుండా నియంత్రించేందుకు రైతులకు ప్లాంటొమైసిన్ 200 గ్రాములు ం కాపర్ హైడ్రాక్సైడ్ 400 గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వర్షాల వలన నీరు అధికంగా నిలుచున్న చోట కాలువల ద్వారా నీటిని బయటికి పంపించి తక్షణ పోషక యాజమాన్యంలో భాగంగా 19:19:19 మందుని లీటరు నీటికి 5 నుండి 10 గ్రాములు పిచికారి చేసుకోవాలని రైతులకు తెలిపారు.



# ఈనెల 23 నుండి ఆధార్ స్పెషల్ క్యాంపులు



**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 21:** బండి ఆత్మకూరు మండలంలో ఈనెల 23 నుండి ఆధార్ కార్డులకు సంబంధించి స్పెషల్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గాయత్రి సోమవారం ప్రకటన తెలిపారు. ఈనెల 23న బండి ఆత్మకూరు ఒకటవ సచివాలయంలోను, 24న బండి ఆత్మకూరు రెండవ సచివాలయంలోనూ, 25న ఈర్నపాడు, 27న సంత జుటూరు, 28 నారాయణపురం, 29న సింగవరం, 30న లింగాపురం సచివాలయాల్లో స్పెషల్ క్యాంపులను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆయా సచివాలయాలలోని డిజిటల్ అసిస్టెంట్లు ఈ క్యాంపులో పాల్గొని ఆధార్ కార్డుల నమోదు చేస్తారని పేర్కొన్నారు. జీరో నుండి ఆరు సంవత్సరంలోపు ఐదు నుండి ఏడు సంవత్సరాలు లోపు 15 నుండి 17 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారంతా గతంలో నమోదు చేసుకుని వారు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు సూపర్ వైజర్లుగా వ్యవహరిస్తారని ఆధార్ కార్డుల నమోదుకు సంబంధించి కార్యదర్శులు ముందుగానే గ్రామాలలో దండోరా వేయించి ప్రజలకు తెలియజేయాలని ఎంపీడీవో పేర్కొన్నారు

# ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ ను కలిసిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు

**పోరుమామిళ్ల అక్టోబర్ 21 (నంది పత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ ను ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు, రాష్ట్ర బిజెపి మహిళ మోర్చా నాయకురాలు షేక్ షకీల బేగం, వైఎస్ఆర్ కడప జిల్లా కన్వీనర్ డాక్టర్ సుజిత్ కుమార్ కలిసి మర్యాదపూర్వకంగా కలిసారు.దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, కొన్ని పోలీస్ స్టేషన్లలో ఎస్సీ కేసులు నమోదు చేయడం లేదని బాధపడుతున్న దళితుల సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జవహర్ సమస్యలను జిల్లా ఎస్పీ మరియు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రతినిధులు ఆయన స్పందనకు ధన్యవాదాలు తెలిపారు.



# అమరవీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు

## అష్ఫాఖుల్లా ఖాన్ (1900-1927) (125వ జయంతి సందర్భంగా)



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 21. (నంది పత్రిక ):** మాత ృభూమి స్వాతంత్ర్య సంగ్రామంలో ఉరికంబం ఎక్కిన అమరవీరుడు అషాఖేల్లా ఖాన్ (1900-1927).మాత ృభూమి విముక్తి కోసం ప్రాణాలను త ృణప్రాయంగా భావించి బ్రిటిష్ వలస పాలకులపై విప్లవ శంఖారావం పూరించిన అషాఖేల్లాఖాన్ 1900 అక్టోబర్ 22న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, షాజహాన్‌పూర్ లోని సంపన్న జమీందారి కుటుంబంలో జన్మించారు. తల్లితండ్రులు మజహరున్నిసా బేగం, షఫీఖుల్లాఖాన్. చిన్ననాటి నుండే మంచి చదువరి అయిన తల్లి నుండి సాహిత్యాభిలాష పెంచుకున్న అషాఖే ఉర్దూ కవిగా రూపొందారు. ఉన్నత పాఠశాలలోని ఎనిమిదవ తరగతి విద్యార్థిగా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన పరాయి పాలకుల పట్ల గల వ్యతిరేకతను తన కవితల్లో వ్యక్తంచేశారు. విప్లవోద్యమం పట్ల ఆకర్షితుల్కెన ఆయన 'హిందూస్ధాన్ రిపబ్లికన్ అసోసియేషన్' అధ్యక్షులు రాంప్రసాద్ బిస్మిల్ పరిచయం కోసం పరితపించారు. ఆర్యసమాజానికి చెందిన బిస్మిల్ తొలుత విప్లవ సంఘంలో అషాఖేకు సభ్యత్వం ఇవ్వడానికి సంశయించారు. అషాఖే పట్టుదల, విప్లవోద్యమం పట్ల గత నిబద్ధత వలన 'హిందూస్ధాన్ రిపబ్లికన్ అసోసియేషన్'లో ఆయనను చేర్చుకోక తప్పలేదు. బిస్మిల్ నేత ృత్వంలో జరిగిన పలు యాక్షన్‌లలో అషాఖే చురుగ్గా పాల్గొన్నారు. విప్లవ సంఘానికి ఆయుధాల సమీకరణకు ధనం అవసరం కాగా ప్రభుత్వ ఖజానాను తెస్తున్న రైలు నుండి ధనాన్ని కొల్లగొట్టేందుకు బిస్మిల్ పథకం రూపొందించారు. ఈ పథకం పట్ల అషాఖే తొలుత అయిష్టత వ్యక్తంచేస్తూ ప్రభుత్వ ఖజానాను అపహరిస్తే ఆంగ్ల ప్రభుత్వం సర్వశక్తులతో విప్లవోద్యమం మీద విరుచుక పడగలదని, బాల్యావస్థలో నున్న విప్లవోద్యమం కోలుకోలేనంత దెబ్బ తినగలదని అషాఖే హెచ్చరించారు. చివరకు ప్రజాస్వామిక సిద్ధాంతం పట్ల గౌరవం గల ఆయన సహచరుల మెజారిటీ నిర?యానికి సమ్మతి తెలిపారు. 1925 ఆగష్టు 9న కాకోరి గ్రామం మీదుగా వెళ్ళే మెయిల్‌లో తరలిస్తున్న ప్రభుత్వ ఖజానాను కైవసం చేసుకునేందుకు రూపొందిన పథకాన్ని విజయవంతం చేయడంలో అషాఖే ప్రధాన పాత్రను నిర్వహించారు. ఆ సంఘటనతో ఒక్కసారిగా ఖంగుతిన్న బ్రిటిష్ ప్రభుత్వం విప్లవకారుల మీద విరుచుకపడిరది. 'హిందూస్ధాన్ రిపబ్లికన్ అసోసియేషన్' సభ్యుల అరెస్టులు సాగించింది. అషాఖేల్లా ఏడాదిపాటు అజ్ఞాత జీవితం గడిపిన పిదప స్వగ్రామానికి చెందిన మిత్రద్రోహి కారణంగా ఢల్లీలో అరెస్టయ్యారు. ఈ కాకోరి రైలు సంఘటన విచారణ సమయంలో నాయకుడు రాంప్రసాద్ బిస్మిల్‌ను శిక్ష నుండి తప్పించేందుకు ఆయన శతవిధాల ప్రయత్నించారు. కాకోరి రైలు సంఘటనకు పూర్తి బాధ్యత తనదంటూ న్యాయవాది సలహాకు భిన్నంగా ప్రీవికౌన్సిల్‌కు రాతపూర్వకంగా తెలిపారు. అంగ్ల న్యాయస్థానం అషాఖేకు ఆయన సహచరులు మరో ముగ్గురికి ఉరిశిక్షలు విధిస్తూ తీర్పు ప్రకటించింది. ఆ ఉరిశిక్ష అమలు కోసం ఎదురు చూస్తూ జ్కెలులో గడిపిన ఆయన 'నా మాత ృభూమి సర్వదా భోగభాగ్యాలతో విలసిల్లాలి... నాదేముంది నేను ఉండొచ్చు, ఉండక పోవచ్చు' అంటూ ఆకాంక్ష వ్యక్తంచేశారు. చివరకు 1927 డిసెంబర్ 19న ఉత్తరప్రదేశ్‌లోని ఫైజాబాద్ జ్కెలులో ఉరిశిక్షను ఆనందంగా ఆహ్వానించిన అషాఖేల్లా ఖాన్ చిరస్మరణీయులయ్యారు. షేక్ అబ్దుల్ సమద్, ఉపాధ్యక్షులు, ముస్లిం రచయితల సంఘం ఆ. ప్ర

# పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి







**వారి కుటుంబాలకు ప్రభుతం అండగా ఉంటుంది**
**పోలీసు అమరవీరులకు ఘననివాళి అర్పించిన మంత్రి అచ్చెన్నాయుడు**
**గత వైసీపీ ప్రభుత్వ కాలంలో గంజాయి, మాదకద్రవ్యాల రవాణా విచ్చలవిడిగా జరిగింది**
**ప్రజల రక్షణకోసం ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని తెలిపిన మంత్రి అచ్చెన్న**

**శ్రీకాకుళం చీఫ్ బ్యూరో అక్టోబర్ 21నంది పత్రిక** ప్రజారక్షణ విధుల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టి శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్న పోలీసుల త్యాగం అందరికీ సూర్తీదాయకమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రారంభంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన మంత్రి, అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘన నివాళులర్పించారు. పోలీసు వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేస్తేనే ప్రజలు సంతోషంగా జీవిస్తారని ఆయన అన్నారు. విధి నిర్వర్తనలో ప్రాణాలు అర్పించిన పోలీసుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు, మానప్రాణాల రక్షణలో పోలీసులు చూపిస్తున్న అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు. సరిహద్దులో దేశాన్ని కాపాడే సైనికులు ఒక ఎత్తైతే, దేశంలో ప్రజల భద్రతను కాపాడే పోలీసులు మరో ఎత్తు అని వ్యాఖ్యానించిన మంత్రి అచ్చెన్నాయుడు, పోలీసుల ధైర్యం, త్యాగం దేశానికి గర్వకారణమని అన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబసభ్యులతో మాట్లాడుతూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి, వారి త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. రాష్ట్ర అభివ ృద్ధి, ప్రజల శాంతి కోసం పోలీసులు అహర్నిశలు క ృషి చేస్తున్నారని, వారి సేవలు ప్రజాస్వామ్య బలానికి పునాది అని పేర్కొన్నారు. మన రాష్ట్ర పోలీసు వ్యవస్థ పనితీరుపై గర్వపడుతున్నానని తెలిపారు. నక్సలిజం అరికట్టడంలో, గంజాయి మరియు మాదకద్రవ్యాల రవాణాను నియంత్రించడంలో పోలీసుల పాత్ర ప్రశంసనీయమని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో గంజాయి, మాదకద్రవ్యాల రవాణా విచ్చలవిడిగా జరిగిందని విమర్శించారు. మాదక ద్రవ్యాల వాడకం వలనే మహిళలపై అఘాయిత్యాలు, అపహరణలు, రోడ్డు ప్రమాదాల వంటివి జరుగుతున్నాయని , వీటిని అరికట్టడంలో ప్రత్యేక ద ృష్టి సారించాలని పోలీసు అధికారులను సూచించారు. సైబర్ క్రైమ్‌పై ప్రజల్లో అవగాహన పెంచుతూ, టెక్నాలజీ సాయంతో నేరస్తులను పట్టుకోవాలన్నారు. ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం. రాత్రింబవళ్లు కష్టపడే పోలీసు సిబ్బందికి నా మనఃపూర్వక అభినందనలు అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. **ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత** ఉద్యోగులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం క ృషి చేస్తోందన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేక పోయిన డీఎ కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్రాభివ ృద్ధిలో ఉద్యోగులది కీలక పాత్రని పేర్కొన్నారు. గంజాయి నిర్మూలనలో జిల్లా ప్రథమ స్థానంలో ఉండడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా పోలీసులను అభినందనలు తెలిపారు. రాష్ట్ర 6,300 పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు నియామకం చేపట్టామని చెప్పారు. ఈ సందర్భంగా పోలీసులు ఓపెన్ హౌస్ ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్, ఎచ్చెర్ల శాసన సభ్యులు ఎన్. ఈశ్వరరావు, పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు





## హాస్టల్ విద్యార్థులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్న జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి దంపతులు





**భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 21నంది పత్రిక** సోమవారం భీమవరం రైతు బజార్ వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గ ృహం నందు విద్యార్థులతో కలసి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా మరియు స్వీట్లు విద్యార్థినులకు పంచారు. విద్యార్థులతో కలిసి బాణసంచాను సంతోషముగా కాల్చారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దీపావళి సాంప్రదాయాలను వాటి ప్రాముఖ్యత గురించి చర్చించారు. దీపావళి పండుగను పాఠశాలల్లోనూ, హాస్టల్లోనూ జరుపు కోవడం ఒక సాంప్రదాయం అన్నారు. ఇలా జరుపుకోవడం వల్ల విద్యార్థులకు పండుగ యొక్క అర్థం తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది అన్నారు. దీపావళి కేవలం పండుగనే కాకుండా చెడుపై మంచి గెలవడం దాని సాంస్కృతిక మరియు విద్యా విలువలను కూడా విద్యార్థులు నేర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వసతి గ ృహంలో సౌకర్యాలు ఎలా ఉంటున్నాయి, భోజనం, వసతి, టాయిలెట్స్, ఇతర ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయంలో కరెంటు పోయినప్పుడు చదువుకోవడానికి ఇబ్బంది పడుతున్నామని ఇన్వర్టర్ వేయించాలని విద్యార్థులు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ని కోరారు. డోనర్స్ ద్వారా ఇన్వర్టర్ ఏర్పాటుకు తహసిల్దార్ కు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి విద్యార్థినులను ఆకాంక్షించారు. ఈ సందర్భంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.అరుణ్ కుమారి, తహసిల్దార్ రావి రాంబాబు, వసతి గ ృహం అధికారి శ్యామల, వీఆర్వో, వసతి గ ృహం విద్యార్థునీలు, తదితరులు పాల్గొన్నారు..

## "మన వార్డు మన బాధ్యత" పోస్టర్ ఆవిష్కరించిన ఎస్డిపిఐ నాయకులు..




**వెలుగోడు అక్టోబర్ 21 (నంది పత్రిక):** రాష్ట్ర వ్యాప్తంగా ఎస్డిపిఐ పార్టీ ఆధ్వర్యంలో " మన వార్డు,మన బాధ్యత " కార్యక్రమం ఘనంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం అక్టోబర్ 2వ తేదీ నుండి రాష్ట్ర స్థాయిలో ప్రారంభమై ప్రతి అసెంబ్లీ పరిధిలో ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వాటికి పరిష్కార మార్గాలు చూపించడం లక్ష్యంగా అమలవుతోంది.వెలుగోడు పట్టణంలో ఎస్డిపిఐ శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్ , అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గౌస్ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్ మాట్లాడుతూ "ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వాస్తవంగా చేరుతున్నాయా లేదా అన్నది తెలుసుకోవడం కోసం ఎస్డిపిఐ ఈ సర్వే ప్రారంభించింది. ఇబ్బందులు, సమస్యలను వార్డు ఇంచార్జీల ద్వారా అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఎస్డిపిఐ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచి న్యాయం సాధన కోసం క ృషి చేస్తుంది," అని అన్నారు.అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గౌస్ మాట్లాడుతూ "ప్రతి కుటుంబం అభివ ృద్ధి చెందితేనే సమాజం అభివ ృద్ధి చెందుతుంది. అందుకే ఎస్డిపిఐ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను నేరుగా తెలుసుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రజల సమస్యలను గుర్తించి అధికారులకు చేరవేయడం ఎస్డిపిఐ ప్రధాన కర్తవ్యం. ప్రజల అభివ ృద్ధి, సంక్షేమం కోసం ఎస్డిపిఐ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది," అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు హాఫీజ్ షఫీ , కార్యదర్శి తౌసీఫ్ , కోశాధికారి అబ్దుల్ మోయిన్ , అసెంబ్లీ సభ్యులు మునీర్ భాష, సయ్యద్ ఫజిలుల్లా, సద్దాం హుస్సేన్, ఫయాజ్, అయూబ్ భాష తదితరులు పాల్గొన్నారు.

## అహోబిలంలో కుడా చైర్మన్ సోమిశెట్టి ప్రత్యేక పూజలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 21 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం క్షేత్రాన్ని మంగళవారం జిల్లా కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు కుటుంబ సమేతంగా దర్శించుకుని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి వారికి స్వాగతం పలికి గోత్రనామాలతో అర్చన నిర్వహించారు. అనంతరం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి, శ్రీ స్వామి వారి తీర్థప్రసా దాలు అందజేశారు. అనంతరం కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఉమ్మడి కర్నూల్ జిల్లా టీడీపీ మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ అభివ ృద్ధి బాటలో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని కొనియాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా నెరవేరుస్తున్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ఒక పెద్ద వరం లాంటిదని అన్నారు .ఈ కార్యక్ర మంలో ఉమ్మడి కర్నూలు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు పాల్గొన్నారు.

## శక్తి యాప్, ఫోక్స్ చట్టంపై అవగాహన అవసరం: సిరివెళ్ల సీఐ, ఎస్సై



**శిరివేళ్ళ:(నంది పత్రిక),** సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిఐ దస్తగిరి బాబు, ఎస్సై చిన్న పిరయ్య శక్తి యాప్ గురించి విద్యార్థి, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. శక్తి యాప్, ఫోక్స్ చట్టం ఇతర మహిళ చట్టాలపై, మధ్యక ద్రవ్యాలపై అత్యవసర సమయంలో వినియోగించవలసిన టోల్ ఫ్రీ నెంబర్ గురించి సైబర్ క్రైమ్ నేరాలు, బాల వివాహాలపై కలిగే నష్టాలు ఈవ్ టీజింగ్, క్రికెట్ బెట్టింగ్,, డ్రగ్స్ వాడకం వల్ల కలిగి నష్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థులకు తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం ఏర్పాటుచేసిన శక్తి యాప్ ఎంతో ఉపయోగపడుతుందనీ వివరించరు. ఏపీ పోలీస్ శాఖ తీసుకొచ్చిన శక్తి యాప్ ను ఫోన్లో డౌన్లోడ్ మరియు రిజిస్ట్రేషన్ చేసుకొని ఎస్ ఓ ఎస్ ఆప్షన్ నొక్కితే నిమిషాల్లో పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి రక్షిస్తారని అన్నారు. ఒంటరిగా ప్రయాణం చేసేటప్పుడు శక్తి యాప్ షేప్ ట్రావెల్ ఆప్షన్ ఎంచుకుంటే చాలు, ధీమాగా, ధైర్యంగా సురక్షితంగా గమ్య స్థానానికి చేరుకోవచ్చు అన్నారు. సెల్ఫోన్లో శక్తి ఆప్ ఉంటే ఎప్పుడు ధైర్యంగా ఉండవచ్చునున్నారూ. బాల్య వివాహాలు కు సంబంధించి 1098, సైబర్ క్రైమ్ కు సంబంధించి 1930, ఎనీ ఎమర్జెన్సీ 100,112 నెంబర్లకు కాల్ చేసి మహిళలు సహాయం పొందవచ్చునని తెలిపారు.

## 23న కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### -రైతు సంఘం జిల్లా నాయకులు సంజీవ రాయుడు

**కొత్తపల్లి - నంది పత్రిక :** ఈనెల 23వ తేదీన నంద్యాల కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను రైతులంతా పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు సంజీవ రాయుడు మండల అధ్యక్షులు గంగన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న రైతులకు ప్రభుత్వము మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి అన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో రైతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి అన్నారు. మండలంలో ఉన్న పలు గ్రామాల్లోని రైతులంతా జిల్లాలో జరిగే కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మహానంది ఆలయంకు 10 ఫ్యాన్ లు విరాళం



**మహానంది,అక్టోబర్ 21 (నంది పత్రిక):-** మహానంది దేవస్థానంలో ఫ్యాన్లు ఏర్పాటు చేసేందుకు దాత సహకారం అందజేసినట్లు ఏఈఓ వై.మధు తెలిపారు.బెంగుళూరుకు చెందిన పురుషోత్తమ రాజు అనే భక్తుడు రూ.20,000 విలువ చేసే పది ఫ్యాన్ లు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిజంగా కిడ్నాప్ (ఆ) లేక అమ్ముడు పోయారా?

## నేడే ఎంపీపీ అవిశ్వాస తీర్మానం - అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు



**ఆదోని ప్రతినిధి, అక్టోబర్ 21, నంది న్యూస్ :** ఆదోని మండల పరిషత్ అధ్యక్షురాలపై అవిశ్వాస తీర్మానం ప్రతిపక్ష ఎంపిటీసీలు జరపాలని అధికారులకు రాతపూర్వకంగా ఇచ్చిన విషయం తెలిసిందే. అప్పట్లో సబ్ కలెక్టర్ భరద్వాజ్ కు 19 మంది ఎంపిటీసీలు సంతకాలతో కూడిన లెటర్ ను అందించడం జరిగింది. అప్పట్లో సబ్ కలెక్టర్ జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో అక్టోబర్ 22న అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని అధికారులను ఆదేశించారు. ఆనాటి నుండి నేటి వరకు ఎంపీపీ అవిశ్వాస తీర్మానం జరుగుతుందా? మండలంలో ఉన్న ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎవరు ఊహించని రీతిలో ఎంపీపీ దానమ్మ అవిశ్వాస తీర్మానాన్ని రద్దు చేయాలని కోర్టుమెంటులెక్కినప్పటికీ అప్పట్లో ఎంపీపీ అవిశ్వాస తీర్మానం నిలిచిపోతుందని పలువురు భావించారు. కానీ కోర్టు ఆమె వేసిన పిటిషన్ను కొట్టివేయడంతో అవిశ్వాస తీర్మానం కచ్చితంగా అధికారులు సూచించిన అక్టోబర్ 22న అవిశ్వాస తీర్మానం జరపాలని కోర్ట్ ఆదేశించింది. దీంతో అధికారులు అవిశ్వాస తీర్మానానికి అన్ని ఏర్పాట్లకు రంగం సిద్ధం చేస్తున్నారు. బుధవారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నట్లు అధికార వర్గాల నుండి తెలుస్తుంది. మండలంలో మొత్తం 26 ఎంపిటిసి ఉండగా, ఇద్దరు మరణించడంతో, మరొకరు రాజీనామా చేశారు. మొత్తం 23 మంది ఎంపీటీసీలకు అధికారులు నేడు జరిగే అవిశ్వాస తీర్మానానికి హాజరుకావాలని నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తుంది. అయితే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఎంపీపీ అవిశ్వాస తీర్మానం నెగ్గాలంటే 17 మంది ఎంపీటీసీలు హాజరుకావాలని, హాజరైన ఎంపీటీసీలంతా అవిశ్వాస తీర్మానంపై వారి అభిప్రాయాన్ని తెలపాల్సి ఉంటుంది. కానీ వైసీపీ నాయకులు కొత్త డ్రామా తో ఎంపీపీ అవిశ్వాస తీర్మానానికి ముందే తమ ఎంపీటీసీలను కిడ్నాప్ చేశారని, పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేస్తుంటే ఆదోని మండలంలో ఉన్న ప్రజలు నవ్వుకుంటున్నారని చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఎవరి వ్యక్తిగతంగా వారు వారి అభిప్రాయం మేరకు ఎంపీటీసీలు ముందుకు సాగుతారు గాని ఎవరో భయపడితే ఎవరు కూడా భయపడరని తెలుసుకోవాల్సిన అవసరం వైసీపీ వర్గాలపై ఎంతైనా ఉంది. కానీ మండలంలో ఉన్న ప్రజలు మాత్రం ఎంపీటీసీలు అమ్ముడుపోయారని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ నేడు జరిగే అవిశ్వాస తీర్మానం లో నెగ్గేది ఎవరు? నిలబడేది ఎవరు? అనేది మాత్రం బుధవారం తేలనుంది అని చెప్పవచ్చు. ఇప్పటికే ఈ అవిశ్వాస తీర్మానంపై నంది పత్రికలో పలుసార్లు కథనాలు సైతం రావడం జరిగింది. ఎంపీపీ అవిశ్వాస తీర్మానం లెటర్ ఇచ్చినప్పటి నుండి నంది పత్రిక ఎప్పటికప్పుడు పాఠకులకు కథనాలు అందిస్తూ ముందుకు సాగు తుంది. కానీ రాజకీయసమీకరణాలు ఎప్పుడూ ఎలా మారు తాయో ఊహించలేని పరిణామాలని చెప్పవచ్చు.


నంది పత్రిక
ఈనెల 22న అవిశ్వాస తీర్మానానికి కోర్టు సై


నంది పత్రిక
6
ఆదోని నుండి అమరావతి వరకు ?
కోర్టును ఆశ్రయించిన ఎంపీపీ దానమ్మ
ఈనెల 22న అవిశ్వాస తీర్మానం జరిగేనా?

## మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికి షాక్ ఇచ్చిన బైచిగేరి ఎంపీటీసీ నాగభూషణం రెడ్డి



**ఆదోని ప్రతినిధి, అక్టోబర్ 21, నంది న్యూస్ :** ఈనెల 22న జరిగే అవిశ్వాస తీర్మానానికి వైసీపీ ఎంపీటీసీలు హాజరు కావలసి ఉంది. బుధవారం ఉదయం ఆదోని ఎంపీపీ దానమ్మపై ప్రతిపక్ష ఎంపీటీసీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాననానికి హాజరు కావలసిన సమయంలో మంగళవారం కిడ్నాప్ డ్రామా అల్లారని చెప్పవచ్చు. ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అధికారంలో లేకపోయినా మున్సిపాలిటీలో తమ సభ్యులు అత్యధికంగా ఉన్నారని మున్సిపల్ చైర్మన్ పై గతంలో అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గడం జరిగింది. అదే ధోరణలో ఎంపీపీ పై కూడా అవిశ్వాస తీర్మానానికి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి పట్టు పట్టి గత నెల 25వ తేదీన ఆదోని సబ్ కలెక్టర్కు తన పార్టీకి చెందిన ఎంపీటీసీలతో దాదాపు 19 మందితో సంతకాలు కూడిన లెటర్ ను అందించడంతో అధికారులు ఈనెల 22న అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. అవిశ్వాస తీర్మానానికి ముందే అనేక రకాలుగా ఎంపీపీ ప్రయత్నం చేసినప్పటికీ ఎంపీపీ ప్రయత్నాలు మాత్రం ఫలించలేదని చెప్పవచ్చు. దీంతో ఈనెల 22న అంటే బుధవారం ఉదయం అవిశ్వాస తీర్మానానికి అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. కానీ నేడు జరిగే అవిశ్వాస తీర్మానానికి ముందే వైసీపీ ఎంపీటీసీలు కొంతమంది డబ్బుకు అమ్ముడుపోయి మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి షాక్ ఇచ్చారని తెలుస్తుంది. మరీ ముఖ్యంగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అత్యంత సన్నితుడైన బైచిగేరి ఎంపీటీసీ నాగభూషణం రెడ్డి కూడా చేతులెత్తేసినట్లు విశ్వాసనీయ సమాచారం మేరకు తెలుస్తుంది. అదే బాటలో మరో ఇద్దరు ఎంపిటిసిలు కూడా ఉన్నట్లు షాక్ ఇచ్చారని తెలుస్తుంది.దీంతో అవిశ్వాసం తీర్మానం నెగ్గుతామన్న మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి కు షాక్ తగిలిందని చెప్పవచ్చు. ఏది ఏమైనప్పటికీ బుధవారం జరిగే ఎంపీపీ అవిశ్వాస తీర్మానానికి మెజార్టీ ఎంపిటిసిల హాజరవుతారో? లేక నమ్మిన పార్టీకి ద్రోహం చేస్తారో?వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## తిరుమల తరువాత తిరుమలలా వాడపల్లి వైభవం..

**లక్షలాదిగా భక్తులు తరలివస్తున్న వాడపల్లి అభివృద్ధికి చేయూతనందించండి.....**

**దేవాదాయశాఖామంత్రి ఆనంతో చర్చించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విజ్ఞప్తి....**

**పలు అభివృద్ధి పనులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు....**



**తాడేపల్లి చీఫ్ బ్యూరో అక్టోబర్ 21నంది పత్రిక** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి అవసరమైన పనులు మంజూరు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. మంగళవారం తాడేపల్లి లోని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి క్యాంప్ ఆఫీసులో ఆయనను కలుసుకొని పలు అంశాలపై చర్చించారు. తిరుమల తరువాత తిరుమలలా వాడపల్లి అభివృద్ధి చెందుతుందని ఆయన మంత్రి ఆనంకు తెలియజేశారు. ఏడు శనివారాల వెంకన్న దర్శనంతో ఆలయం శనివారం ఇల వైకుంఠాన్ని తలపిస్తుందని తెలిపారు. ఈ మధ్య ముగిసిన 13వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి ఆయనకు వివరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్న విషయాన్ని తెలియజేశారు. శనివారంతో పాటు మిగిలిన రోజుల్లోనూ భక్తుల రద్దీ అధికంగా ఉంటుందన్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వెల్లువలా తరలివస్తున్న భక్తుల సౌకర్యార్థం ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు, వాడపల్లిలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరంఉందన్నారు.ఇందుకోసం దేవాదాయ శాఖ నుంచి అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. వాడపల్లి ఆలయ విశిష్టతను పురస్కరించుకొని స్వామివారి దర్శనం చేసుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయనకు ఆహ్వానం పలికారు. స్వామి వారి ప్రసాదం ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు,ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరావు, మైగపుల గురవయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులు, ల్యాబ్‌లు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి





## బద్వేల్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి హెచ్చరిక

**బద్వేల్, అక్టోబర్ 21 (నంది పత్రిక )** ప్రతి ప్రైవేట్ హాస్పిటల్, స్కానింగ్ సెంటర్, ప్రైవేట్ డయాగ్నోస్టిక్ సెంటర్ మరియు ల్యాబ్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని బద్వేల్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. మల్లేష్ తెలిపారు.అక్రమంగా అనుమతులు లేకుండా నడుస్తున్న ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని ఇటీవల వార్తలు వెలువడిన నేపథ్యంలో, కడప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు 21-10-2025 తేదీన బద్వేల్‌లోని స్థానిక ఎన్జీ హొమ్‌లో ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లేష్ మాట్లాడుతూ %--% "ప్రతి ప్రైవేట్ హాస్పిటల్, స్కానింగ్ సెంటర్, డయాగ్నోస్టిక్ సెంటర్ మరియు ల్యాబ్‌లు తప్పనిసరిగా తమ రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేసుకోవాలి. అనుమతులు లేకుండా ఆస్పత్రులు లేదా ల్యాబ్‌లు నిర్వహించినట్లయితే, తగిన సమయంలో తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. అలాగే ప్రతి ప్రైవేట్ హాస్పిటల్, ల్యాబ్‌లో ఫీజు వివరాల పట్టికను స్పష్టంగా డిస్ప్లే చేయడం తప్పనిసరి అని తెలిపారు. ఆస్పత్రుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవడం, పొల్యూషన్ కంట్రోల్ సర్టిఫికేట్, ఫైర్ ఎన్‌ఓసీ కలిగి ఉండటం కూడా ప్రతి ఆస్పత్రి, ల్యాబ్ యొక్క బాధ్యత అని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి, సంక్రమణ మరియు అసంక్రమణ వ్యాధులను నియంత్రించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలి అని ఆయన సూచించారు. అనవసరమైన సి-సెక్షన్ డెలివరీలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని పేర్కొన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. "ఆడపిల్లను రక్షిద్దాం, ఆడపిల్లను చదివిద్దాం" నినాదాన్ని అందరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ, ఆరోగ్య నిబంధనల ఉల్లంఘన జరిగితే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. హాస్పిటల్ పరిశుభ్రత, వ్యర్థాల సక్రమ నిర్వహణ, రోగులకు భద్రత కల్పించడం ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రధాన కర్తవ్యం అని చెప్పారు. పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శరత్ చంద్ర, హెల్త్ సూపర్వైజర్లు వెంకటేశ్వర్లు, వీరాంజనేయులు, శివగంగరాజు తదితరులు కూడా పాల్గొన్నారు. అలాగే బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు ఈ సమావేశంలో హాజరై తమ సూచనలు తెలిపారు.


## కలసపాడు ఎస్పీజీ పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు ఆలయ 138వ వార్షికోత్సవం ఏర్పాట్లపై సర్వసభ్య సమావేశం



**కలసపాడు, అక్టోబర్ 21 ( నంది పత్రిక):** పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు ఆలయ 138వ వార్షికోత్సవ (తిరునాళ్ళు) వేడుకలు డిసెంబర్ 2, 3 తేదీల్లో ఘనంగా జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై సర్వసభ్య సమావేశం చర్చి ఆవరణంలో జరిగింది.డీనరీ చైర్మన్ రెవరెండ్ ఎం. ఆనంద్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో బిషప్ రైట్. రెవరెండ్ కె. సంతోష్ ప్రసన్న రావు, వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ ఎం. రాజేంద్ర బాబు, అసోసియేట్ ట్రెజరర్ రెవరెండ్ బి. సామ్యూల్ బాబు, రెవరెండ్ ఎస్. ఆశిష్ గాబ్రియేల్ బాబు, రెవరెండ్ ఏ. జాన్సన్ విజయ్ కుమార్ బాబు, రెవరెండ్ పి. అనిల్ పాల్ చక్రవర్తి బాబు తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో క్లుప్త దైవ సందేశాన్ని రెవరెండ్ ఏ. జాన్సన్ విజయ్ కుమార్ బాబు అందించారు. ఈ సందర్భంగా బిషప్ రైట్. రెవరెండ్ సంతోష్ ప్రసన్న రావు మాట్లాడుతూ,"138వ ప్రతిష్ట పండుగ దైవ ప్రణాళికతో దేవునికి మహిమకరంగా జరగాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలి" అని సూచించారు.వర్షం వచ్చినా భక్తులు తడవకుండా ఉండేందుకు పెద్ద జర్మన్ టెంట్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రతిష్ట పండుగకు ఇంచార్జిగా రెవరెండ్ ఎం. రాజేంద్ర బాబును నియమించారు. ప్రభుత్వ పర్మిషన్లు, వాహనాల పార్కింగ్, పోలీస్ సెక్యూరిటీ, విద్యుత్, త్రాగునీరు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రచారం, అంగళ్ళు, పెయింటింగ్, స్నానపు గదులు, తలనీలాలు వంటి అంశాలపై చర్చించారు. తలనీలాల వేలంపాట కూడా ఈ సందర్భంగా నిర్వహించారు.గుడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, గుడిప్రతిష్టకు సంబంధించిన పనుల కోసం కన్వీనర్లను నియమించారు. ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు, స్త్రీలమైత్రి సభ్యులు, రెవరెండ్ ఆర్థర్ ఇన్మన్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక.....**నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఏపిఐఐసి జెడ్ఎమ్ ను ఆదేశించారు..మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఏపిఐఐసి ప్రాజెక్టులు, భూసేకరణ అంశాలపై కలెక్టర్ ఏపిఐఐసి, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు...ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు నీటి సరఫరా పైప్ లైన్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న 3 కిలోమీటర్ల ఉన్న భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు... ఎమ్ఎస్ఎంఈ పార్క్ ల ఏర్పాటుకు సంబంధించి అడ్వాన్స్ పొజిషన్ కొరకు గాను ఫైల్ సర్కులేషన్ చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు... డ్రోన్ సిటీ కి సంబంధించి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి పెగ్ మార్కింగ్ చేయాలని కలెక్టర్ ఏపిఐఐసి జెడ్ఎమ్ ను ఆదేశించారు...ఇతర ప్రాజెక్టులకు సంబంధించి కూడా పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఏపిఐఐసి జెడ్ ఎం మధుసూదన్ రెడ్డి, సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



**మద్రిపాడు అక్టోబర్ 21నంది పత్రిక :** గురుపూజోత్సవం సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన నాగినేనిగుంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ మునాఫ్,సింగన పల్లి ఉర్దూ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సబిహా లను నాగినేనిగుంట పాఠశాల నందు జరిగిన కార్యక్రమంలో సహచర ఉపాధ్యాయులు, గ్రామస్తులు,బంధుమిత్రులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-1 తిరుపతయ్య మాట్లాడుతూ ఇరువురు ఉపాధ్యాయులు అత్యున్నత బోధనతో,నాణ్యమైన విద్యను అందిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక రావడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 ధనలక్ష్మి,కదిరినాయుడుపల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు రవీంద్ర,విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ,క్లస్టర్ సెక్రటరీ విజయభాస్కర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రంతు,నాగినేని గుంట పాఠశాల చైర్మన్ హజరత్,మహిమలూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇస్మాయిల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామస్తులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## యాగంటి ఆలయముకు జనరేటర్ ప్రధానం



**బనగానపల్లె అక్టోబరు 21నందిపత్రిక** శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థామునకు సుమారు రూ.5లక్షలు విలువ చేసే 15 కెవి ఎస్కార్ట్స్ జనరేటర్ ను హైదరాబాదు కు చెందిన శ్రీ మాశెట్టి గోపాల్ మంగళవారం స్వామి వారి ఆలయంకు కానుకగా అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందజేయడం జశారు.

# ప్రజలు రాజకీయ సమాధి కట్టేందుకు సిద్ధం

# కేతిరెడ్డి అవినీతి, దౌర్జన్యాలపై బిజెపి ఫైర్





**ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డిపై బిజెపి ఆగ్రహం 2.0కే పరిమితం చేసి ముగిస్తాం!**

**39 రోజుల్లో ఓటమి కేతిరెడ్డిపై ప్రజా వ్యతిరేకతకు నిదర్శనం బిజెపి నాయకులు**

**ప్రజల ఆగ్రహం ముందు వైసీపీ నాయకత్వం నామరూపం లేకుండా పోతుంది.**

**వైసీపీ 2.0తోనే ఢమాల్: 3.0 కలలు కల్లలే!**

**బెదిరింపులకు భయపడేవారు లేరు: వైసీపీకి భవిష్యత్ లేదు, బీజేపీ హెచ్చరిక**

**నా భూమిని దౌర్జన్యంగా కేతిరెడ్డి దోచుకున్నారు బాధితులు బీరే సోమశేఖర్**

**భూదోపిడీ, అక్రమాలు: కేతిరెడ్డి దౌర్జన్యాలపై బాధితుడు బీరే సోమశేఖర్ ఆవేదన**

**ధర్మవరం, చీఫ్ బ్యూరో అక్టోబర్ 21:నంది పత్రిక** నీ బెదిరింపులు దౌర్జన్యాలు అక్రమాలకు చెక్ పెట్టాలనే ప్రజలు గత ఎన్నికలలో గుణపాఠం చెప్పారు.. ఇప్పుడు 3.0 అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నావ్.... మిమ్ములను 2.0 కే పరిమితం చేసి మీకు రాజకీయ సమాధి కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని తెలుసుకోకపోవడం మీ అజ్ఞానానికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పై బిజెపి నాయకులు విరుచుకుపడ్డారు. మంగళవారం స్థానిక ఎన్డీఏ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, తాడిమరి మండల అధ్యక్షులు రామ్మోహన్, పోతుకుంట రాజు, న్యాయవాది చంద్రమౌళి, ముత్యాల గౌడ్, భక్తవత్సల నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ 3.0 అంటూ తనను ఓడించిన ప్రజలపై అధికారం తీర్చుకోవడానికి ఉవ్విళ్లూరుతున్నారని అయితే మీ అవినీతి అక్రమాలు, దౌర్జన్యాలు , దోపిడీలను చూసిన ప్రజలు మిమ్ములను 2.0 కే పరిమితం చేసి రాజకీయ సమాధి చేయడానికి సిద్ధంగా ఉన్నారని విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ నే కాకుండా వ్యాప్తంగా అటు పార్టీ పరంగా, రాజకీయపరంగా గుర్తింపు ఉన్న మంత్రి సత్య కుమార్ యాదవ్ ను సత్య అంటూ సంబోధచడం నీ రాజకీయ అవివేకానికి ఇంతకంటే నిదర్శనమేముందన్నారు. 39 రోజుల్లో నే ఈ ప్రాంతానికే పరిచయం లేని సత్య కుమార్ యాదవ్ నీ పైన పోటీ చేసి గెలవడం చూస్తుంటే నీ పైన ప్రజల్లో ఏ స్థాయిలో వ్యతిరేకత ఉందో ఇంతకంటే నిదర్శనం ఏముందంటూ వారు పేర్కొన్నారు. ప్రజలకు మంచి చేసి అభిమానం పొందాలి కానీ నీలాగా ఓడించిన ప్రజలపై ప్రతీకరం తీసుకోవడానికి మూడోసారి గెలుస్తానని పేర్కొనడం మీ అహంకారానికి ఇంతకంటే నిదర్శనం ఏముందన్నారు. గుడ్ మార్నింగ్ పేరుతో ఎన్ని అక్రమాలకు పాల్పడలేదు... కనిపించిన ఖాళీ స్థలాలన్నీ నొక్కేసావు. ఆర్థికంగా అట్టడుగున ఉన్న నీవు ప్రజల సొమ్మును దోచేసి దాదాపు 5వేల కోట్లకు పడగలెత్తావ్... నీలాంటి అవినీతిపరున్ని మళ్లీ రానిస్తే ధర్మవరం అతలాకుతలమే నన్నారు. భవిష్యత్తులో కూడా ధర్మవరంలో అందులోనూ మీకు భవిష్యత్తు లేదని విషయాన్ని నిర్ధారించుకున్న మీ పార్టీ వారే ధర్మవరం వైసీపీ టికెట్ కోసం ఇప్పటికే పావులు కదుపుతున్నారు విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. బీసీలపై చిన్నచూపు చూడడమే కేతిరెడ్డి నియంతృత్వ ధోరణికి నిదర్శనం అన్నారు. తన పక్కన బీసీలు కూర్చుంటే అవమానకరంగా భావించే కేతిరెడ్డి కి మాట్లాడే హక్కు లేదన్నారు. గత ఐదేళ్లలో కేతిరెడ్డి చేసిన అభివృద్ధి చూస్తే అంతా అవినీతి, అక్రమాలు, భూ దందాలు, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులేనన్నది అందరికీ తెలిసిందే అన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ అవినీతికి తావు లేకుండా ధర్మవరాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని వారు పేర్కొన్నారు. కోట్లాది రూపాయలు నిధులు తీసుకొచ్చి ధర్మవరం అభివృద్ధికి మంత్రి కృషి చేస్తుంటే వాటిని ఓర్వలేక వైసిపి విమర్శలకు దిగడం విచారకరమన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగితనం తగ్గించడం కోసం పెద్ద పెద్ద సాఫ్ట్వేర్ కంపెనీలను సైతం తీసుకొచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తున్న ఘనత సత్యకుమారిదేనన్నారు. అభివృద్ధి చేస్తున్న మంత్రికి అండగా నిలవాల్సింది పోయి విమర్శలు చేయడం వైసిపి దిగజారుడు విధానానికి నిదర్శనమన్నారు. వైసిపి కల్తీ మద్యం తయారు చేయించి వాటిని కూటమి ప్రభుత్వంపై బురద చల్లడానికి ప్రయత్నించడం మీ అధికార ఆకాంక్షకు నిదర్శనమన్నారు.

**నా భూమిని దౌర్జన్యంగా లాక్కొని అక్రమ కేసులు బనాయించారు... బాధితుడు బీరే సోమశేఖర్** బత్తలపల్లి లోని తనకు చెందిన రూ. 20 కోట్లు విలువ చేసే 7 ఎకరాల భూమిని కేతిరెడ్డి, ఆయన అనుచరులు దౌర్జన్యంగా లాక్కున్నారని బాధితుడు బీరే సోమశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేతిరెడ్డికి ఆయన అనుచరులకు నా గోడు,మా కుటుంబసభ్యుల గోడు తగిలే గత ఎన్నికలలో ఘోరమైన ఓటమిని చవిసూరన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే గుణపాఠం తప్పదని ఆయన జ్యోస్యం చెప్పారు. కేతిరెడ్డి నా భూమి కాజేయలేదని చెబితే బహిరంగ చర్చ కు సిద్ధమని సవాల్ విసిరారు.ఆఖరుకు స్మశాన స్థలాన్ని దోచుకున్న నిన్ను ఆదరించడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు.

# 4. 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణకు

# పటిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్ళాలి



**ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఏ ఒక్క రైతు ఇబ్బందులు పడకూడదు**

**గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని చిన్న పొరపాటుకు కూడా తావులేకుండా చూడాలి**

**పెదపాడు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ ...**

**ఏలూరు/ పెదపాడు,చీఫ్ బ్యూరో అక్టోబరు 21:నంది పత్రిక** పెదపాడు మండలం వట్లూరు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, సత్యకృష? మోడ్రన్ ర్రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్లును మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం జల్లెడ, ధాన్యం నాణ్యత, గోనె సంచులు, తేమ శాతం కొలిచే యంత్రాన్ని, డిజిటల్ వెయింగు స్కేల్ (తూనిక యంత్రాలు) ను పరిశీలించి, పనిచేసే విధానాన్ని స్వయంగా పరిశీలించి కొన్ని వివరాలను జిల్లా జాయింటు కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైసుమిల్లుకి వెళ్ళి మిల్లులో మిషనరీ డ్రయ్యర్లు , ధాన్యం నుండి బియ్యం తయారయ్యే యంత్రాలను స్వయంగా పరిశీలించారు.

రైసుమిల్లు యజమాని ఆళ్ల సతీష్ చౌదరి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు జిల్లాలో సుమారు 105 రైసు మిల్లులు ఉన్నాయని, అందరూ ధాన్యం కొనుగోలులో రైతు సోదరులకు మా సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి మరింత వేగవంతం చేసి ఏలూరు జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచేలా రైసు మిల్లర్స్ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగాజిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ జిల్లాలో 4 లక్షల 50 వేలు మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణకు లక్ష్యం కాగా అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళు తున్నామన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియకు పక్కా ఏర్పాట్లు చేశామని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని చిన్నచిన్న పొరపాట్లు ఏమైనా ఉంటే సరి చేసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్రతీ రోజు ధాన్యం కొనుగోలు చేసిన వివరాలు



నోటీసు బోర్డులో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. . రైతులకు నుండి ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే వారి ఖాతాకు నగదు జమ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలని, ధాన్యం సేకరణ, మిల్లులకు తరలింపు, రైతులకు డబ్బుల చెల్లింపు విషయంలో అన్నదాతలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. . ఆరుగాలం శ్రమించి ధాన్యం పండించే రైతన్నలకు ఏటువంటి ఇబ్బందులు కలగనీయమని వద్దని సూచించామన్నారు. ధాన్యం సేకరణలో రైతుల ఇబ్బందులు సమస్యలను తెలుసుకునేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కంట్రోల్ రూమ్ నెంబరు: 7702003584, ఏలూరు జిల్లా టోల్ ఫ్రీ నెంబరు 18004256453 రైతులు తమ సమస్యలు, సూచనలు తెలియజేయాలని జిల్లా జాయింటు కలెక్టరు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డియస్ వో విలియమ్స్, సివిల్ సప్లై జిల్లా మేనేజరు పి.శివరామమూర్తి, జిల్లా వ్యవసాయ శాఖ జేడి షేక్ హబీబ్ భాషా, డిసివో ఆరిమిల్లి శ్రీనివాసు, తహశీల్దారు ఏ.కృష?జ్యోతి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఇ.అనిల్ కుమారి, టెక్నికల్ అసిస్టెంట్లు, రెవిన్యూ, సచివాలయ ఉద్యోగులు, రైతులు,పాల్గొన్నారు. .

## డి. ఎ జి. ఓ ను తక్షణం సవరించాలి

**యూటీఎఫ్ సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్**

**ప్యాపిలి, అక్టోబర్ 21.** ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయంగా రావలసిన పెండింగ్ లో ఉన్న 4 డి ఏ లు ఇస్తారని ఎంతో ఆశగా ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదురుచూస్తుంటే, మొన్నటి చర్చల్లో ఉదయం నుండి రాత్రి వరకు సాక్షాత్తు సీఎం తో చర్చించినా కేవలం ఒక్క డి ఏ ఇవ్వడం..ఉద్యోగ ఉపాధ్యాయులను తీవ్రంగా మోసం చేయడమేనని, అంతేకాకుండా ఇచ్చిన జీవో లో గతంలో ఎప్పుడూ లేని విధంగా డి ఏ అరియర్స్ ను ఉద్యోగి పదవీ విరమణ అనంతరం ఇస్తామని చెప్పడం అత్యంత దారుణమని అన్నారు. అలాగే తక్షణమే డి ఏ కు సంబంధించిన జీవో లు 60 మరియు 61 లను రద్దు చేసి వాటి స్థానంలో కొత్త జీవో లు విడుదల చేయాలని యూటీఎఫ్ సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్ డిమాండ్ చేశారు.అనంతరం ప్యాపిలి మండలానికి కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులను వారి పాఠశాలలకు వెళ్లి యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ఎన్ ఎమ్ ఎమ్ ఎస్ కి ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు యూటీఎఫ్ తరఫున క్లిష్టమైన అంశానికి సంబంధించి స్టడీ మెటీరియల్ ను ఉచితంగా జలదుర్గం ఉన్నత పాఠశాల, రాచర్ల ఉన్నత పాఠశాల మరియు బూరుగుల ఉన్నత పాఠశాలలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,యూటీఎఫ్ ప్యాపిలి మండల గౌరవాధ్యక్షులు శేషయ్య,యూటీఎఫ్ నాయకులు సర్వజ్ఞ మూర్తి,మండల అధ్యక్షులు రమేష్ నాయుడు,అమీర్ బాషా,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజ శాంతి – పోలీస్ త్యాగం.

**– అమరవీరులకు ఘన నివాళులు.**

**– పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహణ**



**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 21 నంది పత్రిక** తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం మంగళవారం ఉదయం తిరుపతిలోని ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ముఖ్య అతిథిగా, జిల్లా ఎస్పీ యల్. సుబ్బరాయుడు, అధ్యక్షత వహించారు. పోలీస్ అధికారులతోపాటు జిల్లాలో విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు, అధికారులు, మీడియా ప్రతినిధులు, మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమరవీరుల స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ భద్రత, ప్రజా శాంతి కోసం విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా "అమరవీరుల జాబితా"ను చదివి వినిపించి, రెండు నిమిషాల మౌనం పాటించి వారికి గౌరవ నివాళులు అర్పించారు.జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, మాట్లాడుతూ "పోలీస్ సిబ్బంది మన సమాజ భద్రతకు రక్షణ కవచం లాంటివారు. వారు కుటుంబం, వ్యక్తిగత జీవితం పక్కనపెట్టి ప్రజల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. దేశ సేవలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం. వారి సేవలు, నిబద్ధత భవిష్యత్ తరాలకు సూర్తిదాయకంగా నిలుస్తాయి. ఇలాంటి అమరుల కుటుంబాలకు సమాజం ఎల్లప్పుడూ అండగా నిలవాలి," అని పేర్కొన్నారు. – జిల్లా ఎస్పీ యల్. సుబ్బరాయుడు, మాట్లాడుతూ %--%ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం ద్వారా దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ సిబ్బందిని స్మరించుకుంటాము. గత సంవత్సరం అక్టోబర్ 21, 2024 నుండి అక్టోబర్ 20, 2025 వరకు దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, రాష్ట్రంలో 5 మంది పోలీసులు వీరమరణం పొందారు. వీరందరికీ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు విధి నిర్వహణలో అశువులు బాసిన 25 మంది పోలీస్ సిబ్బంది త్యాగం చిరస్మరణీయం. పోలీస్ శాఖ సిబ్బంది సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు పరుస్తున్నామని, ప్రతి సిబ్బంది కుటుంబం సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు."

**అమరుల కుటుంబ సభ్యులకు సన్మానం.** ఈ కార్యక్రమంలో అమరులైన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, మరియు జిల్లా ఎస్పీ యల్. సుబ్బరాయుడు, సన్మానించారు. ప్రతి కుటుంబ సభ్యునికి సాలువ కత్తి, మేమంటోలు ప్రధానం చేసి, వారిని సత్కరించారు. పోలీస్ సిబ్బంది త్యాగం వ్యర్థం కాదని, వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అధికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు (పరిపాలన) రవి మనోహరాచారి (శాంతిభద్రతలు) నాగభూషణరావు (నేర విభాగం) మరియు ఇంటిలిజెన్స్ కాదనపు ఎస్పీలు జిల్లా పోలీస్ అధికారులు, సివిల్ అధికారులు, పోలీస్ సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో జిల్లా ఎస్పీ గారు "పోలీస్ అమరవీరులకు జోహార్లు %--% జైహింద్!" అంటూ ముగించారు.

# ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా మహాసభ లను జయప్రదం చేయండి



**పాములపాడు అక్టోబర్ 21 (నంది పత్రిక)-:** ఏపీ రజక వృత్తిదారుల సంఘం నంద్యాల జిల్లా ముఖ్య నాయకుల సమావేశం పాములపాడు లో జరిగింది, పాములపాడు రజక కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 23వ తారీకు గురువారం ఉదయం 10 గంటలకు నంద్యాల పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ లో ఉండే టీ నరసింహయ్య కార్యాలయంలో ప్రథమ జిల్లా మహాసభ జరుగుతుందని ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ సాధారణ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలు రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామని, రజక అభివృద్ధి- సంక్షేమ కార్పోరేషన్ ద్వారా బడ్జెట్లో కేటాయించిన నిధులను రజకుల అభివృద్ధికి ఖర్చు చేస్తామని, ఆదరణ 3 పథకం ద్వారా రజకులకు ఆధునిక పనిముట్లు అందజేస్తామని, 50 సంవత్సరాలు వయసు పూర్తయిన ప్రతి రజక వృత్తిదారునికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేస్తామని ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న హామీలను అమలు జరపాలని జరిపే ఆందోళన కార్యక్రమాల జయప్రదం చేయాలి ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల నరసింహయ్య కార్యాలయం నందు కరపత్రమును ఆవిష్కరించి వృత్తిదారులందురు హాజరుకావాలని వారు కోరారు కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కాలం పూర్తయినప్పటికీ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న హామీలను అమలు జరపకా పోగా మంత్రులతో కమిటీ ఏర్పాటు చేసి కాలయాపన చేస్తున్నదని, ఈ సందర్భంగా రజక ఉద్యోగ వృత్తిదార, కార్మిక సోదరులందరినీ సంఘటితపరిచి చైతన్యం కలిగించుటకు జిల్లా మహాసభ ఎన్జీవోస్ కాలనీ టి. నరసింహయ్య భవనంలో గురువారం 23-10-25 ఉదయం 10 గంటలకు జరిగే ప్రథమ జిల్లా మహాసభలను జయప్రదం చేయనని రజకుల సమస్యల పరిష్కారం కొరకు ఐక్య పోరాటాలు నిర్వహించ వలసిన అవసరం ఉన్నదని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు రామకృష? మరియు మండల మాజీ అధ్యక్షుడు ధర్మయ మండల ఉపాధ్యక్షుడు జూపల్లి రాజు మండల కోశాధికారి జూపల్లి మద్దిలేటి మండల ట్రెజరీ నటరాజ్ మండల కమిటీ సభ్యులు జూపల్లి లింగస్వామి జూపల్లి వెంకటేశ్వర్లు జూపల్లి లింగస్వామి జూపల్లి తిమ్మయ్య పుల్లయ్య శ్రీశైల కమిటీ సభ్యుడు కడుమూరు గోపాల్ లక్ష్మీదేవి అచ్చమ్మ సునీత సుహాసిని కార్యక్రమంలో పాల్గొన్నారు మహాసభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం భాస్కరయ్య గారు రాష్ట్ర అధ్యక్షుడు సి.గురుశేఖర్ గారు హాజరవుతున్నారని వారు తెలియజేశారు లి

## క్రీడాకారులకు పోటీలు మరియు ప్రతిభావంతుల ఎంపి

**పాములపాడు అక్టోబర్ 21 (నంది పత్రిక)-:** స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ పాములపాడు నందు 22/ 10 /2025వ తేదీ నాడు ఉదయం 9 గంటలకు మండలము లోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు యాజమాన్య పాఠశాలల, క్రీడాకారులకు పాములపాడు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్ జి ఎఫ్) వారి ఆధ్వర్యంలో వివిధ రకాల క్రీడల్లో పోటీలు నిర్వహించబడును . కోకో , కబ్బడి, చెస్, యోగా, షటిల్ బ్యాట్ మింటన్, మరియు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించి ప్రతిభావంతులైనటువంటి క్రీడాకారులను ఆత్మకూరు డివిజన్ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయబడును. కావున పోటీల్లో పాల్గొనే పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు లు మరియు పిడిలకు తెలియజేయడమేమనగా పోటీల్లో పాల్గొనే విద్యార్థుల క్రీడా లిస్టును మరియు మిడ్ డే మీల్స్ సంబంధించిన ఫారమ్స్ ను మీవెంట తీసుకు రావాలని మండల విద్యాధికారి బాలాజీ నాయక్ పేర్కొన్నారు

## కార్తీక మాస ఉత్సవాలకు జిల్లా కలెక్టర్కు ఆహ్వానం



**బనగానపల్లె అక్టోబర్ 21 నంది పత్రిక** అక్టోబర్ 22 నుండి నవంబర్ 20వ తేదీ వరకు యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో ఈ నెల 22 నుండి జరగనున్న కార్తీక మాస ఉత్సవాలలో పాల్గొనవలెనని ఆలయ కార్యనిర్వాహణాధికారి పాండురంగారెడ్డి యాగంటి పల్లె ఉప సర్పంచ్ బండి మౌళిశ్వర్ రెడ్డి లు మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా కు ఆహ్వాన పత్రికను అందజేశారు

# పోలీసు అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులు అర్పించిన ...







**రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ , జాయింట్ కలెక్టర్ నూరల్ కమర్ ఐఏయస్ ,**

**విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం . దేశ, రాష్ట్ర శాంతి భద్రతల పరిరక్షణలో (01.09.2024 నుండి 31.08.2025) ప్రాణ త్యాగాలు చేసి అమరులైన 191 మంది పోలీసులకు ఘన నివాళి .**

కర్నూలు నంది పత్రిక..... విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం మన భాధ్యత , వారు చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ , జాయింట్ కలెక్టర్ నూరల్ కమర్ ఐఏయస్ లు అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సంధర్భంగా మంగళవారం స్ధానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పెరేడ్ నిర్వహించారు.రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి , జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్ స్మృతి పరేడ్ కు హాజరై, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం జరుగుతుందన్నారన్నారు. 01.09.2024 నుండి 31.08.2025 నాటికి భారత దేశ వ్యాప్తంగా 191 మంది పోలీసులు వీరమరణం పొందారన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో ఈ సంవత్సరం 5 మంది ప్రాణ త్యాగాలు చేశారన్నారు. విధి నిర్వహణలో ఎంతో మంది పోలీసులు కుటుంబాలకు దూరంగా ఉంటూ వారు చేసే ప్రాణా త్యాగాలు మన గుండెల్లో నిలిచిపోతాయన్నారు. పోలీసులు శాంతిభద్రతలు కాపాడుతూ, నిజాయితీగా పని చేస్తూ , నేరాలు జరగకుండా, ప్రజలకు రక్షణ గా నిలుస్తున్నారన్నారు దేశంలో, మన రాష్ట్ర ప్రభుత్వ%శీ% పోలీసింగ్ లో ఎన్నో మార్పులు తీసుకొచ్చిందన్నారు. పోలీసులు నూతన టెక్నాలజీతో ముందుకు వెళుతున్నారన్నారు. అమరవీరుల త్యాగాలను ఎప్పటికి మరచిపోలేమన్నారు .జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ కబర్థి మాట్లాడుతూ...దేశం లో ఆగస్టు 15 , జనవరి 26 లను ఆ రెండు రోజులను అందరూ ఏ విధంగా గుర్తుంచుకుంటారో అక్టోబర్ 21 వ తేదీని పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం గా గుర్తుంచుకో వాలన్నారు. విధి నిర్వహణలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోవడం అంతకంటే ఏ త్యాగం లేదన్నారు. ఏ సంఘటన జరిగినా గుర్తుకొచ్చేది మొదటగా పోలీసులే అని , రోడ్డు ప్రమాదాలు, ఫైర్, ఏదైనా ప్రాణ నష్టం జరిగినప్పుడు వెంటనే స్పందించేది పోలీసులేనన్నారు. మానవ జీవనంలో పోలీసు వ్యవస్థ ఒక భాగంగా మారిందన్నారు.పోలీసుల అమరవీరుల త్యాగాలను గుర్తుంచుకోవడం మన బాధ్యత అన్నారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ...1959 సంవత్సరం అక్టోబరు 21 వ తేదీన భారత్ – చైనా సరిహద్దు లధఖ్లోని హాట్ స్ప్రింగ్ వద్ద పోలీసు పెట్రోలింగ్ పహారాలో ఉన్నటువంటి 10 మంది సిఆర్పిఎఫ్ జవానుల పై శత్రువులు దాడి చేయగా, ధైర్యసాహసాలతో వారి పై ప్రతి దాడి చేస్తూ పోరాడి వీరమరణం పొందారన్నారు.స్వాతంత్ర్యం తరువాత దేశభద్రత కోసం పోలీసులు ప్రాణాలు అర్పించిన మొట్టమొదటి సంఘటన అన్నారు.దేశ భద్రతకు సరిహద్దుల్లో ఆర్మీ జవాన్లు ఎక్కువగా ప్రాణ త్యాగాలు చేస్తున్నారన్నారు. దేశ, రాష్ట్ర అంతర్గత శాంతి భద్రత , కమ్యూనలిజం, నక్సలిజంకు వ్యతిరేకంగా పోరాడుతూ రాత్రి, పగలు విధి నిర్వహణలో ఏపీ , సెంట్రల్ , గ్రేహౌండ్స్ పోలీసులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. దేశ వ్యాప్తంగా అమరవీరుల దినోత్సం ను ఈ రోజు జరుపుకుంటూ అమరవీరులకు శ్రద్ధాంజలి నిర్వహిస్తున్నామన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటున్నామన్నారు.అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించడం మరియు వారి కష్టాలకు అండగా నిలబడుతున్నామన్నారు. దేశ రక్షణ , శాంతిభద్రతలు కాపాడడంలో పోలీసుల ప్రాణ త్యాగాల సేవలు ఎంతో అమోఘమైనవన్నారు. జాయింట్ కలెక్టర్ నూరల్ కమర్ ఐఏయస్ మాట్లాడుతూ...అన్ని వ్యవస్థల కంటే పోలీసు వ్యవస్థలో పని చేయడం చాలా కష్టతరమన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్యలు, వివిఐపిలు, ఉత్సవాలు, పండుగలు, వివిధ రకాల బందోబస్తులు నిర్వహిస్తుంటారన్నారు. ప్రజల, ధన, మాన , ప్రాణాలను కాపాడడంలో ఎటువంటి సంకోచం లేకుండా పోలీసులు ముందుకు వెళతారన్నారు. అమరులైన పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకోవడం, అమరులకు నివాళు లు అర్పించడం మనందరి భాధ్యత అన్నారు. అనంతరం దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన 191 మంది పోలీసుల పేర్లను అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా చదివి వినిపించారు. వారందరికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, నివాళులర్పించి 2 నిమిషాల పాటు మౌనం పాటించారు.అమర వీరుల (యుడి వెంకటేశ్వర్లు, అబ్దుల్ కరీం, కె. రాముడు) కుటుంబాల వారిని శాలువ, పూల మాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తి పాటి నాగరాజు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ ఎం. మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, క ృష?మోహన్, డిఎస్పీలు బాబు ప్రసాద్ , ఉపేంద్రబాబు, పోలీసు వేల్ఫేర్ డాక్టర్ శ్రీమతి స్రవంతి గారు, సిఐలు, ఆర్ ఐలు, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు,ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది, పోలీసు అమరవీరుల కుటుంబాల వారు పాల్గొన్నారు.



## శ్రీరాముడి ఔదార్యం యావత్ప్రపంచానికి ఆదర్శం

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే





జూపాడుబంగ్లా. అక్టోబర్ 21. (నంది పత్రిక ):శ్రీరాముడి ఔదార్యం యావత్ప్రపంచానికి ఆదర్శమని, శ్రీరాముడు చూపించిన కరుణ, దాత ృత్వం, క్షమాగుణం, అసూయ లేనితనం, సకల ప్రాణుల హితాన్నికోరే గుణం, మానవులపైనే కాక పశుపక్షాదులపై దయ కలిగి ఉండడం, ఇతరులు చేసిన ఉపకారాన్ని గుర్తించడం మొదలైన గుణాలు మానవజాతి మనుగడకు అవసరమైన గుణాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, జూపాడుబంగ్లా మండలం, తూడిచెర్ల గ్రామంలోని శ్రీ రామాలయం నందు ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రారంభో ఉపన్యాసం చేశారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, ధర్మప్రచారకులు జయదేవానంద స్వామి శ్రీమద్రామాయణంపై చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండు బాల మద్దిలేటి, పారిశ్రమికవేత్త బి.పద్మనాభయ్య, తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు పి. రామచంద్రుడు, డి. సుధాకర్, ఎన్. రాముడు, బాలక ృష?, ఉప సర్పంచ్ కె.చెన్నారెడ్డి, కెగోపాల్ రెడ్డి, డి. చిన్న నరసిహులు, కుమ్మరి మధుతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అమావాస్య కావడం వల్ల భక్తాదులందరికి భక్ష భోజనాలు ఏర్పాటు చేశారు.

## ప్రభుత్వం దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

### ఖాళీలను భర్తీ చేయకపోతే ధర్నాకు సిద్ధం



బనగానపల్లె అక్టోబర్ 21 నంది పత్రిక రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వేలాది దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని నంద్యాల జిల్లా దివ్యాంగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అందరం దేవరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన బనగానపల్లెలో ఎంపీడీవో వీరాంజనేయ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన దివ్యాంగులకు బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయడంలో మొండి చేయి ఎదురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు గత 15 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న దివ్యంగుల బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా దివ్యాంగులను మనోవేదనకు గురి చేస్తున్నాయని అన్నారు. కేవలము డిసెంబర్ మూడో తేదీ వికలాంగుల దినోత్సవం రోజున మాత్రమే అధికారంలో ఉన్న పార్టీలు వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టుల గురించి వికలాంగుల సంక్షేమం గురించి మాట్లాడుతాయని తర్వాత వికలాంగుల సంక్షేమం గురించి వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాల గురించి మాట్లాడడం మానేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వేలాదిగా దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయకపోతే నవంబర్ 10వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు సిద్ధపడుతున్నట్లు దేవరాజు పేర్కొన్నారు.

## జిల్లాలో తొలి ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రం అక్టోబర్ 27న తాడేపల్లిగూడెంలో ప్రారంభం...

**ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి. రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్, రెవిన్యూ డివిజనల్ కార్యాలయాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.**



భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 21నంది పత్రిక కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నుండి రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులతో ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 27వ తేదీన తాడేపల్లిగూడెంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ధాన్యం సేకరణ ప్రారంభం కానున్న ద ృష్ట్యా సంబంధిత అధికారులు సత్వరమే ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. రైతు సేవా కేంద్రాలలో 50 శాతం గోనె సంచులు సిద్ధం చేయాలన్నారు. మండల స్థాయిలో రైతులు, మిల్లర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరణకు సంబంధించి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో గన్నీస్ రిజిస్ట్రేషన్లను ప్రారంభించి రైతులకు ఇస్తున్న సంచుల వివరాలు నమోదు చేయాలన్నారు. రైతులకు తప్ప దళారులకు ఎవరికైనా గోని సంచులు ఇచ్చినట్లు తెలిస్తే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈసారి రైతులు అవసరమైతే వారి సొంత వాహనంలో ధాన్యాన్ని రైతు సేవా కేంద్రానికి తరలించుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ధాన్యం సేకరణ సమయంలో రైతుల సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలలో కూడా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు ఏర్పాటు చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు సందరరేగా రైతులకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి తమకు నివేదిక పంపించాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అనంతరం జిల్లాలో యూరియా నిల్వలు, రాబోయే మూడు నెలల కాలంలో అవసరమయ్యే ఎరువులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఫెర్టిలైజర్ షాపును తనిఖీ చేసి స్టాక్ వివరాలు, అమ్మకం వివరాలు అన్నీ సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించాలని ఆదేశించారు. స్టాకుకు, అమ్మకాలకు సంబంధించి ఎటువంటి వ్యత్యాసాలు ఉన్నా కేసులు నమోదు చేయాలన్నారు. ప్రతి మండలంలో ప్రతినెల రైతులకు ఎంత మేరకు యూరియా అవసరం ఉంటుందో నివేదికను సమర్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఫెర్టిలైజర్స్ హెూల్ సేల్ డీలర్స్, రిటైలర్స్ తో జిల్లాస్థాయి, మండల స్థాయి ఫెర్టిలైజర్స్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి యూరియా పై అవగాహన కల్పించాలన్నారు. యూరియా ఆక్వా సాగుకు వినియోగించుకోకుండా తహసిల్దార్లు పర్యవేక్షించాలన్నారు. రైతులు తమ అవసరాలకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని, అవసరం లేకపోయినా కొనుగోలు చేసి నిల్వ చేయకూడదన్నారు. జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఏమైనా సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ కు తెలియజేసి పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ గూగుల్ మీట్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, డీఎస్ఓ ఎన్.సరోజ, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ ఎండి ఇబ్రహీం, జిల్లా సహకార శాఖ అధికారి మురళీక ృష?, ఏ ఎస్ ఓ ఎం.రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మిశ్రమ పంటలు ప్రోత్సహించాలి

### పంట నష్ట నివారణ చర్యలు తీసుకోవాలి

### వలసల నివారణకు చర్యలు తీసుకోవాలి

### వ్యవసాయ అనుబంధ శాఖల సమావేశంలో

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

కర్నూలు , నంది పత్రిక.......జిల్లాలో మిశ్రమ పంటలను ప్రోత్సహించాలని , పంట నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని , వలసలు నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అనుబంధ శాఖల సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంకాలం కలెక్టరేట్ మినీ కానారేన్స్ హాల్ లో వ్యవసాయ అనుబంధ శాఖల సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి నిర్వహించి సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ...జిల్లాలో ఉల్లి ,టమోటా ,పత్తి ,మిరప ,శనగ మొదలగు పంటలను ఈ సంవత్సరం ఖరీఫ్ మరియు రబీలో ఎంత విస్తీర?ంలో సాగు చేశారు , ఒక ఎకరా కు ఎంత దిగుబడి వస్తుంది , రైతుకు ఎంత ఖర్చు అవుతుంది , గిట్టుబాటు ధర ఎంత వస్తుంది , ఏ విధంగా పంట నష్టం జరుగుతుంది పంట నష్ట కు నివారణ చర్యలు , పంటలు నిల్వ చేసుకోవడానికి అవసరమైన గిడ్డంగులు ఏర్పాటు , వాతావరణ పరిస్థితులు మొదలగు విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు , ఈ సందరరేగా మిశ్రమ పంటలు వేసే విధంగా రైతులను ప్రోత్సహించే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులను నిరి?త సమయంలోనే పంటలు వేసుకునే విధంగా అవగాహన పరచాలని , పంట మార్పిడి , మిశ్రమ పంటలు వేయడం వల్ల రైతులు నష్టపోరన్న విషయాన్ని వారికి ఆదర్శ రైతులు , రైతు సేవా కేంద్రాలు మరియు ఎఫ్.పి.ఓ ల ద్వారా తెలియజేసి వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి పంటకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునే విధంగా చర్యలు సిద్ధం చేసుకుని ఉండాలని అధిక వర్షాల వలన మరియు వర్షాభావం వలన జాగ్రత్తలు పాటించి ఎటువంటి పరిస్థితుల్లోనూ పంట నష్టాలు జరగకూడదని రైతులకు గిట్టుబాటు ధరలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఉల్లి ప్రాసెసింగ్ మరియు టమాటో ప్రాసెసింగ్ యూనిట్లను పెంచే చర్యలు తీసుకోవాలని , స్వయం సహాయక సంఘాల మహిళలకు మరియు రైతులకు మేకలు , గొర్రెలు , గేదల కు రుణ సౌకర్యం కల్పించి , పాల ఉత్పత్తి జరిగే లాగా చర్యలు తీసుకొని వాటి ద్వారా వారికి ఆదాయం సమకూర్చే చర్యలు తీసుకోవాలని ఆ విధంగా చేయడం వలన వారిని వలసలకు పోకుండా ఆపాలని , వారి పిల్లల చదువులు ఆగిపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డి ఆర్ డి ఎ పిడి రమణారెడ్డి , డ్వామా పీడీ వెంకటరమణయ్య , పశుసంవర్ధక శాఖ జెడి శ్రీనివాసులు హార్టికల్చర్ ఏడి రాజ క ృషా?రెడ్డి , సెరికల్చర్ ఏడి ఆంజనేయులు , మార్క్ఫెడ్ డిఎం గద్వాల రాజు , మార్కెట్ యార్డ్ ఏడి నారాయణమూర్తి , ఫిషరీస్ డిడి రంగనాథరావు , అగ్రికల్చర్ ఏడి రాజశేఖర్ , నాబార్డ్ మేనేజర్ సుబ్బారెడ్డి , ఎల్డియం రామచంద్ర రావు మొదలగువారు పాల్గొన్నారు.



# మొక్క జొన్న రైతులను ఆదుకోవాలి.

### ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

బేతంచెర్ల అక్టోబర్ 21 ( నంది పత్రిక.) మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని 23 న జరుగు ధర్నాను జయప్రదం చేయండి. -ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి లంక సుబ్బరాయుడు మండల అధ్యక్షులు చల్లా మద్దిలేటి స్వామి. మొక్కజొన్న రైతుల సమస్యలను పరిష్కరించి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. లంకా సుబ్బారాయుడు, మండల అధ్యక్షులు చల్ల మద్దిలేటి స్వామి కోరారు. మండల కేంద్రంలోని స్థానిక కార్యాలయం నందు రైతు సంఘం మండల అధ్యక్షులు చల్లా మద్దిలేటి స్వామి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా అభివ ృద్ధి అనావ ృష్టి వల్ల వ్యవసాయ రంగంలో రైతులు తీవ్రమైన నష్టాలకు గురి అయిన ఆవేదం తెలిపారు. వరి మొక్కజొన్న సోయాబీన్స్ మినుములు ఉల్లి పచ్చిమిర్చి కంది తదితర పంటలు వేసి దిగుబడి కోసం 30 వేల రూపాయల నుండి లక్ష రూపాయల దాకా అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన ప్రక ృతి రైతులపై కన్నీరు చేయడంతో ఒక బస్తాకు వెయ్యి రూపాయలు నష్టానికి అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. మొక్కజొన్న పంట 1700 రూపాయల నుండి 2000 రూపాయల లోపు ధనకు అమ్ముకొని రైతులు నష్టపోయారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని వారు అన్నారు. కనుక అన్ని మండల కేంద్రాలలో రైతులు పండించిన పంటలకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, చట్టం ప్రకారం మద్దతు ధర ప్రకటించిన క్వింటాలకు 200400 ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు కోరారు. మొక్కజొన్న పంటలు ఆరబోసుకున్న రైతులకు ప్రభుత్వం తార్పాలిన్స్ ఉచితంగా ఇచ్చి ఈ క్రాప్ బుకింగ్ తో నిమిత్తం లేకుండా రైతు కౌలు రైతుల దగ్గర ఉన్న మొక్కజొన్న పంటను



అన్నిటిని ప్రభుత్వం కొనుగోలు చేయాలని అలాగే నష్టపోయిన రైతుకు ఎకరాకు 4000 రూపాయలు అత్యపరిహారం ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలని వారి కోరారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ఆలోచన చేస్తున్నందుకు మండలంలోని రైతులందరూ సంఘటితమై ఈనెల 23వ తేదీ నంద్యాల కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరుగు రైతుల ధర్నాను జయప్రదం చేయుటకై అధిక సంఖ్యలో తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో రామాంజి, సిఐటియు నాయకులు ఎస్ కాజా భాష, రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో కార్తీకమాసోత్సవాల ఏర్పాట్ల సమీక్ష



**కార్తీకమాసోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు**

**ప్రణాళికబద్ధంగా క్యూలైన్ల నిర్వహణ**

**పాతాళగంగ వద్ద పుణ్యస్నానాలకు తగు ఏర్పాట్లు**

**భక్తులు కార్తీకదీపారాధనలు చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తరమాడవీధిలో మరియు గంగాధర మండపం వద్ద అవసరమైన ఏర్పాట్లు**

**కార్తీకమాసమంతా కూడా ఆర్జిత అభిషేకాలు ( గర్భాలయ మరియు సామూహిక అభిషేకాలు) నిలుపుదల**

**యం. శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి**

శ్రీశైలం ప్రతినిధి అక్టోబర్ 21(నంది పత్రిక) అక్టోబరు 22 నుంచి నవంబరు 21 వరకు కార్తీకమాసోత్సవాలు అక్టోబరు 22 నుంచి నవంబరు 21 వతేదీ వరకు కార్తీకమాసోత్సవాలు నిర్వహింపబడనున్నాయి. ఈ సందరరేగా కార్తీకమాసోత్సవాల ఏర్పాట్లను ఈ రోజు ( 21.10.2025) కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు సమీక్షించారు. ఈ సమావేశంలో ఉభయదేవాలయాల ప్రధానార్చకులు, అధ్యాపక, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్. రమణమ్మ, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం. నరసింహారెడ్డి, అన్ని శాఖల అధిపతులు, వివిధ విభాగాల పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.ఈ సమీక్షలో భక్తులకు దర్శనం ఏర్పాట్లు, మంచినీటిసరఫరా, పాతాళగంగలో పుణ్యస్నానాలకు ఏర్పాట్లు, భక్తులు తలనీలాలు సమర్పించేందుకు కల్యాణకట్టలో ఏర్పాట్లు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వైద్యఆరోగ్యసేవలు, వాహనాల పార్కింగ్, పారిశుద్ధ్యం ఏర్పాట్లు మొదలైన అంశాల గురించి కార్యనిర్వహణాధికారివారు పలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా కార్తీకమాసంలో ప్రతీసోమవారం మరియు కార్తీకపౌర?మిరోజున జరిగే పుష్కరిణి హారతి, లక్షదీపోత్సవం, పౌర?మినాటి జ్వాలాతోరణోత్సవం, అక్టోబరు 31వ తేదీన జరిగే క ృష?మ్మహారతి, నవంబరు 14న జరిగే కోటి దీపోత్సవం, నవంబరు 18వ తేదీన జరిగే తెప్పోత్సవం ఏర్పాట్లను కూడా కార్యనిర్వహణాధికారివారు సమీక్షించారు.

ఈ సందరరేగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ ప్రతీరోజు వేకువజామున 3గంటలకు ఆలయ ద్వారాలు తెరచి ప్రాత:కాలసేవలను జరిపించిన అనంతరం వేకువజామున గం. 4.30ల నుంచి సాయంత్రం గం. 4.00ల వరకు దర్శనాలను కొనసాగించాలన్నారు. అదేవిధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుంచి రాత్రి గం. 10.30ల వరకు కూడా దర్శనాలను కొనసాగాలన్నారు. కాగా సాధారణ భక్తుల సౌకర్యార్థం కార్తీకమాసమంతా కూడా గరాలేయ అభిషేకాలను మరియు సామూహిక అభిషేకాలను పూర్తిగా నిలుపుదల చేయడం జరిగిందన్నారు. కార్తికమాసంలో శని,ఆది,సోమవారాలు మరియు పర్వదినాలలో ( 16 రోజులపాటు) అమ్మవారి అంతరాలయంలో నిర్వహించు కుంకుమార్చనలు ( రూ. 1000/- రుసుము) కుంకుమార్చనలను ఆశీర్వచన మండపంలో నిర్వహించాలన్నారు. రుద్రహోమం, చండీహోమం, సాక్షిగణపతిహోమం, నిత్యకల్యాణం మొదలైన ఆర్జిత సేవలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. కాగా క్యూలైన్లలో ఎటువంటి తొక్కిసలాటలు లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.క్యూకాంప్లెక్సులో అల్పాహారం, బిస్కెట్లు, మంచినీటిని నిరంతరం అందిస్తుండాలన్నారు. పర్వదినాలలో క్యూలైన్లలో వేడిపాలను కూడా అందజేయాలన్నారు. ప్రతీరోజు కూడా ఉదయం గం. 10.45ల నుంచే అన్నప్రసాదవితరణను ప్రారంభించాలన్నారు. సాయంత్రం గం. 7.00ల నుంచి భక్తులకు అల్పాహారం అందజేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న 7 ప్రసాదాల విక్రయకేంద్రాలకు అదనంగా రద్దీని బట్టి మరో 3 లేదా 4 కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా భక్తులరద్దీని ద ృష్టిలో ఉంచుకుని లడ్డు ప్రసాదాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కార్తీకమాసంలో భక్తులు పుణ్యస్నానాలకు ప్రాధాన్యత ఇస్తున్న కారణంగా పాతాళగంగ వద్ద అవసరమైన ఏర్పాట్లన్నీ కూడా పకడ్బందీగా ఉండాలన్నారు. పాతాళగంగ వద్ద శౌచాలయాల నిర్వహణ,



పారిశుద్ధ్యం, అదనపు లైటింగ్ ఏర్పాట్లు, ఈత నిపుణుల ఏర్పాట్లు మొదలైన అన్నీ కూడా ఎటువంటి లోటు లేకుండా ఉండాలన్నారను. భక్తులు సమాచారం తెలుసుకునేందుకు అవసరమైన అన్నీ ప్రదేశాలలో కూడా మరిన్ని సూచికబోర్డులు ఉండాలన్నారు. ఆలయ ఉత్తరమాడవీధిలోనూ మరియు ఆలయ ముందుభాగంలోని గంగాధర మండపం వద్ద భక్తులు కార్తీక దీపరాధనకు తగు ఏర్పాట్లు వుండాలన్నారు. కార్తీకమాసంలో నిర్వహించబడే లక్షదీపోత్సవం, పుష్కరిణి హారతి కార్యక్రమాలను, జ్వాలాతోరణోత్సవాన్ని, క ృష?మ్మహారతి కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం నూతనంగా ప్రవేశపె

ట్టిన కోటిదీపోత్సవం మరియు తెప్పోత్సవ కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికబద్ధమైన ఏర్పాట్లు ఉండాలన్నారు. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు కోటిదీపోత్సవానికి, పాతాళగంగ వద్ద తెప్పోత్సవానికి ఆయా ఏర్పాట్లన్నీ ముందస్తుగానే పూర్తి చేయాలన్నారు. స్థానిక పోలీస్‌శాఖ వారి సహకారంతో భద్రతా ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యంగా వాహనాల క్రమబద్ధీకరణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రపరిధిలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన వీధులు మొదలైన చోట్ల చెత్తాచెదారాలను ఎప్పటికప్పుడు తొలగిస్తుండాలన్నారు. కార్తీకమాసోత్సవాలలో దేవస్థానం సిబ్బందికి అదనపు విధులు కేటాయించడం జరిగిందని, సిబ్బంది అందరు కూడా పరస్పర సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు.

## రేపటి నుండి రెండు రోజులు మండల పరిషత్తు అధ్యక్షులు మరియు సర్పంచులకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానీకరణ పై శిక్షణ కార్యక్రమము

కర్నూలు నంది పత్రిక...... రెండు రోజులు గౌరవ మండల పరిషత్తు అధ్యక్షులకు మరియు గౌరవ సర్పంచులకు "సుస్థిర అభివ ృద్ధి లక్ష్యాల స్థానీకరణ" పై కర్నూలు జిల్లా పరిషత్తు ఆవరణలోని (జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం) నందు శిక్షణ కార్యక్రమము ఏర్పాటు చేసియున్నారు.కావున, గౌరవ మండల పరిషత్తు అధ్యక్షులు మరియు గౌరవ సర్పంచులు పై శిక్షణ కార్యక్రమమునకు తప్పక హాజరు కావలసినదిగా ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్తు, కర్నూలు వారు తెలియపరచియున్నారు.కావున, గౌరవ మండల పరిషత్తు అధ్యక్షులు మరియు సర్పంచులు వీలుకలుగజేసుకొని రేపటి నుండి రెండు దినములు శిక్షణ కార్యక్రమమునకు హాజరుకావాలసినదిగా కోరడమైనది.

## కందిపంటకు పురుగుల మందు పిచికారి చేస్తూ రైతు మృతి.



బేతంచెర్ల అక్టోబర్ 21 ( నంది పత్రిక ). బేతంచెర్ల మండలం సీతారామపురం గ్రామానికి చెందిన బొడ్డు బోయిన గొల్ల వెంకటరమణ (40 సం.) కంది పంటకు పురుగుమందు పిచికారి చేస్తుండగా అకస్మాత్తుగా కింద పడిపోయాడు. పొలం వద్ద అపస్మారక స్థితికి చేరిన వెంకటరమణ ను ఇరుగు పొరుగు లో ఉన్న రైతులు గమనించి బేతంచెర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు, స్థానిక వైద్యులు అప్పటికే మ ృతి చెందినట్లు నిర్ధారించారు. మ ృతుడికి భార్య శకుంతల, కుమారుడు రంజిత్ కుమార్, కూతురు లావణ్య ఉన్నారు. ఇంటి యజమాని మ ృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదన చూపర్లను కంటతడి పెట్టించింది. మ ృతి చెందిన రైతు వెంకటరమణ ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

## విద్యుత్ దీపకాంతులతో దేదీప్యమానంగా మహానంది క్షేత్రం





మహానంది అక్టోబర్ 21 (నంది పత్రిక):- మహానంది పుణ్యక్షేత్రం విద్యుత్ దీపకాంతులతో దేదీప్యమానంగా వెలిగిపోతుంది.కార్తీక మాసం సందరరేగా ఈవో నల్ల కాలువ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మహానంది క్షేత్రమంతా సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు.మహానంది ఆలయ ముఖ మండపం,ఆలయ గోపురాలకు ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.



# విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయం



**పోలీసు సేవలు సమాజానికి ఆదర్శం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల, నంది పత్రిక జిల్లా బ్యూరో, అక్టోబర్ 21:- పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలను త ృణప్రాయంగా భావించి ప్రజల రక్షణ కోసం త్యాగం చేసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం (బొమ్మలసత్రం)లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి అమ్మన్నరాజు తదితరులు హాజరయ్యారు. ముందుగా పెరేడ్ కమాండర్ జి. బాబు వద్ద నుండి జిల్లా కలెక్టర్, ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం డి ఎస్పీ శ్రీనివాసరావు విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల వివరాలను తెలియజేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం అత్యంత కష్టతరమైనదని, పగలు-రాత్రి, ఎండ-వాన తేడా లేకుండా విధులు నిర్వర్తించడం పోలీసుల నిత్యజీవితంలో భాగమని అన్నారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలకు రక్షణ కల్పించడమే కాకుండా, తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ బాధ్యతలను సమన్వయపరచడం ఎంతో సవాలుగా ఉంటుందని పేర్కొన్నారు. టెక్నాలజీ వేగంగా అభివ ృద్ధి చెందుతున్న ఈ కాలంలో సైబర్ నేరాలను అరికట్టడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేసి, పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను ఓర్పుతో విని, పరిష్కరించేందుకు క ృషి చేయాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం నాలుగు నెలలు పూర్తయిన నేపథ్యంలో పోలీసు శాఖ అందించిన సహకారం విశేషమని, వారి క ృషి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కీలకమైందని కలెక్టర్ ప్రశంసించారు. జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎంతో కష్టసాధ్యమైనదని, ఎండ, వాన, చలి, పగలు-రాత్రి తేడా లేకుండా ప్రజల భద్రత కోసం పోలీసు సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఇటీవల విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన హైదరాబాద్‌కు చెందిన కానిస్టేబుల్‌ను స్మరించుకుంటూ, పోలీసుల సేవలు సమాజ రక్షణలో అపారమైనవని పేర్కొన్నారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్‌స్ప్రింగ్ ప్రాంతంలో చైనా దాడిని ఎదుర్కొంటూ వీరమరణం పొందిన 10 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు పోలీసు అమరవీరుల దినోత్సవానికి ప్రేరణగా నిలిచారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం తర్వాత దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ, ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అమరవీరుల కుటుంబాలను



ఆదర్శంగా తీసుకుని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎస్పీ స్పష్టం చేశారు. మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి అమ్మన్నరాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసు సోదరులను స్మరించుకోవడం, వారి కుటుంబ సభ్యులను సన్మానించడం అత్యంత గర్వించదగ్గ విషయమన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు ఎలా ప్రజల రక్షణ కోసం పోరాడతారో, సమాజంలో చట్ట-వ్యవస్థ పరిరక్షణలో పోలీసుల పాత్ర కూడా అంతే గొప్పదని పేర్కొన్నారు. సోషల్ మీడియా ప్రభావం పెరిగిన నేపథ్యంలో పోలీసు విధులలో ఒత్తిడి ఎక్కువవుతున్నా, పోలీసులు సమాజ శాంతి-భద్రతల పరిరక్షణలో అచంచలంగా క ృషి చేస్తున్నారని ప్రశంసించారు.



## సీఎం రేవంత్‌రెడ్డితో కొండా దంపతుల భేటీ




హైదరాబాద్, చీఫ్ బ్యూరో అక్టోబర్ 20నంది పత్రిక: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంత్రి కొండా సురేఖ ఫ్యామిలీ భేటీ అయింది. ఈ దీపావళి పండుగ సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ నివాసానికి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి వెళ్లారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా కొండా దంపతుల వెంట సీఎం నివాసానికి వెళ్లారు.

తెలంగాణ కాంగ్రెస్ లో కొన్ని రోజులుగా మంత్రి కొండా సురేఖ విషయంలో వివాదం రేగుతోంది. దీనికి సంబంధించి ఈ భేటీలో ప్రధానంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. మంత్రి కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఇటీవల తొలగించడం, ఆయన కోసం పోలీసులు మంత్రి ఇంటికి వెళ్లడం తదితర పరిణామాలు చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో ఈ భేటీ జరిగినట్టు సమాచారం. ఈ సందరరేగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రి కొండా సురేఖ దంపతులు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు..

# కార్తీకమాస ఆకాశదీప దర్శనం పుణ్యప్రదం



మహానంది అక్టోబర్ 21 (నంది పత్రిక):- కార్తీకమాసంలో ఆకాశదీప దర్శనం ఎంతో పుణ్యప్రదమని మహానంది దేవస్థానం వేదపండితులు రవిశంకర్ అవధాని తెలిపారు.కార్తీక మాసం ప్రారంభం సందరరేగా మంగళవారం సాయంత్రం మహానంది దేవస్థానం లోని ప్రధాన ధజస్తంభంపై ఆకాశదీపాన్ని కొలువుంచారు.ముందుగా ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ధ్వజస్తంభం వద్ద వేద పండితులు,అర్చకులు శాస్త్రోకంగా దీప గౌరీ పూజలు చేసి ఆకాశ దీపాన్ని వెలిగించి ధ్వజస్తంభంపై ఉంచారు.ఈ సందరరేగా వేదపండితులు మాట్లాడుతూ శివ కేశవులకు కార్తీక మాసం ఎంతో ప్రీతికరమైనదన్నారు.ఆకాశ దీపం వెలిగించిన,దీపంలో నూనె పోసిన,దీపం దర్శించిన పుణ్యప్రాప్తి కలుగుతుందన్నారు.అంతే కాకుండా ఆకాశ మార్గాన ప్రయాణించే పిత ృదేవతలకు వైకుంతానికి మార్గాన్ని శివకేశవులు చూపిస్తారని అందుకోసం ఆకాశ దీపం వెలిగించాలని కార్తీక పురాణంలో చెప్పబడిందన్నారు కార్తీక శుద్ధ పాడ్యమి నుంచి పిత ృ దేవతలంతా ఆకాశమార్గాన తమ తమ లోకాలకు ప్రయాణం చేస్తుంటారు.ఈ సమయంలో వారికి త్రోవ సరిగ్గా కనిపించడం కోసం ఆలయాలలో ఆకాశ దీపాన్ని వెలిగిస్తుంటారన్నారు.ఆకాశదీపం ద్వారా శివ కేశవులు తమ తేజస్సును జగత్తుకు అందిస్తారని,ఆకాశ దీపంలో శివ కేశవుల శక్తి నిక్షిప్తమై ఉంటుందన్నారు.ధ్వజస్తంభం పై నుండి జగత్తుకు అంతా వెలుతురును జ్ఞానాన్ని ఇస్తారన్నారు.ఈ దీపాన్ని వెలిగించేటప్పుడు "దామోదరమావాహయామి" అని "త్రయంబకమావాహయామి" అని శివకేశవులను ఆహ్వానిస్తూ వెలిగిస్తారన్నారు.ఇలా శివకేశవుల తెజస్సుతో వెలిగించే ఈ దీపం వలన సమాజంలోని అజ్ఞానపు చీకట్లు తొలగిపోయి మనలో ఆధ్యాత్మిక జ్యోతి ప్రజ్వలిస్తుందని తెలిపారు.కావున మహానంది క్షేత్రంలో ఆకాశ దీపాన్ని దర్శించుకుని తరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,సుబ్బారెడ్డి,దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఏపీ పోలీసులను చూస్తే నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి.

**పోలీసు అమరవీరుల సంస్మరణ దినంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా : సీఎం చంద్రబాబు**



గుంటూరు (మంగళగిరి) చీఫ్ బ్యూరో అక్టోబర్ 21 నంది పత్రిక పోలీసుల త్యాగాలు, బలిదానాల స్ఫూర్తితో కొనసాగుతున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గత ఏడాదిలో దేశ వ్యాప్తంగా 192 మంది పోలీసులు అమరులు అయ్యారని అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని 6వ బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందరరేగా 'అమరులు వారు' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనం తరం సీఎం మాట్లాడారు. పోలీస్ శాఖకి సమాజంలో ఎప్పుడూ గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని సీఎం అన్నారు. ఏపీలో ఆరుగురు పోలీస్ సిబ్బంది రోడ్డు ప్రమాదంలో మరణించారని తెలిపారు. శాంతి భద్రతల పట్ల కఠినంగా ఉంటానని లేకుంటే పెట్టుబడులు రావని సీఎం స్పష్టం చేశారు.

# రిజర్వేషన్ల అమలులో ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు మహామోసం

**డీఎస్సీ -25 నయామకాలల్లో రిజర్వేషన్ వర్గాలకు తూట్లు పొడిచిన కూటమి ప్రభుత్వం**

**రిజర్వేషన్ సాధికార పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జీవి ఉజ్వల్**

బనగానపల్లె అక్టోబరు 21నందిపత్రిక ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులకు డీఎస్సీ 2025 నియామకాలలో తీవ్ర అన్యాయం జరిగిందని రిజర్వేషన్ సాధికార పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జీవి ఉజ్వల్ ఆరోపించారు. మంగళవారం అయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ డిఎస్సీ 2025 నియామకాల్లో రిజర్వేషన్ అభ్యర్థులకు జరిగిన మోసం పై మండిపడ్డారు. ఈ మధ్య తరచుగా వినబడిన మాట ఓపెన్ ఉద్యోగం సాధించే మార్కులు సాధించిన ఎస్సీ, ఎస్టీ బీసీలి అభ్యర్థులకు రిజర్వేషన్ పోస్టులను కేటాయించారు అని. వీరు ఓపెన్ కాంపిటేషన్ లోకి వెళితే వారి వెనక ప్రతిభగల రిజర్వేషన్ అభ్యర్థికి ఉద్యోగం దక్కుతుందన్నది వారి ఆకాంక్ష. స్పోర్ట్స్ కోట మరియు వికలాంగుల కోటాలో సెలెక్ట్ అయిన ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులను వారి రిజర్వేషన్లలో చూపించి ఈ వర్గాలకు తీవ్ర అన్యాయం చేశారు కొన్ని సబ్జెక్టుల్లో బిసి అభ్యర్థుల కటాఫ్ కంటే జనరల్ కేటగిరి అభ్యర్థుల కటాకు తక్కువ మార్కులు ఉన్నాయని గమనించాలి ఉదాహరణ- అనంతపురం జిల్లా%ూ+ు% (కన్నడ మీడియం)లో %దీజ-ూ ఎఫ్ శీటట% 73.77 మర్స్ ఓపెన్ కేటగిరీ %ఎఫ్ శీటట% 60.10 మర్క్ రిజర్వేషన్ కటాఫ్ కంటే ఓపెన్ కాంపిటీషన్ కటాఫ్ తక్కువ ఉండటం విడ్డూరం. ఇది భారత రాజ్యాంగానికి రూల్ ఆఫ్ రిజర్వేషన్ వ్యతిరేకం ఓసి అభ్యర్థి కంటే రిజర్వేషన్ అభ్యర్థికి మార్కులు ఎక్కువ వచ్చిన లేక సమానంగా వచ్చిన ఓసి అభ్యర్థి ఓపెన్ కేటగిరిలో ఉంటాడు రిజర్వేషన్ అభ్యర్థి రిజర్వేషన్ లోకి ఎందుకు చూపించాలి అంటే పరోక్షంగా ఓసి వర్గాలకు 50% రిజర్వేషన్ ఇచ్చినట్లు కాదా ఈ విషయం ఈ వర్గాలు తీవ్రంగా ఆలోచించి అంబేద్కర్ సూర్తితో ముందుకు పోవాలని తెలియజేస్తున్నాం అందుకోసమే కొందరు ధర్నాలు చేస్తుంటే, మరికొందరు కోర్టులను ఆశ్రయించారు. ఈ విషయంలో ప్రభుత్వం నిద్ర నటిస్తుంటే, నా కులసంఘ సోదరులు మాత్రం పూర్తిగా నిద్రపోవడం చాలా బాధాకరం నిజమేంటి నిజనిర్ధారణలో భాగంగా ప్రతి సెలక్షన్ మరియు మెరిట్ లిస్టును పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అందులో మచ్చుకు కొన్ని చదవండి. పశ్చిమగోదావరి జిల్లాలి, స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ లోకల్ బాడీ స్కూల్స్ లలో మొత్తం 37 పోస్టులు ఉన్నాయి. ఇందులో జిల్లా స్థాయి 5వ ర్యాంకు సాధించిన ఎస్సీ గ్రూప్-2 అభ్యర్థి కి ఎస్సీ గ్రూప్-2 రిజర్వేషన్ పోస్ట్ నే కేటాయించారు. నెల్లూరు జిల్లాలి స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ లోకల్ బాడీ స్కూళ్లలో 83 పోస్టులు ఉంటే జిల్లా స్థాయి 9 ర్యాంకు సాధించిన %దీజ-దీ% అభ్యర్థికి %దీజ-దీ% రిజర్వేషన్ పోస్ట్ నే కేటాయించారు. తూర్పుగోదావరి జిల్లాలి స్కూల్ అసిస్టెంట్ బయాలజీ లోకల్ బాడీ స్కూళ్లలో 95 పోస్టులు ఉంటే జిల్లా స్థాయి 12వ ర్యాంకు సాధించిన ఎస్సీ గ్రూప్-3 అభ్యర్థికి ఎస్సి గ్రూప్-3 రిజర్వేషన్ పోస్ట్ ని కేటాయించారు. అనంతపురం జిల్లాలి %ూ+ు% కన్నడ మీడియంలో ఏడు పోస్టులుంటే జిల్లా 1%ర% ర్యాంక్ సాధించిన %దీజ-ూ% అభ్యర్థికి %దీజ-ూ% కేటగిరి పోస్ట్ ని కేటాయించారు.అనంతపురం జిల్లాలి స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ లోకల్ బాడీ స్కూల్ లో 99 పోస్టులు ఉంటే జిల్లా 31వ ర్యాంకు సాధించిన %ూు% అభ్యర్థికి %ూు% కేటగిరి పోస్ట్ ని కేటాయించారు. ఇవి కొన్ని మాత్రమే ప్రతి సెలక్షన్ లిస్ట్ పరిశీలిస్తే అన్నిట్లోనూ ఇదే తంతు. ఎస్సీ, ఎస్టీ, బీసీలలో ఎవరైనా టాపర్ గా ఉన్నారంటే వారందరూ రిజర్వేషన్ పోస్ట్ ని ఆక్రమించి ఉన్నారు. పై ఉదాహరణలు చూస్తుంటేనే రిజర్వేషన్ల అపహాస్యం ఎలా జరుగుతుందో అర్థమవుతుంది. రిజర్వేషన్లు ఊరికే వచ్చాయా! శతాబ్దాలుగా దేశంలో అంటరానితనం, అస్ప ృశ్యత అనుభవించిన కారణంగా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క ృషితో స్వాతంత్ర్య భారత ప్రభుత్వం రాజ్యాంగం ద్వారా దళిత, గిరిజనులకు మరియు వెనుకబడిన వర్గాలకు అందించిన వెసులుబాటే రిజర్వేషన్లు. ఈ వెసులుబాటును కూడా సక్రమంగా అందించకుండా అధికారగణం అతి తెలివితో చేసిన కుట్రలా కనిపిస్తుంది ప్రస్తుత రిజర్వేషన్ అమలు విధానం.



**అమలులో ఉన్న లొసుగులేంటి?** సాధారణంగా పోస్టుల భర్తీలో ఉపయోగించే సూత్రం ఏమిటంటే, ఓపెన్ కాంపిటీషన్ పోస్టులు నింపిన తర్వాతే రిజర్వేషన్ పోస్టులు నింపాలి, రాజ్యాంగం చెప్పినా, సుప్రీంకోర్టు చెప్పిన ఇదే చెబుతుంది. అయితే ఇక్కడే ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అత్యంత తెలివితో చేసిన ఒక వ్యవహారం కనిపిస్తుంది. అదేంటంటే 1975 రాష్ట్రపతి ఉత్తర్వులలో లోకల్, నాన్ లోకల్ పోస్టులకు 20% ఓపెన్ (లోకల్ ం నాన్ లోకల్ ), 80% (ఓన్లీ లోకల్ )గా కేటాయింపులు జరపాలని ఉన్నది. దీని ఆధారంగా పోస్టులను 20 శాతం పోస్టులు గాను 80 శాతం పోస్టులుగాను విభజించి, 20 శాతం పోస్టులు నింపడానికి పై సూత్రాన్ని అలాగే 80 శాతం నింపడానికి పై సూత్రాన్ని విడివిడిగా అమలు చేస్తుంది. ఓపెన్ పోస్టులను ముందుగా ఫిల్ చేయాలనే ఉద్దేశంతో 20% పోస్టులలో ఉన్న రిజర్వేషన్ పోస్టులను కూడా ముందుగానే నింపుతుంది. దీనివల్ల లోకల్ ఓపెన్ కాంపిటీషన్లో వెళ్లగల ఎస్సీ, ఎస్టి,బీసీ అభ్యర్థుల్ని కూడా బలవంతంగా రిజర్వేషన్ పోస్టుల్లో కూర్చోబెడుతుంది. ఆశ్చర్యం ఏంటంటే ఎక్కువ మార్కులు సాధించినప్పటికీ రిజర్వేషన్ అభ్యర్థులు తమ క్యాస్ట్ సర్టిఫికెట్ చూపించి రిజర్వేషన్ పోస్టుని పొందాల్సిన పరిస్థితి తీసుకొస్తున్నారు. ఈ రిజర్వేషన్ అభ్యర్థుల కంటే తక్కువ మార్కులు వచ్చిన %ూజ% అభ్యర్థులు ఎటువంటి క్యాస్ట్ సర్టిఫికెట్ చూపించాల్సిన అవసరం లేకుండా ఉద్యోగం పొందుతున్నారులి మెరిట్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ అభ్యర్థులను రిజర్వేషన్ కే పరిమితం చేసే కుట్రలో భాగంగా ప్రభుత్వం ఈ విధానాన్ని అనుసరిస్తున్నట్టు కనిపిస్తుంది వాస్తవంగా ఇది రాజ్యాంగ విరుద్ధమైనది. 2002లో ఒక మెమో ద్వారా మొదలైన ఈ మోసం ఇప్పటికీ కొనసాగుతుంది. ఎలా అమలు చేస్తే న్యాయం జరుగుతుంది? ఓపెన్ లోని 20% ఓపెన్ క్యాటగిరి పోస్టులు, లోకల్ లోని 80% ఓపెన్ క్యాటగిరి నింపిన తర్వాతే, రిజర్వేషన్ పోస్టులు నింపితే రిజర్వేషన్ లోని వర్టికల్ విధానానికి ఒక అర్థం ఉంటుంది. అయితే ఈమధ్య 2023లో రిజర్వేషన్ అమలు కోసం వచ్చిన జీవో నెంబర్ 77లో ఓపెన్ కాంపిటేషన్ పోస్టులు నింపిన తర్వాత మాత్రమే రిజర్వేషన్ పోస్టులు నింపాలని స్పష్టంగా ఉన్నది. దీని కూడా అలాగే అర్థం చేసుకున్న అధికారగణం మళ్లీ పాత పద్ధతిని అనుసరించి ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు తీరని నష్టం చేశారు. చూడాలి కోర్టులు ఏం చెప్తాయో!

## టపాకాయలు పేలి బాలుడికి గాయాలు




బనగానపల్లె అక్టోబరు 21 దీపావళి పండుగ రోజు బనగానపల్లె పట్టణం లోని అమ్మవారిశాల దగ్గర లో ఉన్న ఒక ఇంట్లో టపాకాయలు కాలుస్తూ ఓ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. టపాకాయలు అంటించి అది సరిగా కాలాక పోవడం తో దగ్గరికి వెళ్లి వొంగి చూస్తున్న సమయ లో టపాకాయలు పేలడం తో 15 ఏళ్ల అబ్బాయి మొహం కాలింది. కాలిన గాయాలతో ఉన్న పిల్లాడిని తల్లిదండ్రులు మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆస్తుపత్రి కి తరలించారు

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...

**కొత్తపేట నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు అనుమతులు, నిధులు మంజూరు చేయాలని వినతి.....**

**సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు.....**



అమరావతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 21 నంది పత్రిక రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి పేషీలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మంగళవారం కలిశారు. కొత్తపేట నియోజకవర్గ అభివ ృద్ధి నిమిత్తం చేపట్టాల్సిన పలు కార్యక్రమాల గురించి ఆయనకు వివరించారు. ఆయా అభివ ృద్ధి పనులకు అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు. సెంట్రల్ డెల్టాకు ఆయువుపట్టు, కోనసీమకు భాగ్య ప్రదాయిని అయిన లొల్ల లాకుల పునర్నిర్మాణం చేపట్టాలని కోరారు. డివిజనల్ కార్యాలయాలైన ఆర్డీవో కార్యాలయం, డిఎల్డీవో కార్యాలయంతో పాటు పలు డివిజనల్ కార్యాలయాలు, కోర్టు భవనాలతో కూడిన కొత్తపేటలో డివిజనల్ ఆఫీసెస్ కాంప్లెక్స్ నిర్మాణానికి మార్కెట్ యార్డ్ కమిటీ స్థలాన్ని కేటాయించాలని కోరారు. కొత్తపేట తహసీల్దార్ కార్యాలయ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. రావులపాలెం జాతీయ రహదారి నుంచి కోనసీమ తిరుమల వాడపల్లి వరకు ఏటిగట్టు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.నియోజకవర్గ అభివ ృద్ధికి సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. ఎమ్మెల్యే బండారు వినతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.

# విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి.





**జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.**

**జిల్లా పోలీస్ కార్యాలయం లో ఘనంగా పోలీస్ ఫ్లాగ్ డే.**

**అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన ఎస్పీ.**

కేసముద్రం, అక్టోబర్ 21(నంది పత్రిక):విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. మంగళవారం పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా స్మ ృతి పరేడ్ నిర్వహించి, అమరవీరులకు పుష్పగుచ్ఛాలతో ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 21 అక్టోబర్ 1959 వ సంవత్సరంలో సి.ఆర్.పి.ఎఫ్ - ఎస్.ఐ కరమ్ సింగ్ నాయకత్వంలోని 20 మంది భారత జవాన్లు లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ దొంగ దాడి చేసి 10 మంది జవాన్ లను హతమార్చిందని, ఆ రోజు నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా (పోలీస్ ఫ్లాగ్ డే) నిర్వహిస్తున్నామన్నారు. ఒక్కొక రాష్ట్రంలో ఒక్కొక్క రకమైన సమస్యలు ఉండేవి. రాష్ట్రంలో గతంలో నక్సలిజం ప్రభావం ఎక్కువగా ఉండేదని, ఆ సమయంలో ఎంతో మంది జవాన్లను కోల్పోవడం జరిగిందని, పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛతీస్ ఘడ్, అస్సాం వంటి కొన్ని నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాలలోనూ అనేక మంది జవాన్లను కోల్పోవడం జరిగిందన్నారు. జమ్ముకాశ్మీర్ లాంటి రాష్ట్రాలలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులతో ఎంతో మంది పోలీసులు, ఆర్మీ జవాన్లు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉగ్ర మూకలను హతమార్చి, తమ తనువులను చాలించారని, ఆనాటి వారి ప్రాణత్యాగాల వలనే మనం ఈ రోజు స్వేఛగా ఉండగలుగుతున్నాం అన్నారు. ఈ సంవత్సరంలో మన దేశంలో విధి నిర్వహణలో 191-మంది జవాన్లు వీరమరణం పొందారని, ఇందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు 5 మంది ఉన్నారు. వీరమరణం పొందిన వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు. పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని, ఆనాటి వారి ప్రాణత్యాగాల వలననే నేడు మనందరం సుఖ:సంతోషాలతో ఉండగలుగుతున్నాం అన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితిలలోనైనా పోలీసు శాఖ ఎదురు నిలబడి, పోరాడటం జరుగుతుందని, అలాంటి పోలీసుల సేవలు మనందరి మదిలో చిరస్మరణీయం అన్నారు. గత జూన్ నెలలో జరిగిన సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా శిథిలాల క్రింద చిక్కుకు పోయిన మ ృత దేహాలను వెలికి తీసి, తమ ధైర్య సాహసాలను చాటుకున్నారన్నారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్నిరకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. పోలీస్ అమరుల కుటుంబాలను ఉద్దేశించి మాట్లాడుతూ వారి కుటుంబాల సంక్షేమం, వారికి ఆర్థిక పరమైన ప్రయెజనాలను చేకూరేలా, వారి కుటుంబాలలో మనోధైర్యాన్ని అందించటమే పోలీసు అమరవీరులకు అందించే నిజమైన నివాళి అన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకై ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, సైబర్ నేరాలు, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉంటూ ప్రజలను చైతన్య పరుస్తూ, పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. అమరవీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ తేదీ వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు తిరుపతి రావు, క ృష?కిషోర్, గంద్రతి మోహన్, ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయప్రతాప్, సీఐలు, ఆర్.ఐలు ఎస్.ఐ అధికారులు, సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.





# మహానంది పుణ్యక్షేత్రంలో ఆర్డీవో విశ్వనాథ్ పూజలు



మహానంది, అక్టోబర్ 21 (నంది పత్రిక):- మహానంది పుణ్యక్షేత్రంలో నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ కుటుంబ సమేతంగా పూజలు చేశారు.మంగళవారం ఆలయానికి చేరుకున్న వీరికి ఏఈవో మధు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకుని అభిషేకం,కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.పూజలు అనంతరం వేదపండితులు వేద ఆశీర్వచనాలు చేసి,తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి.

**జిల్లా పౌరసంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్.**

**ఈనెల 25 తో ముగియనున్న సర్వే.**




కేసముద్రం, అక్టోబర్ 21(నంది పత్రిక): తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన “తెలంగాణ రైజింగ్-2047” సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని, ఇప్పటి వరకు ఈ సిటిజన్ సర్వేలో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేశారని మహబూబాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం “తెలంగాణ రైజింగ్-2047” సిటిజన్ సర్వేను చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. టిఇఎల్ఎఎన్జిఎఎన్ఎ.జిఓవి.ఇన్ /టిఇఎల్ఎఎన్జిఎఎన్ఎ ఆర్ఐఎస్ఐఎన్జి అనే వెబ్ సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాలని పేర్కొన్నారు.

## శ్రీశైలం దేవస్థానంలో ఆకాశ దీపం

శ్రీశైలం ప్రతినిధి అక్టోబర్ 21 (నంది పత్రిక) సాయంకాలానికి పాడ్యమి ఘడియలు రావడంతో ఆలయ ప్రాంగణంలో ఆకాశదీపం వెలిగించబడింది. కాగా కార్తికమాసం ముగింపు వరకు కూడా ప్రతిరోజూ ఈ దీపాన్ని వెలిగించడం జరుగుతుంది ఆలయ ప్రధాన ధ్వజస్తంభానికి పై భాగమున ఈ ఆకాశదీపం నెలకొల్పడం జరిగింది. అదేవిధంగా ప్రతిరోజు కూడా ధ్వజస్తంభం వద్ద ఈ ఆకాశదీపం వెలిగించడం జరిగింది. కాగా ఈ సాయంత్రం ఈ ఆకాశదీప ప్రజ్వలనకు ముందుగా అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని గణపతి పూజ జరిపించబడింది. అనంతరం దీపప్రజ్వలన, దీపారాధన జరిపించబడింది. ఈ ఆకాశదీపాన్ని వెలిగించినా, చూసినా సకల పాపాలు నశించి అనంతపుణ్యం కలుగుతుందని, వ్యాధులు తొలగి ఆయురారోగ్యాలు చేకురుతాయని చెప్పబడింది.






## సద్గురుపై ఆ కంటెంట్ తొలగించండి:

## గూగుల్ కు ఢిల్లీ హైకోర్టు ఆదేశం

ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు సంబంధించి యూట్యూబ్‌లో ప్రచారమవుతున్న నకిలీ, క ృత్రిమ మేధ (ఏఐ)తో మార్ఫింగ్ చేసిన వీడియోలను వెంటనే గుర్తించి తొలగించాలని ఢిల్లీ హైకోర్టు గూగుల్‌ను ఆదేశించింది. సద్గురు ప్రతిష‘ను దెబ్బతీసేలా ఉన్న ఈ కంటెంట్‌ను అడ్డుకోవడానికి అందుబాటులో ఉన్న సాంకేతిక సాధనాలన్నింటినీ ఉపయోగించాలని మంగళవారం స్పష్టం చేసింది. ఈశా ఫౌండేషన్, సద్గురు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరాతో కూడిన ఏకసభ్య ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా, సద్గురును అరెస్ట్ చేశారంటూ స ృష్టించిన ఒక ఫేక్ వీడియోతో సహా మోసపూరిత యాడ్స్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఇలాంటి తప్పుడు కంటెంట్ పునరావ ృతం కాకుండా ఒక శాశ్వత యంత్రాంగాన్ని రూపొందించడానికి ఈశా ఫౌండేషన్‌తో కలిసి పనిచేయాలని గూగుల్‌కు సూచించింది. ఇలాంటి ఉల్లంఘనల గురించి ఈశా ఫౌండేషన్ ప్రతిసారీ ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేకుండా, గూగుల్ తన టెక్నాలజీని ఉపయోగించి వాటంతట అవే గుర్తించి తొలగించాలని 2021 ఐటీ నిబంధనలను కోర్టు గుర్తు చేసింది. ఈ విషయంలో ఏవైనా సాంకేతిక పరిమితులు ఉంటే అఫిడవిట్ దాఖలు చేయవచ్చని గూగుల్‌కు తెలిపింది.

# జిల్లాలో భూగర్భ జలాలు స్థాయిని పెంచాలి

**మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తులు, పునరుద్ధరణ, పునర్నిర్మాణం ( ఆర్ ఆర్ ఆర్) పనులపై ప్రతిపాదనలు వెంటనే పూర్తి చేయాలి**

**అధికారులతో కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్**

ఏలూరుచీఫ్ బ్యూరో , అక్టోబర్, 21 : నంది పత్రిక జిల్లాలో భూగర్భ జలాల స్థాయిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తులు, పునరుద్దరణ , పునర్నిమాణం ( ఆర్ ఆర్ ఆర్) పనులు, భూగర్భ జలాల పెంపు, తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ టెలీకాన్ఫెరేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలో భూగర్భ జలాల స్థాయి తక్కువగా ఉందని, భూగర్భ జలాల స్థాయి ని గణనీయంగా పెంచేలా ఇరిగేషన్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో భూగర్భ జలాలకు సంబంధించి జిల్లా భూగర్భ జలాల వివరాలతో కూడిన బులిటెన్ ను ప్రతీ నెల రూపొందించాలన్నారు. జిల్లాలో మొత్తం 1513 మైనర్ ఇరిగేషన్ చెరువులు ఉండగా, వాటిలో మొదటి దశలో 175 చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ, పునర్నిర్మాణాల పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని, అదేవిధంగా 100 సాగు, త్రాగునీటి చెరువుల ఫిల్లింగ్ నకు సంబంధించి ప్రతిపాదనలను కూడా ప్రభుత్వానికి సమర్పించామన్నారు. మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తులు, పునరుద్ధరణ, పునర్నిర్మాణాల పనులకు సంబంధించి రూపొందించాల్సిన ప్రతిపాదనలపై ప్రతీ వారం లక్ష్యాలను నిర్దేశించుకుని,



ప్రతిపాదనలు రూపొందించి, ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. భూగర్భజలాల పెంపు, సాగు, త్రాగునీటి చెరువుల నింపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ శాఖ ఎస్ఈ దేవ ప్రకాష్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాధరావు, డ్వామా పీడీ సుబ్బారావు, భూగర్భజల శాఖ డిడి పి . కోదండరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మూడవ విడత రీసర్వే వేగవంతం చేసి మంచి ఫలితాలు సాధించాలి.

**రైతులు సమక్షంలోనే పారదర్శకంగా గ్రౌండు ట్రూత్కింగు పనులు పూర్తి చేయాలి.**

**జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ ...**



ఏలూరు/ పెదపాడుచీఫ్ బ్యూరో, అక్టోబరు 21:నంది పత్రిక పెదపాడు మండలం పునుకొల్లు గ్రామంలో మంగళవారం రీ సర్వేలో భాగంగా గ్రౌండు ట్రూత్కింగు సర్వే పనులు రైతులతో కలిసి స్వయంగా వరి పోలాలులోకి వెళ్ళి జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ పరిశీలించారు. రైతులతో మాట్లాడి పనులు ఏలా జరుగుతున్నాయని ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని అడగటంతో మాకు బాగా జరుగుతున్నాయని ముందుగా మాకు తెలియజేసారని, మా సమక్షంలోనే జరుగుతున్నాయని చెప్పడంతో జిల్లా జాయింటు కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ జిల్లాలో అక్టోబరు 03వ తేదీ నుండి మూడవ విడత రీ సర్వే పనులు మొదలుపెట్టడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఏలూరు జిల్లాలో మొదట, రెండవ విడత గ్రామాల్లో రీ సర్వే విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబరు 03 నుండి మరో 59 గ్రామాలలో రీ సర్వే 60 పనిదినాల్లో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు అందరూ సహకరించాలని, రెవిన్యూ సిబ్బంది మీ భూమి ఎప్పుడు సర్వే చేస్తారో ముందుగా మీకు నోటీసు ద్వారా తెలియపరుస్తారని తెలిపారు. మీ భూమిని రీ సర్వే చేసే సమయంలో రైతులు హాజరయ్యి సహకరించాలని అన్నారు. సర్వే పూర్తి అయిన అనంతరం ఏరైతు భూమి ఎంత ఉందో నోటీసు ద్వారా రైతులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. అభ్యంతరాలు ఉంటే స్పష్టమైన సమాచారాన్ని సంబంధిత శాఖలు అధికారులకు రైతులు ఇవ్వాలని జిల్లా జాయింటు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఏడి అన్సారీ, తహాశీల్దారు ఏ.కృష్?జ్యోతి, మండల సర్వేయరు, రెవెన్యూ, సచివాలయం సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు..



# కంది,జొన్న పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి.



**వర్షాలు పడుతున్నందువలన పంట పొలాల్లో మురుగు నీరు పోయే విధంగా మురుగు కాలువలు ఏర్పాటు చేసుకోవాలి.**

**పంట పొలాల్లో రసం పీల్చే పురుగుల ఉధృతి లేకుండా సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలి,యమ్ ఏ ఓ మారెడ్డి వెంకట క్రిష్టారెడ్డి**

ముద్దనూరు అక్టోబర్ 21 నంది పత్రిక ముద్దనూరు మండలంలోని బొందలకుంట గ్రామంలో రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించి అనంతరం సాగు చేసిన కంది,జొన్న పంటలను పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా వ్యవసాయ అధికారి వెంకట క్రిషా?రెడ్డి మాట్లాడుతూ రైతులు సాగు చేసిన కంది ,జొన్న,శనగ పొలాల్లో నీరు నిలబడకుండా మురుగు కాలువలు ఏర్పాటు చేసుకోవాలి అని సూచించారు. వాయుగుండం ప్రభావం వలన వర్షాలు పడుతున్నందువలన నీరు బయటకు పోయే విధంగా కాలువలు ఏర్పాటు చేసుకోవాలి అని తెలిపారు.అలాగే వర్షాభావ ప్రభావం వలన రసము పీల్చే పురుగుల ఉదృతి ఎక్కువ అవుతుంది అన్నారు.పురుగు ఉదృతి లేకుండా తగు నివారణ చర్యలు పాటించాలి అన్నారు.ఎకరాకు 8 చొప్పున పసుపు రంగు జిగురు అట్టలను పంట కు ఒక అడుగు ఎత్తు పైన కర్రలకు అమర్చుకోవాలి అన్నారు.అలాగే వేప నూనె 5 యమ్ యల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి అన్నారు.ఖరీఫ్ లో సాగు చేసిన పంటలను పంట నమోదు కు చివరి తేదీ ఈ నెల25 వతేది వరకు చివరి అవకాశం ఉంది అన్నారు.పంట సాగు చేసిన రైతులు పంట నమోదు చేయించుకోవడం తమ బాధ్యత అని అన్నారు.శనగ పంట సాగు చేసే రైతులు వాతావరణం ను చూసుకొని శనగ విత్తనం సాగు చేసుకోవాలి అన్నారు.వర్షాలు ఎక్కువగా పడితే సాగు చేసిన శనగ విత్తనం దెబ్బతింటుంది అన్నారు.కావున వాతావరణం అనుకూలించే వరకు ఉండాలి అన్నారు .విత్తనం సాగు చేసే రైతులు తప్పనిసరిగా ఏదేని మందుతో విత్తనశుద్ధి చేసుకోవాలి అని సూచించారు.విత్తన శుద్ధి చేసుకోవడము వలన చీడ పీడలు ఆశించకుండా ముందు జాగ్రత్త చర్యలు పాటించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు బి.కల్పన,పకృతి వ్యవసాయ సిబ్బంది శ్రేదేవి,గ్రామ నౌకర్ సంధ్య మరియు సుబ్బమ్మ లు పాల్గొన్నారు.



# రైతు సోదరులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్టారెడ్డి.

**ప్రతి రైతు ఇంట్లో ధాన్యపు రాసులతో వెలుగుల కాంతులు విరభూయాలి అన్నారు.**



జమ్మలమడుగు అక్టోబర్ 21 నంది పత్రిక జమ్మలమడుగు పట్టణంలో దీపావళి పండుగ సందర్భంగా బాణా సంచా కాల్చి పండుగ వేడుకలు జరుపుకున్నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సతీమణి రాధ మరియు కూతురు యమ్ వి దివ్య శ్రీ తో కలసి దీపావళి వేడుకలను జరుపుకున్నట్లు తెలిపారు.ముందుగా రైతు సోదరులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి పండుగ ప్రతి రైతు ఇంట్లో వెలుగుల కాంతులు నింపాలి అన్నారు.అలాగే ప్రతి రైతు పాడి పంటలతో సమృద్ధిగా, సుఖ సంతోషాలతో, వారి కుటుంబాల్లో దీపావళి వెలుగుల మాదిరి ధాన్యపు రాశులు విరజిల్లాలి అన్నారు. పండించిన ధాన్యపు ఉత్పత్తులకు మంచి ధర పలకాలి అని ఆయన కోరారు. ఆరు గాలం కష్ట పడే కర్షకుల ఇంట్లో ప్రతి నిత్యం వారి జీవితాల్లో వెలుగుల మోములు విరభూయాలి అన్నారు.అందుకు నిత్యం సాగులో సలహాలు సూచనలు అందిస్తూ వారికి అన్నీ విధాలా తమ వంతు సహాయ సహకారాలు, తోడ్పాటు అందిస్తామని వ్యవసాయ అధికారి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.

# అమరవీరులైన పోలీసులకు నా జోహార్లు





**అహర్నిశలు శ్రమిస్తూ సేవలు అందిస్తున్న పోలీసులందరికీ సెల్యూట్ చేస్తున్నా**

**పోలీస్ యోధుల సేవలు వారి ఉన్నత త్యాగాలు మరువలేనివి...వారికి ఎప్పుడూ రుణపడి ఉంటాం.**

**నేడు పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి .**

**పుట్టపర్తి ఎస్పీ కార్యాలయం వద్ద పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరవీరులకు నివాళులు అర్పించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్,ఎస్పీ సతీష్ కుమార్,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

పుట్టపర్తి :చీఫ్ బ్యూరో అక్టోబర్ 21నంది పత్రిక శ్రీసత్యసాయి పుట్టపర్తి జిల్లా ఎస్పీ ఆఫీస్ ఆవరణంలో మంగళవారం ఏర్పాటుచేసిన 2025 పోలీసుల అమరవీరుల దినోత్సవ కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,పుట్టపర్తి ఆర్డీఓ సువర? ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరితో పాటు స్థానిక డీఎస్పీ విజయకుమార్ గారు ఇతర డీఎస్పీలు , సీఐ, ఎస్ఐ,పోలీసు అధికారులు మరియు అమరవీరుల పోలీసుల కుటుంబాలు, పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

2025 పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,జిల్లా కలెక్టర్,ఎస్పీ ,పోలీస్ అమరవీరుల కుటుంబాలు, పోలీస్ సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు.

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి** ప్రజల రక్షణ కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న పోలీస్ యోధుల సేవలకు, ఉన్నత త్యాగాలకు వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా నా అభినందనలు తెలియజేస్తున్నాను .వారికి నా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున నేను చేతులెత్తి ప్రత్యేకంగా సెల్యూట్ చేస్తున్నాను. ప్రజల రక్షణలో భాగంగా ధన ,మాన, ఆస్తుల పరిరక్షణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేమని వారికి ఎల్లపుడు రుణపడి ఉంటామని ఎమ్మెల్యే కొనియాడారు.అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తూ ప్రాణాలు కోల్పోయిన అమరులైన పోలీసు కుటుంబాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ఆ కుటుంబాలను ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించారు.





# ఆంగ్ల భాష నైపుణ్యం తప్పనిసరి: జిల్లా కలెక్టర్



కర్నూలు నంది పత్రిక.... ప్రాథమిక స్థాయిలోనే ఆంగ్లభాషపై దృష్టి సారించాలని అందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా విద్యాధికారి యస్. శ్యామ్యూల్ పాల్ మరి కొంతమంది విద్యాశాఖ అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పూర్వ ప్రాథమిక విద్య ప్రాథమిక విద్యలోనే ఆంగ్ల భాష నైపుణ్యాలను విద్యార్థులకు అందించేందుకు జిల్లావ్యాప్తంగా 20 మంది రిసోర్స్ పర్సన్లను నియమించాలని, 20 మందికి రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్లతో శిక్షణ ఇప్పించాలని ఆదేశించారు. వెంటనే ప్రణాళిక కార్యచరణ రూపొందించాలని తక్షణమే అమల్లోకి రావాలని ఆదేశించారు. ఆంగ్లంలో ప్రాథమిక స్థాయి నుండి ప్రారంభించబడి వ్యాకరణంతో విద్యార్థి ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఆంగ్లం ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పాలని ఈ పోటీ ప్రపంచంలో తట్టుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. జిల్లాలో విద్యాభివృద్ధికి నిర?యాత్మక నిర్మాణాత్మక కృషి జరగాలని ఈ దిశగా విద్యాశాఖ యంత్రాంగం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# మహిళాభివృద్ధికున్న అవకాశాలన్నీ వినియోగించండి

**డ్వాక్రా, మెప్మా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించాలి**
**ఉత్పత్తుల వారీగా రాష్ట్రంలో క్లస్టర్లు ఏర్పాటు చేయండి**
**స్టార్‌బక్స్ తరహాలో అరకు, మిల్లెట్ ఔట్‌లెట్లు**
**డ్వాక్రా, మెప్మా విభాగాలను ఒకే గొడుగు కింద తెచ్చే అంశాన్ని పరిశీలించండి**
**సెర్ప్-మెప్మాపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**
**మెప్మా-మన మిత్ర యాప్ ప్రారంభించిన సీఎం**

అమరావతి,చీఫ్ బ్యూరో అక్టోబర్ 21: నంది పత్రిక మహిళా సాధికారత కోసం ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఎన్ని రంగాల్లో అవకాశాలు ఉంటే.. అన్ని రంగాలను ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు అన్ని రకాల చేయూత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సెర్ప్, మెప్మా విభాగాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేసే అంశంపైనా సీఎం చర్చించారు. డ్వాక్రా, మెప్మా సంఘాలు చేపడుతున్న వివిధ కార్యక్రమాలను సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాష్ట్రంలోని మహిళలను శక్తిని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలి. డ్వాక్రా సంఘాల ఏర్పాటు తర్వాత వాళ్లల్లో చాలా చైతన్యం వచ్చిందని.. వారిలో ఉన్న ప్రతిభ వెలికి తీసేలా అధికారులు కసరత్తు చేయాలని సూచించారు. ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తే... ప్రస్తుతం ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం సాధిస్తున్న వర్గంగా తెలుగువారు ఉన్నారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసే రోజుల్లో చాలా మంది నిరక్షరాస్యులుగా ఉన్నారు. నిరక్షరాస్యులుగా ఉన్న మహిళల్లో చైతన్యం తెచ్చి అదుతేలు సృష్టించాం. ఇప్పుడు మహిళ సంఘాలు రూ.20,739కోట్లను పొదుపు చేయగలుగుతున్నారు..దీనికి రెండింతలు బ్యాంక్ లింకేజీ ద్వారా తీసుకోగలుగుతున్నారు. ఈ స్థాయిలో ఆర్థిక లావాదేవీలు చేయగలిగే సంస్థలు తక్కువ. పైగా మహిళలు తీసుకున్న బ్యాంకు రుణాలను తిరిగి చెల్లించడంలో ముందుంటారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించడంలో డ్వాక్రా మహిళలకు మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. సుమారు 99 శాతం మందికి పైగా మహిళలు తాము తీసుకున్న బ్యాంకు రుణాలను చెల్లిస్తున్నారు. కేవలం 0.02 శాతం మంది మహిళల మాత్రమే వెనక్కి తగ్గుతున్నారు. ఇంతటి పెద్ద నెట్ వర్క్ ఎక్కడా ఉండదు. దీన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి. ప్రస్తుతం వీళ్లు చేస్తున్న పొదుపునకు మించిన స్థాయిలో మరింతగా పొదుపు చేయించడం.. వారిని వ్యాపారులుగా.. పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం వైపు నుంచి పూర్తి సహకారం అందించాలి. ఇదే సమయంలో డ్వాక్రా, మెప్మా మహిళల్లో ఉన్న టాలెంట్ గుర్తించాలి. డ్వాక్రా సంఘాలు పొదుపు చేసే మొత్తాలను..వాళ్లు బ్యాంకులోన్ల ద్వారా తీసుకునే రుణాలను ఏ విధంగా వినియోగించుకోవచ్చు... వాటిని మరింత సద్వినియోగం ఎలా చేయవచ్చనే అంశంపై గైడ్ చేయడానికి అవసరమైతే ఫండ్ మేనేజర్‌ను ఏర్పాటు చేసుకునే అంశాన్ని కూడా పరిశీలించాలి." అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**స్వయం సహాయక మహిళలకు గంటల్లో బ్యాంకు రుణాలు**

"స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకుల్లో రుణాలు ఇచ్చే విషయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి. గంటల్లోనే రుణాలందిస్తామని బ్యాంకర్లు చెబుతున్నారు..ఇది అమలు అవుతుందో లేదో క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించండి. తీసుకున్న రుణాలతో వ్యాపారం చేసుకునే మహిళలను ప్రోత్సహించండి. వారికి వ్యాపార అవకాశాలు మరింతగా పెరిగేలా డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేలా అధికారులు చొరవ తీసుకోవాలి. డ్వాక్రా ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ రావాలి. డ్వాక్రా మహిళల్లోని టాలెంట్ గుర్తించడం... స్థానికంగా ఉండే వనరులను సద్వినియోగం చేసుకోవడం.. టెక్నాలజీని ఉపయోగించుకోవడం వంటి అంశాల ద్వారా డ్వాక్రా మహిళల అభివృద్ధికి తొడ్పాటు అందివ్వాలని సూచించారు. పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు, ఫుడ్ ప్రాసెసింగ్, ఫుడ్ బిజినెస్, ఆక్వా, టూరిజం వంటి రంగాల్లో మహిళా ఉత్పత్తులకు ఎలాంటి మార్కెట్ ఉంటుందో అన్వేషించి...వారికి అవకాశాలు కల్పించాలి. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 100 వరకు ప్రొడెక్ట్ క్లస్టర్లు ఏర్పాటు చేసుకోవాలి. ప్రస్తుతం డ్వాక్రా మహిళల తలసరి ఆదాయం రూ.1,45,000గా ఉంది. ఇది మరింతగా మెరుగయ్యేలా చర్యలు తీసుకోవాలి. ఐటీని ప్రమోట్ చేశాను..దాన్ని అందిపుచ్చుకున్న వారు అత్యధిక తలసరి ఆదాయంతో ఉన్నారు. అలాగే డ్వాక్రా సంఘాలను ప్రారంభించాను.. మహిళల్లో సాధికారత తెచ్చే ప్రయత్నం చేశాను. కానీ డ్వాక్రాసంఘాలు ప్రారంభించే నాటికి చాలా మంది నిరక్షరాస్యులుగా ఉన్నారు. అయినా ఆ సంఘాల ద్వారా వారు అభివృద్ధి చెందారు కానీ... వారు పారిశ్రామిక వేత్తలుగా, వ్యాపారస్తులుగా ఎగదాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ఆ దిశగా కృషి చేస్తోంది. లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే దిశగా అడుగులు వేస్తోంది. డ్వాక్రా మహిళలతో ఎంఎస్ఎంఈలు స్థాపించేలా అధికారులు డ్వాక్రా మహి"ళల అభివృద్ధికి కృషి చేయాలి." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**స్టార్ బక్స్ తరహాలో అరకు కాఫీ-మిల్లెట్ల అవుట్ లెట్లు**

"అరకు కాఫీ-మిల్లెట్లు ఈ రెండింటి కాంబినేషన్లో అవుట్ లెట్లు ఏర్పాటు చేసే ఆలోచన చేయండి. స్టార్ బక్స్ తరహాలో ఈ అవుట్ లెట్ల డిజైనింగ్ ఉండాలి. ఈ మేరకు చర్యలు తీసుకోవాలి. మునగాకుతో ఉత్పత్తులు చేయొచ్చు... మహారాష్ట్ర బ్యాంబూ మిషన్ పాలసీ తెచ్చింది.. దీనిపై అధ్యయనం చేయండి.. డ్వాక్రా మహిళలతో ఈ ఉత్పత్తులు చేయిద్దాం. ఆక్వా రంగంలో రాష్ట్రానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. సీవీడ్ కల్చర్ ప్రమోట్ చేద్దాం. గుర్రపు డెక్కతో ఉత్పత్తులు చేయవచ్చు. అన్నింటిని ఇంటిగ్రేట్ చేసుకుని చేయండి. డ్రోన్లను ఎగరేయడం మొదలుకుని ఎగ్ కార్ట్, ఆక్వా కార్ట్, మిల్లెట్ కార్ట్ వంటివి ప్రయోగాత్మకంగా చేపట్టండి. డ్వాక్రా సంఘాల్లో కూడా పీహెచ్డీ చేసిన మహిళలు ఉన్నారు.. వారిని గుర్తించి.. వారి సేవలను కూడా ఉపయోగించుకోవచ్చు. టూరిజం రంగం హోం స్టేలను ఏర్పాటు చేస్తోంది... వీటిల్లో డ్వాక్రా సంఘాలు వచ్చేలా చూడండి." అని ముఖ్యమంత్రి చెప్పారు.



**మెప్మా-మన మిత్ర యాప్ ఆవిష్కరణ** సమీక్ష అనంతరం మెప్మా-మన మిత్ర యాప్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా మెప్మాకు సంబంధించిన 8 రకాల సేవలను యాప్‌లో అందుబాటులో ఉంచారు. మెప్మా చేపట్టే కార్యక్రమాలు, కార్యకలాపాలను వివరిస్తూ రూపొందించిన అవని వార్షిక సంచికను ఆవిష్కరించారు. ప్రగ్న్యా యాప్‌ను కూడా ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా మెప్మా సభ్యులకు వర్చువల్ ట్రైనింగ్ అందిస్తారు. అలాగే రూ.1.25 కోట్లను బ్యాంక్ నుంచి రుణం పొంది వ్యాపారం చేస్తున్న మంగళగిరికి చెందిన మహిళను సీఎం అభినందించారు. ఈ మేరకు ఆమెకు చెక్కును అందించారు. ఈ సమీక్షలో మంత్రులు వర్చువల్‌గా నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, సెర్ప్, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

# మా చాముండా కిరాణంలో చోరీ.



కేసముద్రం, అక్టోబర్ 21(నంది పత్రిక):కేసముద్రం స్టేషన్ పరిధి లోని మా చాముండా కిరాణా షాప్ లో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు సుమారు 01: 00 గంటలకు షాప్ తాళాలు పగులగొట్టి షాప్ లోకి ప్రవేశించి సిగరెట్ కాటన్ బాక్స్ లు, మరికొన్ని కిరాణా సామాన్లు, రూ.10 వేల చిల్లర నగదును దొంగలించుకు పోయారని, షాప్ లో ఉన్న సిసి టివి కెమెరాలను కూడా ద్వంసం చేశారని పోయిన వాటి విలువ మొత్తం రూ.1 లక్ష 80 వేల రూపాయలు ఉంటాయని షాప్ యజమాని దేవాశి పెరాజా రాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కేసముద్రం ఎస్ఐ కె.క్రాంతి కిరణ్ తెలిపారు.



## ట్రస్మా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన యాకాంతం గౌడ్ ను సన్మానించిన ఉపాధ్యాయ బృందం.







కేసముద్రం, అక్టోబర్ 21(నంది పత్రిక): మహబూబాబాద్ జిల్లా ట్రస్మా నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన మండలంలోని శ్రీవివేకవర్ధిని విద్యాసంస్థల అధినేత డాక్టర్ చిర్ర యాకాంతం గౌడ్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం మంగళవారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ పట్టుదల, కృషితో ప్రయత్నిస్తే సాధించలేనిది ఏమీ ఉండదని, సాధించాలనే దృఢ సంకల్పం ఉంటే, ఎలాగైనా సాధించవచ్చని, విద్యనే అన్నిటికీ మూలం అని, విద్య ద్వారా దేనినైనా సాధించే శక్తి సామర్థ్యాలు కలుగుతాయని, సమయం విలువను తెలుపుతూ ఈ దేశంలో అత్యున్నత పదవి రాష్ట్రపతికి, అతి సామాన్యునికి ఉండే సమయం ఒకటేనని, ఆ సమయాన్ని ఎవరు ఏ విధంగా ఉపయోగించుకున్నారనేది ముఖ్యమని, ఎవరు ఎంత సమయాన్ని వినియోగించుకుంటే వారు అంత గొప్పగా ఎదుగుతారనే అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. జీవితంలో తాను ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చానని, కేవలం 50 మంది విద్యార్థులతో ప్రారంభమైన పాఠశాల ప్రస్తుతం శ్రీవివేకవర్ధిని విద్యాసంస్థలుగా ఎదుగుతూ, 2500 మంది విద్యార్థులతో మూడు, నాలుగు క్యాంపస్ లుగా ఏర్పడి జిల్లాలోనే అగ్రగామి ఫలితాలు సాధిస్తూ, అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని, దానికి తోడుగా నిలిచిన ఉపాధ్యాయ బృందానికి, మిత్రులకు, గ్రామ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పెనుగొండలో మైసమ్మ తల్లి దేవాలయం మత సామరస్యానికి ప్రతీక: సమ్మయ్య గౌడ్

**దేవాలయం చుట్టూ స్టీల్ ఫెన్సింగ్ కు రూ.20వేలు అందజేత.**
**మైసమ్మ తల్లి దీవెనలతో ప్రతి ఒక్కరూ క్షేమం: ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్**

కేసముద్రం, అక్టోబర్ 21(నంది పత్రిక):కేసముద్రం మండలం లోని పెనుగొండ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మత సామరస్యానికి ప్రతీకగా ఆటో డ్రైవర్లు, ప్రయాణీకులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దీవిస్తున్న మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణం చేపట్టారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ గ్రామంలో ఆటో కేంద్రం వద్ద ఉన్న మైసమ్మ తల్లిని చెట్టు కింద కొలిచేవారమని, అనంతరం ఆటో డ్రైవర్ల సహకారంతో రేకుల షెడ్డుతో నీడను ఏర్పాటు చేసినప్పటికీ అందరినీ కంటికి రెప్పలా కాపాడుతున్న మైసమ్మ తల్లికి శాశ్వత ఆలయ నిర్మాణం చేపట్టాలని సంకల్పించి ఆటో డ్రైవర్లు, గ్రామ పెద్దలు, మండలం లోని ప్రజా ప్రతినిధుల సహకారాన్ని కోరామని తెలిపారు. అడగగానే స్పందించి ఆలయం చుట్టూ ఏర్పాటు చేసే స్టీల్ ఫెన్సింగ్ కు మండల కాంగ్రెస్ నాయకులు, సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మామూలుగా ఆలయాలను హిందువులు మాత్రమే నిర్మిస్తారని, కానీ అందుకు భిన్నంగా హిందు, ముస్లీం తేడాలు లేవని దేవుడు ఎవరికైనా ఒక్కరేనని విశ్వాసం వ్యక్తం చేస్తూ మత సామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందించదగ్గ విషయమని, అలాంటి వారితో నేను సైతం ఉండాలని, మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణంలో తనకు భాగస్వామ్యం కల్పించిన పెనుగొండ ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్, ఇతర



సభ్యులకు సమ్మయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు షేక్ ఇమామ్ పాషా, తాటి వీరన్న, నాంచారి శ్రీను, ఈసాల లక్ష్మయ్య, కొండబత్తుల నరేష్, దేవారపు వెంకన్న, తాటి ఉపేందర్, ముత్యం వెంకన్న, బొమ్మర మల్లయ్య, షేక్ మదార్, తాటి కుమారస్వామి, షేక్ ఇమ్రాన్, షేక్ అమీర్, చిన్నబోయిన వీరన్న, పూణెం సంతోష్, కల్తీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## హుండీలో డబ్బులు ఎంత తెలివిగా కొట్టేశాడో చూడండి!




పశ్చిమ గోదావరి జిల్లాలో ఓ వింత దొంగతనం వెలుగులోకి వచ్చింది. దేవుడి హుండీకే కన్నం వేసిన ఓ కేటుగాడు, బబుల్‌గమ్‌ను ఉపయోగించి చాకచక్యంగా డబ్బులు కాజేస్తున్న వైనం సీసీ కెమెరాల్లో రికార్డైంది. ఈ ఘటన వీరవాసరం మండలం తోకలపూడిలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, కొంతకాలంగా హుండీ ఆదాయంలో తేడాలు గమనించిన ఆలయ వర్గాలకు అనుమానం వచ్చింది. హుండీకి ఎలాంటి నష్టం కలగకుండా డబ్బులు ఎలా మాయమవుతున్నాయో అంతుచిక్కలేదు. దీంతో దొంగను పట్టుకోవాలనే ఉద్దేశంతో ఆలయ ప్రాంగణంలో, ముఖ్యంగా హుండీ పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. తాజాగా రికార్డైన ఫుటేజీని పరిశీలించగా అసలు విషయం బట్టబయలైంది. ఓ వ్యక్తి రాత్రిపూట ఆలయంలోకి ప్రవేశించి, ఒక పొడవాటి వైరుకు చివర బబుల్‌గమ్ అంటించి హుండీ లోపలికి పంపిస్తున్నాడు. ఆ జిగురుకు అంటుకున్న కరెన్సీ నోట్లను చాలా నేర్పుగా బయటకు లాగుతున్న దృశ్యాలు స్పష్టంగా రికార్డయ్యాయి. పలుమార్లు ఇదే పద్ధతిలో అతను చోరీకి పాల్పడినట్లు నిర్వాహకులు గుర్తించారు. ఈ వీడియో ఆధారంగా ఆలయ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీటీవీ ఫుటేజీని స్వాధీనం చేసుకున్న పోలీసులు, నిందితుడిని గుర్తించి పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.

# బంగాళాఖాతంలో రేపు వాయుగుండం...



నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి తీవ్ర అల్పపీడనంగా మారిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (%ఘాాణపీూ%) వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లో రానున్న ఐదు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ముఖ్యంగా కోస్తాంధ్ర, రాయలసీమలోని కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ మేరకు ఏపీఎస్‌డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ మంగళవారం వివరాలు వెల్లడించారు. బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర అల్పపీడనం బుధవారం (రేపు) మధ్యాహ్నానికి వాయుగుండంగా మారనుందని తెలిపారు. ఆ తర్వాత 24 గంటల్లో అది మరింత బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. వాయుగుండం ప్రభావంతో బుధవారం నాడు... ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు పడతాయని తెలిపారు. ఇక గురువారం నాడు... బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. మిగతా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదవుతాయని అన్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 35 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని ప్రఖర్ జైన్ తెలిపారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అందువల్ల శనివారం వరకు మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్లరాదని ఆయన గట్టిగా హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది

## సీనియర్ సిటిజన్లకు బీఎస్ఎన్ఎల్ అదిరిపోయే ఆఫర్..

ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. 60 సంవత్సరాలు పైబడిన వినియోగదారుల కోసం 'బీఎస్ఎన్ఎల్ సమ్మాన్ ప్లాన్' పేరుతో ఒక ప్రత్యేకమైన ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకం ద్వారా రూ.1,812 చెల్లించి 365 రోజుల పాటు అపరిమిత సేవలను పొందవచ్చు. ఈ అదుతేమైన ఆఫర్ అక్టోబర్ 18 నుంచి నవంబర్ 18 వరకు అందుబాటులో ఉంటుందని బీఎస్ఎన్ఎల్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్లాన్ ద్వారా వినియోగదారులు రూ.1,812కు 365 రోజుల పాటు అపరిమిత వాయిస్ కాల్స్, ప్రతిరోజు 2 జీబీ డేటా, 100 ఎస్ఎంఎస్‌లను ఉచితంగా పొందవచ్చు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com